స్థాపితం : 1930 LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు

జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

సమాజం

సంపుటి : 79 సంచిక 50 12-12-2008 శుక్రవారం 16 పేజీలు విడి ప్రతి : రూ. 5/-




a *** hotel with 5 star comforts
D.R. UTTHAMA HOTEL
Winner of Excellence Award 2004, 2005 & 2006
Nellore - 524 003. Ph: 0861 - 2317777

వైఎస్‌కు సోనియా పవర్ పట్టా!

టిక్కెట్లు ఇచ్చినా, ఇవ్వకపోయినా; పొత్తులు పెట్టుకొన్నా, పెట్టుకోకపోయినా అంతా తన ఇష్ట ప్రకారమే జరగాలని అధిష్టానం నుంచి పూర్తి స్వేచ్ఛ తీసుకొని ఢిల్లీ నుంచి తిరిగి వచ్చాడు ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి.

ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటన నుంచి తిరిగి వచ్చాడు. ఢిల్లీకి వెళ్లడం, తిరిగి రావడం ముఖ్యమంత్రి నెల నెలా చేసే పనే! ఈ నాలుగున్నరేళ్లలో ముఖ్యమంత్రి హోదాలో కనీసం వందసార్లు ఢిల్లీ వెళ్లి వుంటారాయన. కానీ అవన్నీ ఒక ఎత్తు, ఈ తాజా పర్యటన ఒక ఎత్తు. మూడు ఉత్తరాది రాష్ట్రాలలో ఘనవిజయం సాధించిన సందర్భంగా కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీని అభినందించడానికి వెళ్లారాయన. అందుకు ప్రతిగా ఆయనకు రాష్ట్ర కాంగ్రెస్ పెత్తనంపై పవర్ ఆఫ్ అటార్నీ పట్టా ఇచ్చి సత్కరించారు ఆమె. రాష్ట్ర చరిత్రలో ఏ ముఖ్యమంత్రికి కూడా ఇంత స్వేచ్ఛ, ఇంత స్వాతంత్ర్యం, ఇంతటి సర్వాధికారం లభించిన సాదృశ్యం లేదు.

రేపటి ఎన్నికలలో కాంగ్రెస్‌ను గెలిపించే బాధ్యత తాను స్వీకరిస్తానని చాలా కాలం నుంచి చెప్తున్నాడు వైఎస్ రాజశేఖరరెడ్డి. రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి రావడమే కాక, కేంద్రంలో ప్రభుత్వ ఏర్పాటుకు కనీసం 30 మంది ఎమ్పీలను అందజేస్తానని కూడా హామీ ఇస్తున్నాడు. అందుకాయన పెట్టిన షరతు, తనకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలన్నది. టిక్కెట్ల పంపకమైనా, పొత్తుల నిర్ణయమైనా, తెలంగాణా వంటి అంశాలపై విధానమైన తన అభిమతం ప్రకారం జరగాలన్నది ఆ షరతు ఉద్దేశం.

కాంగ్రెస్ సంస్కృతికి పూర్తిగా భిన్నమైన షరతు ఇది. ఎన్నికలు వస్తే, అధిష్టానానికి పండగ. రాష్ట్రంలోని ఒక్కొక్క సీనియర్ నేత ఒక్కొక్క అధిష్టాన దేవతను పట్టుకొంటాడు. ఎన్నికలకు నెలరోజుల ముందు నుంచి ఢిల్లీ వీధులు కళకళ లాడతాయి. ఎన్నో పలుకుబడులు, ప్రలోభాలు, ఒత్తిడులు, సిఫార్సులు, పేచీలు, రాద్ధాంతాలు, రభసలు

తొరవ 14వ పేజీలో

మూడు బౌండు పుస్తకాలు!

ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి టేబుల్ మీద మూడు బౌండు పుస్తకాలు కనిపిస్తాయని చెప్తున్నారు. చిత్రగుప్తుడి చిట్టాల వంటి పుస్తకాలవి. గ్యారంటీగా గెలిచే ఎమ్మెల్యేలు, కొంచెం కష్టపడితే గెలిచే అవకాశం వున్న వారు; ఏమి చేసినా గెలవడం సాధ్యం కాదని తేలిపోయిన ఎమ్మెల్యేల జాతకాలు ఈ మూడు పుస్తకాలలోకి ఎక్కించారట. ప్రతి నియోజకవర్గంలో మండల, గ్రామ స్థాయి కాంగ్రెస్‌వాదుల పేర్లు, టెలిఫోన్ నంబర్లు, వారు ప్రస్తుతం అనుసరిస్తున్న ధోరణి, ఎమ్మెల్యే

తొరవ 14వ పేజీలో

ప్రజారాజ్యం పీయనమెటు?

చిరంజీవి జనంలోకి వెళ్లిన దగ్గరల్లా అపూర్వ స్వాగతం లభిస్తున్నది. కానీ జనంలో తిరగడానికి ఆయన వెనుకా ముందు చూస్తున్నాడు.

ప్రజారాజ్యం పార్టీ ఎన్నికల లోపల ఒక రాజకీయ పార్టీగా రూపు దిద్దుకోగలదా అన్న ప్రశ్న పరిశీలకులను వేధిస్తున్నది. రాష్ట్రంలో మూడవ ప్రత్యామ్నాయంగా ప్రధాన పార్టీలను భయపెట్టిన ప్రజారాజ్యం ఏ దిక్కుకు ప్రయాణం చేస్తుందో, ఆ పార్టీలోని వారికి కూడా బోధపడడం లేదు. ఒక విధమైన నిరాశాపూరిత వాతావరణం నెలకొంటున్నది ఆ పార్టీవర్గాలలో. తమ భవిష్యత్తు ఏమిటన్న అయోమయంలో పడిపోతున్నారు.

ఇందుకు కారణం, ఆ పార్టీ నడుస్తున్న తీరు. తిరుపతిలో చిరంజీవి పార్టీ ప్రకటన చేసినప్పుడు రాష్ట్రమంతా ఒక ఉత్సాహం వెల్లి విరిసింది. ఉత్తరాంధ్రలో, పర్యటన జరిపినప్పుడు, చిరంజీవి నడిచిన నేలంతా తతిమా పార్టీలు దీపురుతో తుడిచినట్లు మాయమైపోతాయని అంచనా వేశారు. ఆ నమ్మకంతోనే ఎంతో మంది ప్రజారాజ్యం ప్రవేశం కోసం పురపుర లాడారు. పోటీలు పడి పని చేశారు. అయితే రోజు రోజుకూ వారిలో ఉత్సాహం తరిగి పోతున్నది. అందుకు కారణం, పార్టీలో నెలకొన్న అనిశ్చిత స్థితి. చిరంజీవి పర్యటనలు టీటికి మాటికి సిలిచి పోవడం మరొక పెద్ద కారణం. చిరంజీవి జనంలోకి వెళ్లిన దగ్గరల్లా అపూర్వ స్వాగతం లభిస్తున్నది. కానీ జనంలో తిరగడానికి ఆయన వెనుకా ముందు చూస్తున్నాడు. నాలుగు రోజులు తిరిగితే, నలభై రోజులు విశ్రాంతి తీసుకొంటున్నాడు. పర్యటనల మధ్య ఏర్పడుతున్న అంతరాయాలు పార్టీ శ్రేణులను బాగా నిరుత్సాహపరుస్తున్నాయి. కొత్త పార్టీని ప్రజలలోకి తీసుకవెళ్లడానికి, రాజకీయ ప్రభావం సృష్టించడానికి చేయవల్సిన పర్యటనలు ఏవీ అనుకొన్న స్థాయిలో జరగడం లేదన్నది ప్రజారాజ్యం మీద వస్తున్న ప్రధాన విమర్శ. కష్ట నష్టాలకు ఓర్చి ఎన్నికల వరకు చిరంజీవి జనాన్ని వదలి పెట్టకుండా తిరిగితే ఎన్నికలలో చెప్పుకోదగిన ప్రభావం వుండి తీరుతుంది. కానీ ఏదో ఒక కారణంతో చిరంజీవి జనంలోకి వెళ్లడానికి ముందుకు రావడం లేదు.

మరొకప్రక్క పార్టీ మీద కుటుంబ పెత్తనం కూడా వెగటు కల్గించే స్థాయికి వెళ్తున్నది. పార్టీలో పేరుకు డాక్టర్ మిత్రా, వినయ్‌కుమార్, మాజీ డిజిపి ఆంజనేయరెడ్డి వంటి మేధావులు; హరిరామ జోగయ్య, భూమా నాగిరెడ్డి, తమ్మినేని సీతారాం వంటి రాజకీయ అనుభవపరులు ఎంతోమంది వున్నా, ఏ రాజకీయ అనుభవమూ, అవగాహన లేని అల్లు అరవింద్ నిర్ణయాలే చలామణిలోకి వస్తున్నాయి. యువ రాజ్యం అధినేతగా పవన్‌కళ్యాణ్ నియమకం ఈ కుటుంబ పెత్తనానికి పరాకాష్ట. ప్రాంతీయ పార్టీలలో కుటుంబ సభ్యుల ప్రమేయం సహజమైన విషయం. తెలుగుదేశం పెట్టినప్పుడు కూడా దగ్గుపాటి వెంకటేశ్వరరావు, చంద్రబాబునాయుడు, హరికృష్ణ వంటి వారు దురుకుగా పాల్గొనేవారు. కానీ వారి పాత్ర, ప్రమేయం చాలా పరిమితంగా

తొరవ 14వ పేజీలో

ఉత్తరక్రియలు



జననం 01-07-1933

మరణం 10-12-2008

స్వర్గీయ ఇందూరు వెంకురెడ్డి గారు

నైనం ఛిన్దన్తి శస్త్రాణి నైనం దహతి పావకః!
నచైనం క్లేదయన్త్యాపో, నశోషయతి మారుతః!!

(ఆత్మను ఆయుధాలు నరకలేవు, అగ్ని కాల్చలేదు, నీరు తడపలేదు, గాలి ఎండబెట్టనూలేదు.)

మమ్మల్ని ఉన్నత శిఖరాలకు చేర్చిన మీరు మమ్మల్ని దుఃఖ సాగరంలో ముంచి తిరిగిరాని లోకాలకు తరలి వెళ్లారు. మాపై మీరు చూపిన ప్రేమానురాగాలు మా హృదయాంతరాలలో పదిల పరుచుకుంటాం. దివి నుంచి మీ ఆశీస్సులు సదా మాకు ఉండాలని కోరుకుంటూ...
మీ ఆత్మ శాంతికై భగవంతుని ప్రార్థిస్తూ... అశ్రునయనాలతో...

భార్య : ఇందూరు కృష్ణవేణమ్మ

కుమారులు - కోడళ్లు

ఇందూరు సుధాకర్‌రెడ్డి - శైలజ
డాక్టర్ ఇందూరు జయచంద్రారెడ్డి - నిర్మల
ఫోన్: 98481 33561, 98666 00008

అల్లుడు - కుమార్తె

బత్తెన గిరిజాపతిరెడ్డి - శారద
మరియు మనుమలు - మనుమరాండ్రు

ఉత్తరక్రియలు : (దినకర్మ, పెద్దకర్మ) : తేది 13-12-2008 శనివారం ఉదయం 10-30 గంటలకు
నివాసం: 24/II/424-1, సరస్వతినగర్, దర్గామిట్ట, నెల్లూరుపురి మా స్వగృహము నందు జరుగును.
బంధుమిత్రులకు తెలియజేయడిమైనది.

70 ఏళ్లక్రితం ఈ వారం

జమీందారీ విచారణ కమిటీ

సిఫార్సు చేసిన సూచనలు

1. రైతే భూమికి స్వంతదారుడు. జమీందారుకు హక్కులేదు. 2. శిస్తు మజరాకు రైతుకు హక్కు గలదు. 3. శిస్తు బాకీకి రైతును జైలుకు పంప రాదు. 4. పర్మనెంటు సెంటిల్‌మెంటుకు ముందు రేట్లు న్యాయమైనవి. 5. జలాశయముల నిధి ఏర్పచవలెను. 6. అక్రమవసూళ్లు శిక్షార్హములు. 7. సాముదాయక ప్రదేశములపై హక్కు రైతులదే.

జమీందారీ బిల్లు గొడవలు

విచారణ కమిటీ నివేదిక కన్న

16-12-1938

పేజీలు: 20 వెల: అర్ధణా

ముక్కు చెవులు తెగ్గొయ్యాలని వుండే మంత్రికూటానికి (క్యాబినెట్) నేను పోను, నా బంధువర్గముండే పార్టీ సమావేశానికి తోడకపోయి విడిచి పెట్టమని జనకుడు ప్రకాశం పంతుల్ను పట్టుకొని బోరుమని ఏడ్చిందట. కన్న కడుపు గదూ! అట్లానేనని 14 తేది శాసన సభా కాంగ్రెస్ పార్టీ సమావేశాని తోడు కొచ్చాడట. పది మంది బంధు వర్గంలో బడిపోయింది పాపం. బహుళ సంఖ్యాక అప్త వర్గమంతా ప్రాణ భయం లేదు మేమున్నామని మాట యిచ్చారట!

జమీందార్ల పత్రికని తిట్టి పోస్తిమే...

ఎస్టేటు ల్యాండాక్టు కమిటీ అధ్యక్షత వహించి శ్రీ ప్రకాశంపంతులు తయారుజేసి మద్రాసు రాష్ట్రానికి చేకూర్చిన నివేదిక మద్రాసు జమీన్‌రైతు జనులపాలిట కామితార్థ ప్రదాయినిగా వుంది. ఆ నివేదికను ఆధారంగా తీసుకొని శ్రీ ప్రకాశం చేసిన సిఫారసులు జమీన్‌రైతులను అభ్యుద్ధరించునవిగా వున్నాయి. ఇందులో ప్రకాశం పంతులు జమీన్‌రైతులకు దీపం బెట్టి మ్రొక్క తగిన దివ్యపురుషుడైనాడు. అయితే ఈ సంతోషమున జమీన్‌రైతులు పరవశులై కార్యాంతర పర్యాప్తులు కాకూడదు.

ఐదు ఉత్తరాది రాష్ట్రాల శాసనసభ ఎన్నికల ఫలితాలు భారతీయ ఓటర్ల పరిణితిని, విజ్ఞతను మరొకసారి రుజువు చేశాయి. రాజస్థాన్, ఢిల్లీ, మిజోరాం రాష్ట్రాలలో కాంగ్రెస్ ఘనవిజయం సాధిస్తే; మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లలో బిజెపి మళ్లీ అధికార పీఠం అధివసించింది. రాజకీయ జోతిష్యులను ఆశ్చర్యంలో ముంచెత్తాయి ఈ ఫలితాలు. మూడు కీలక అంశాల మీద ఓటర్లు తమ విజ్ఞతను ప్రదర్శించారు ఈ ఎన్నికలలో. మొదటిది, ముంబై ఉగ్రవాద దీభత్సం. పోలింగ్‌కు కొద్దిరోజుల ముందుగా జరిగిన ఆ భయానక పాశవిక హత్యాకాండ ఓటర్లను ప్రభావితం చేస్తుందని, ప్రజల ప్రాణాలు కాపాడడంలో విఫలమైన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్తారని పెద్ద ఎత్తుగా ప్రచారం జరిగింది. కానీ ఒక రాష్ట్రంల్లో కూడా ఓటర్లు ఆ ప్రభావానికి లోను కాలేదు. ప్రపంచం మొత్తాన్ని కలత పెడుతున్న తీవ్రవాద భూతాన్ని ఒక రోజులో నిర్మూలించడం అవివయ్యే పని కాదని ప్రజలు ఎప్పుడో అర్థం చేసుకొన్నారు. టివి ఛానళ్లకే ఆ తెలివి లేకుండా పోయింది తప్ప, ఇటువంటి జాతి విపత్తుల పట్ల తమ స్పందన ఎట్లా వుండాలో ప్రజలకు బాగా తెలుసు. అందువల్లనే ముంబై నరమేధాన్ని తమ తీర్పుకు ప్రాతిపదిక చేసుకోలేదు. ఒక్క రాష్ట్ర ఓటర్లు కూడా.

ఐదేళ్లకొకసారి ప్రభుత్వాలను మార్చడం భారతీయ ఓటర్లకున్న బలహీనతని, ఎప్పటికప్పుడు మార్పు-కోరుకోవడం వారి తత్వమని ఒక అభిప్రాయం వుంది. అది తప్పని నిరూపించాయి ఈ ఫలితాలు. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఢిల్లీలలో ప్రభుత్వాని నడుపుతున్న పార్టీలను మరొకసారి అందలం ఎక్కిస్తే; రాజస్థాన్, మిజోరాంలలో అధికారపార్టీలను శంకరగిరి మాన్యాలు పట్టించారు. అక్కడికి, ఇక్కడికి ప్రధానమైన తేడా, ఆయా ప్రభుత్వాల పనితీరు మాత్రమే. రాజస్థాన్‌లో బిజెపి ముఖ్యమంత్రి వసుంధర రాజే సింధియా అహంకారానికి ప్రతిరూపమని పేరు. ప్రజాప్రతినిధి వలే కాక, సింహాసనం అధివసించిన మహారాణి తరహాలో నడుచుకొన్నారామె. మరొకప్రక్క ప్రభుత్వ భూములను పారిశ్రామికవేత్తలకు పందారం చేయడంలో అవినీతి కుంభకోణాలు చోటు చేసుకొన్నాయి. మిజోరాం ముఖ్యమంత్రి పరిస్థితి కూడా అంతే. అవినీతికి ప్రతిరూపంగా గబ్బు పట్టాడాయన. అందువల్లనే ఈ ఇద్దరు ముఖ్యమంత్రులకు ఓటమి శిక్ష విధించారు ప్రజలు.

అదే సమయంలో ఢిల్లీ షీలాదీక్షిత్, మధ్యప్రదేశ్ చౌహాన్, ఛత్తీస్‌గఢ్ రమణసింగ్‌లు ముగ్గురూ నీతివంతమైన పరిపాలనకు పేరు పడ్డారు. ప్రతిపక్షాలు కూడా ఈ ముగ్గురు ముఖ్యమంత్రుల మీద ఒక్క అవినీతి ఆరోపణ చేయలేక పోయాయి. మధ్యప్రదేశ్ చౌహాన్ అయితే, ఒక ముఖ్యమంత్రిగా కాక, ప్రజాసేవకుడిగా వ్యవహరించాడు. సామాన్య ప్రజలతో మమేకమై తిరిగాడు. ఆ అభిమానంతోనే ఓటర్లు ఈ ముగ్గురికీ మరొకసారి అవకాశం ఇచ్చారు.

ఓటర్ల విజ్ఞత

రాజస్థాన్‌లో బిజెపి ఓటమికి ఆ పార్టీలోని వర్గ కుమ్ములాటలు, తిరుగుబాటు అభ్యర్థుల ఓట్ల చీలిక కారణమని విశ్లేషిస్తున్నారు. అది కొంతవరకు ప్రభావం చూపిన మాట నిజమే కానీ, ఢిల్లీలో కాంగ్రెస్ విషయంలో అంతకంటే అధికమైన అంతఃకలహాలతో సతమతమైనది కాంగ్రెస్‌పార్టీ; కానీ అవి పార్టీ విజయపథాన్ని భంగపరచలేక పోయాయి.

పనిచేసే ప్రభుత్వాన్ని ఆదరించడానికి ప్రజలు వెనుకాడరు. అవినీతి మడుగులో మునిగే పాలకులను భూస్థాపితం చేయడానికి సందేహించరన్నది ఈ ఫలితాల సారాంశం. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు వేయడానికి ఇంతకంటే గొప్ప అర్హత, అనర్హత వేరొకటి వుంటాయని భావించలేము.

త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికలు, మన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల మీద వీటి ప్రభావం ఎట్లా వుండబోతుందన్నది ఒక చర్చ. తమ పార్టీకి కొత్త వూపిరి వచ్చినట్లే సంతోష పడుతున్నారు కాంగ్రెస్ నేతలు. బిజెపి పాలిత రాష్ట్రాలలో కూడా తమను గెలిపించడం ద్వారా ప్రజలు శుభసంకేతం ఇచ్చారని, ఈ సానుకూలతను వుపయోగపెట్టుకొంటే, కేంద్రంలో అధికారం తమదేనని ఆశపడుతున్నారు. మన ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డిలో అటువంటి ఆశలే మోసులెత్తుతున్నాయి. తనతో పోలిస్తే, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాలలో ముఖ్యమంత్రులు చేసిన అభివృద్ధి పనులు చాలా కొంచమని, అంతకంటే ఎన్నోరెట్లు అధికంగా ప్రతిఒక్కరికీ వ్యక్తిగత ప్రయోజనం కలిగేరీతిలో అభివృద్ధి చేసిన తనను ఓటర్లు అఖండ మెజార్టీతో గెలిపిస్తారని భావిస్తున్నాడు. ఆ భావన ఆయనలో అంతవిశ్వాసాన్ని పెంచుతున్నది. అయితే అభివృద్ధికి ఓటు వేసిన ప్రజలు, అవినీతికి తిరస్కారం తెలిపిన మాట మర్చిపోతున్నారాయన. అభివృద్ధి, అవినీతి కవలపిల్లల వలె కలసి నడుస్తున్న మనరాష్ట్రంలో ప్రజలు ఏ వైపు మొగ్గుతారో వూహించడం కష్టం. ఓటర్ల విజ్ఞతకు నిజమైన పరీక్ష మనరాష్ట్రంలో ఎదురుకాబోతున్నది రేపటి ఎన్నికలలో.

50 ఏళ్లక్రితం ఈ వారం

కాంగ్రెస్ ప్రభుత్వమే సోమశిలను కడుతుంది.

"నాగార్జునసాగర్‌ను కట్టించిన కాంగ్రెసు ప్రభుత్వమే సోమశిల ప్రాజెక్టును కూడా నిర్మించాలిగాని కొండయ్య వల్ల అయ్యే పని గాదు. బొగ్గులతో గోడల మీద సోమశిల ప్రాజెక్టును కట్టవలసిందే తప్ప ఆయన వల్ల ఏమీ జరుగదు. నేడు అధికారంలో వుండేది కాంగ్రెస్ పార్టీ. ఆ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి అయిన నీలం సంజీవరెడ్డికి అత్యంత సన్నిహితుడైన ఆనం సంజీవరెడ్డిని ఓడించి మీరేమి సాధించలేదు. సోమశిల ప్రాజెక్టు కావాలంటే ఆనం

12-12-1958

పేజీలు: 12 వెల: 0-3-0

సంజీవరెడ్డి ద్వారా, నీలం సంజీవరెడ్డి వద్దకు రావాలి. డబ్బు కొరవబడితే గోపాలరెడ్డి వద్దకు వెళ్లవలసి వుంటుంది. మేము గాకుండా, కొండయ్య ఒక్కడే సోమశిలను కట్టలేడని చెప్పున్నాను" అని ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి గారు తన ఆత్మకూరు సంచారంలో విస్పష్టంగా ప్రకటించారు.

కేంద్రమంత్రి బెజవాడ గోపాలరెడ్డి గారు గూడా ఎప్పుడైనా సోమశిల ప్రాజెక్టు కాంగ్రెసు ప్రభుత్వం ద్వారానే రావలసి వుంటుందని ఉద్ఘాటించారు.

నెల్లూరు ముచ్చట్లు

ఏ.సి. విదేశ అనుభవాలు

ఆంధ్ర సహకార సంఘాల సమాఖ్య అధ్యక్షుడుగా ఎర్రగడ్డలు వగైరా వ్యాపారవృద్ధికి గల అవకాశాలను పరిశీలించుటకు సిలోన్, మలయాదేశాలకు పోయిన ఏ.సి సుబ్బారెడ్డిగారు 23తేది తిరిగివచ్చారు. ఆ రెండు దేశాలలో గూడా ఎర్రగడ్డలకు, తవుడుకు, పప్పు దినుసులకు కావలసినంత గిరాకీ వున్నదని సుబ్బారెడ్డిగారన్నారు. ఏ.సి. ప్రథమ విదేశ పర్యటన "క్షేమంగాపోయి, లాభంగా తిరిగి రావడంగా" జరిగిపోయింది.

ఒక్క ఆలోచన చేయండి!

షెడ్యూల్డ్‌కులాల వర్గీకరణ సమస్య బయటనుంచి చూసేవారికి వర్గపోరులా కనిపిస్తున్నది. వర్గీకరణ కావాలని మాదిగలు అంటే, వద్దని మాలలు అడ్డుకోవడం వితండవాదాన్ని తలపిస్తున్నది. 14 సంవత్సరాలుగా వర్గీకరణ చుట్టూ ఇరు శిబిరాలు పరిభ్రమిస్తుంటే రాజకీయ పక్షాలు హాయిగా పాలన చేస్తున్నాయి. వర్గీకరణకు ప్రాతిపదిక అయిన అసమానతలు బయటపడి శాస్త్రీయంగా కమిషన్ అధ్యయనంలో నిరూపితమైనా మాల ప్రజాప్రతినిధులు ఇంకా అడ్డు పడటం బాధ్యతారాహిత్యం. వర్గీకరణతో మాదిగలు పైచేయి సాధిస్తారనో, రాజకీయ రంగంలో క్రియాశీలక పాత్ర వహిస్తారనో, తమ ఆధిపత్యం రాజకీయంగా దెబ్బతింటుందనో అడ్డుకోవడం అర్థంలేని చర్య. మాదిగలు ఎవరు? మాలలు ఎవరు? మాల, మాదిగలు అన్నదమ్ములైనప్పుడు, నిజంగా ఐక్యతకోరుకుంటున్నప్పుడు బిక్షాటన, సంచార జీవనం కొనసాగిస్తున్న విద్యాపరివర్తన లేని 57కులాల గూర్చి ఆలోచించక్కర లేదా?

పి.విజయకుమార్ కావలి

వామపక్షాలు మారాలి!

రాష్ట్రంలో సిపిఎం, సిపిఐ పార్టీలు మళ్లీ తెలుగుదేశం పార్టీతో ఎన్నికల పొత్తు పెట్టుకొన్నాయి. ప్రతిరాష్ట్రంలో బలంగా వున్న పార్టీలతో పొత్తు పెట్టుకొని గెలుచుకొన్న సీట్లతో సిపిఎం, సిపిఐలు సంతృప్తి పడుతున్నాయి. కానీ ఈ రెండు పార్టీలు తమ మధ్య వున్న విబేధాలు తొలగించుకొని ఒకటి కావడం లేదు. 2004 పార్లమెంట్ ఎన్నికల్లో

జనవాణి

వామపక్ష కూటమికి 62 స్థానాలు లభించడంతో కేంద్రంలో విచిత్ర పాత్ర పోషించాయి. మన్మోహన్‌సింగ్ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చినందుకు ప్రతిగా ప్రత్యేక హక్కులు అనుభవించాయి. తాము చేసేవే ప్రయోగాలు, చెప్పేవే నీతులనే మొండి ధోరణిలో వామపక్షాలు సాగుతున్నాయి.

పి.రమణయ్య కొడవలూరు

ఓటరు తీర్పుకు తిరుగులేదు!

ఢిల్లీ, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మిజోరం రాష్ట్రాలలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటరు విలక్షణ తీర్పునిచ్చాడు. మూడు రాష్ట్రాల్లో కాంగ్రెస్, రెండు రాష్ట్రాల్లో బిజెపి అధికారాన్ని హస్తగతం చేసుకొన్నాయి. అయితే ఈ రాష్ట్రాల్లో ఫలితాలు అటు కాంగ్రెస్, ఇటు బిజెపిలకు ఖేదాన్ని మిగిల్చాయి. ఆర్థిక మాంద్యం, ద్రవ్యోల్బణం, ధరల పెరుగుదల, ఉగ్రవాదం వంటి అంశాల వల్ల అన్ని రాష్ట్రాలు తామే చేజిక్కించుకోగలమని కమలనాథులు కలలుగన్నారు. ఎవరెన్ని చెప్పినా స్థానికాంశాలు, పనిచేసేవారు, సక్రమ నడత వున్నవారికి ఓటరు పట్టం గట్టాడు. అన్ని రాష్ట్రాల్లో బిఎస్పీతో జతకట్టిన వామపక్షాలకు మంచి ఓట్లు లభించాయి. రాష్ట్రంలోనూ రేపటి అసెంబ్లీ ఎన్నికల్లో పనిమంతులకే పట్టం కడతారు.

పి.అరుణకుమారి నెల్లూరు.

ప్రజాస్వామ్యానికి కష్టాలు!

మన రాజకీయవ్యవస్థ ద్వారా దేశం పీకల్లోతు అవినీతి, లంచగొండితనంలో కూరుకపోయింది. వీరిని ఆదర్శంగా తీసుకొని మన పోలీసులు, న్యాయవాదులు అన్యాయానికి అండగా నిలబడుతున్నారు. న్యాయానికి నంకెళ్లు వేస్తున్నారు. పాలకుతను ఆదర్శంగా తీసుకొని ప్రజాస్వామ్యవ్యవస్థ ప్రమాదంలో పడింది. ప్రజాప్రతినిధులు, చట్టానికి ప్రతినిధులైన పోలీసులు, న్యాయానికి ప్రతినిధులైన న్యాయవాదులు, వుద్యోగులు, అధికారులు విధులను సక్రమంగా నిర్వర్తిస్తే బాగుంటుంది.

పి.ఈశ్వరయ్య దక్కిలి

ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదమైనది!

ఆదికాలం నుంచి నేటివరకు కూడా 'గురువు' అనే స్థానానికి ఇచ్చే టటువంటి విలువ అమూల్యమైనది. ఈ హైటెక్ యుగంలో మారిన వివిధ కోర్సులకు అనుగుణంగా ఉపాధ్యాయుల అవసరం ఎక్కువగానే వుంది. ఈ మధ్య ఉపాధ్యాయులలో కీచక స్వభావులు ఎక్కువగా కనపడుతున్నారు. ఇదెంతో బాధాకరం. గురువులు ఎంత వున్నతంగా వ్యవహరిస్తే వారి కీర్తిప్రతిష్టలు కూడా అదే రీతిలో కలకాలం అందరి మదిలో నిలచిపోతాయి. చెడ్డ పనులు చేయాలన్న ఆలోచన గల కొందరి వల్ల మొత్తం వ్యవస్థకే చెడ్డపేరు వస్తుంది.

సి.హెచ్.సురేష్‌బాబు నెల్లూరు

నెల్లూరు ముచ్చట్లు

చిరంజీవిపై రామనారాయణ చిటపట

ప్రజారాజ్యం పార్టీ అధినేత చిరంజీవిపై సమాచారమంత్రి ఆనం రామనారాయణరెడ్డి చిటపటలాడారు. 9వ తేది నెల్లూరు సెంట్రల్ బ్యాంకులో జరిగిన రైతు ప్రోత్సాహక ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మీరు(ప్రజలు) రమ్మంటే రాజకీయాల్లోకి వచ్చానని ఒకాయన (చిరంజీవి) జనం మీద పడ్డాడు. ఏం చేస్తావని ఆయనను అడిగితే ఏం చెప్పలేనంటున్నాడు. 30 ఏళ్లు సినిమాల్లో ఆయన్ను జనం చూసీ చూసీ విసుగేసింది. ఆయన చేయడానికి సంవత్సరానికి ఒక్క సినిమా లేక పోవడంతో రాజకీయాల్లోకి వచ్చాడు. ఏం చేస్తాడో చెప్పని ఆయనకంటే అడగకుండానే అన్నీ చేసి పెడుతున్న రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డికి మద్దతుగా నిలపాల్సిన అవసరం లేదా అని రైతులను ప్రశ్నించారాయన.

కడప పాకిస్తాన్ కాదు!

కడప జిల్లా పాకిస్తానా... బంగ్లాదేశా? సోమశిల నుండి నాలుగు టిఎంసిల నీళ్లు ఇస్తే మన జిల్లాకు వచ్చే నష్టమేముందని సర్వేపల్లి ఎమ్మెల్యే ఆదాల ప్రభాకర్‌రెడ్డి చెప్పుకొచ్చారు. 9వ తేది జరిగిన రైతు ప్రోత్సాహక ఉత్సవాల్లో ప్రభాకర్‌రెడ్డి పలికిన ఈ పలుకులు చర్చనీయాంశమయ్యాయి. కడప జిల్లాకు సోమశిల నీరిస్తున్న విషయమై సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పనికిమాలిన విమర్శలు చేస్తుంటాడు. ఆయనకు మరో పనిలేదని ఆదాల చిర్రుబుర్రులాడారు.

తన్నులు తిన్న విద్యార్థి సంఘాలు

ఎవరినైనా తన్నడమేకాని తన్నులు తిన్న చరిత్రలేని నెల్లూరులోని విద్యార్థి సంఘాలు తొలిసారిగా ఒళ్లు హూనమయ్యేలా తన్నులు తిన్నాయి. కనుపర్తిపాడు సమీపంలోని ప్రియదర్శిని ఇంజనీరింగ్ కాలేజిలో ఓ విద్యార్థిని ఆత్మహత్య చేసుకొన్న విషయం చెవినపడిన ఎబివిపి, టిఎస్ఎస్ఎఫ్, ఎఐఎస్ఎఫ్ విద్యార్థిసంఘాల నాయకులు ధర్నా చేయను 6వ తేది ఆ కాలేజి ప్రాంగణానికి వెళ్లాయి. కాలేజి యాజమాన్యం ఒక పథకం ప్రకారం విద్యార్థి సంఘాలపై కాలేజి విద్యార్థులను రెచ్చగొట్టింది. ఒక్కసారిగా వీరందరిపై వందలాది మంది విద్యార్థులు, విద్యార్థి సంఘాల కార్యకర్తలపై పడి దొరికినవాడిని దొరికినట్లు కొట్టారు. విద్యార్థి సంఘాల్లో ఓ మోస్తరు నాయకునిగా గుర్తింపు పొందిన ముక్కు రాధాకృష్ణను అయితే చెప్పనలివి కాకుండా కొట్టారు. ఈ కొట్టుడిని తట్టుకోలేక విద్యార్థిసంఘాలన్నీ వెనక్కు వచ్చేసాయి. ఈ అంశాన్ని రాష్ట్ర సంఘాల నాయకుల దృష్టికి తీసుకెళ్లి పెద్ద ఎత్తున పోరాటం చేయాలని 7వ తేది సిపిఐ ఆఫీసులో సమావేశమైన అన్ని విద్యార్థిసంఘాల నేతలు తీర్మానించారు. విద్యార్థి సంఘాలపై విద్యార్థుల దాడి నెల్లూరు రూరల్ సిఐ, రూరల్ ఎస్ఐల కళ్ల ముందు జరగడం దారుణం. పోలీసులు ఇంత ప్రేక్షకపాత్ర వహిస్తే ఎలా?

జయభారత్ హాస్పిటల్ సిబ్బంది దాదాగిరి!

హాస్పిటళ్లలో పనిచేసే సిబ్బందిలో సేవాభావం వుండాలి. కానీ నెల్లూరు జయభారత్ హాస్పిటల్ సిబ్బంది తమ హాస్పిటల్‌లో చికిత్స కోసం చేరిన వ్యక్తి చికిత్సలో జరిగిన పొరపాటును ప్రశ్నించిన వ్యక్తులను 8వతేది చావచితక కొట్టారు. మూలాపేటకు చెందిన పల్లాల పెంచలయ్య గత మూడు వారాలుగా అనారోగ్యంతో బాధపడుతూ జయభారత్‌లో చికిత్స పొందుతున్నాడు. ఇతనికి ఆక్సిజన్ అమర్చే విషయంలో జరిగిన పొరపాటును ప్రశ్నించినందుకు సహాయకులుగా వుండిన అచ్చమాంబ, ప్రసన్నకుమార్‌లను ఆసుపత్రి సిబ్బంది రౌడీలు, గూండాల కంటే ఘోరంగా కొట్టారు. ఇది తెలుసుకొన్న రోగి బంధువులు ఆస్పత్రి సిబ్బందిపై చేయిచేసుకొన్నారు. ఈ వ్యవహారంలో ఇరువర్గాలు ఒకేలా వ్యవహరించాయన్న నిర్ణయానికి రాకూడదు. అచ్చమాంబ, ప్రసన్నకుమార్‌లకు తగిలిన దెబ్బలు చూసి మనిషనే వారెవరికైనా రక్తం మరిగిపోతుంది. ఈ హాస్పిటల్ నిర్వహణ చూసే సింహపురి వైద్య సమితి పెద్దలు తమ సిబ్బంది చేసిన తప్పుకు బాధితులకు క్షమాపణ చెప్పాలి. మళ్లీ ఇటువంటివి పునరావృతం కాకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా వుంది.

సాదాసీదాగా బక్రీద్

నెల్లూరు నగరంలో ముస్లిం సోదరులు ఈసారి బక్రీద్ పండుగను సాదాసీదాగా జరుపుకొన్నారు. ముంబాయిలో ఉగ్రవాదుల హింసాకాండ మూలంగా నెల్లూరు ఈద్గా వద్ద కూడా పటిష్ట భద్రతా చర్యల అనంతరం నమాజుకు అనుమతించారు. ఈ సందర్భంగా మౌల్వీ అబూబకర్ మాట్లాడుతూ ఇస్లాంలో ఉగ్రవాదానికి చోటు లేదని, జనం ప్రాణాలు తీసేవాడు పొరపాటున కూడా ముస్లిం కాలేడన్నారు. దేశసమగ్రత, సార్వభౌమత్వం కోసం త్యాగాలు చేయడంలో దేశంలోని ముస్లింల పాత్ర మరువకూడదంటూ ముంబాయి ఉగ్రవాదుల దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన అమాయకులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఎస్పీ మల్లారెడ్డి ఈద్గాకు వచ్చి ప్రార్థనలో పాల్గొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి పండుగకు తరలివచ్చి ముస్లింలకు మస్కా కొట్టను ప్రయత్నించే రాజకీయ నాయకులెవరూ ఈసారి పరిసర ప్రాంతాల్లో కనపడక పోవడం చర్చనీయాంశమయ్యింది.

తొలి దేహదాత రాధాకృష్ణమూర్తి!

మరణానంతరం తన దేహాన్ని మెడికల్ కాలేజికి ఇచ్చిన తొలి నెల్లూరీయునిగా చుక్కపల్లి రాధాకృష్ణమూర్తి(80) చరిత్ర కెక్కారు. రాధాకృష్ణమూర్తి వామపక్షీయుడు. స్వగ్రామం తెనాలి మండలం కంచరపాళెం అయినా చాలా రోజుల క్రితం నెల్లూరు వచ్చి పొదలకూరు రోడ్డులో స్థిరపడ్డాడు. బతికున్నంతకాలం పరోపకారం చేసిన ఆయన చనిపోయాక కూడా తన శరీరం సమాజానికి ఉపయోగపడాలని కుటుంబసభ్యులను ఒప్పించారు. 8వ తేది ఆయన మరణించిన వెంటనే నేత్రాలను సింహపురి నేత్ర దాతల సంస్థ సేకరించింది. తదనంతరం సిపిఎం నేతలు జక్కా వెంకయ్య, టిపి.భానురాజు, మాదాల వెంకటేశ్వర్లు, డాక్టర్ రమణయ్య, మూర్తి కుటుంబసభ్యులు వెంటరాగా ఆయన పార్థవశరీరాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లి నారాయణ మెడికల్ కాలేజిలో అప్పగించారు. దేహదాన వుద్యమాన్ని నెల్లూరులో తిక్కవరపు సుకుమార్‌రెడ్డి ప్రారంభించారు. తొలి దేహదాతగా చుక్కపల్లి రాధాకృష్ణమూర్తి అజరామర కీర్తిని సంపాదించుకొన్నారు.

ప్రజారాజ్యాన్ని ఎగతాళిచేసిన వివేకా!

నెల్లూరు ఎమ్మెల్యే వివేకానంద రెడ్డి ప్రజారాజ్యం పార్టీని తన సహజ ధోరణిలో ఎగతాళి చేస్తూ మాట్లాడారు. 10వ తేది నగరంలోని 2, 3, 4 డివిజన్లలో జరిగిన వివిధ ప్రభుత్వ పథకాల సమీక్షా సమావేశంలో ప్రసంగించారు. ఈ మధ్య సామాజిక న్యాయమంటూ ప్రజారాజ్యం పార్టీ పుట్టుకొచ్చింది. కానీ ఆ పార్టీలో ముఖ్య పదవులన్నీ బావమర్ది, తమ్ముడికి కట్టబెట్టారు. అది ప్రజారాజ్యం పార్టీ కాదు పోరాపో పార్టీ అని నిప్పులు కక్కారు.

రవీంద్రభారతి స్కూల్‌లో ప్రొఫెషనల్ డే!

విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీసేందుకు వారికి సమాజం పట్ల అవగాహన కల్పించేందుకు ప్రొఫెషనల్ డే పేరుతో 10వ తేది ఒక కార్యక్రమాన్ని చేపట్టింది నెల్లూరు రమేష్‌రెడ్డినగర్‌లోని రవీంద్రభారతి స్కూల్. వివిధ వృత్తులు, న్యాయ, పోలీసు వ్యవస్థల తీరుతెన్నులు, పెరిగిన కూరగాయల ధరలు తదితర అంశాలను కళ్లకు కట్టినట్లుగా విద్యార్థులు చక్కని వేషధారణ, మాటల తీరుతో ఆకట్టుకొన్నారు. జిల్లా కలెక్టర్ రాంగోపాల్, జిల్లా జడ్జి గణేష్ జాదవ్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులను అభినందించారు. హైస్కూల్ కరస్పాండెంట్ మణి, ప్రిన్సిపల్ వి.ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యాయులు, పిల్లల తల్లితండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



నెల్లూరు ట్రంకురోడ్డులో నిర్మలా ఏజన్సీస్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన శామ్‌సంగ్ మొబైల్ షాపీని ప్రారంభిస్తున్న సమాచార మంత్రి ఆనం రామనారాయణరెడ్డి. ప్రక్కన నిర్మలా ఏజన్సీస్ అధినేత నరసింహారెడ్డి.

పవన్‌కళ్యాణ్ అభిమానుల సంబరం

ప్రజారాజ్యం పార్టీలో యువజన విభాగం యువరాజ్యం రాష్ట్ర అధ్యక్షునిగా పవన్‌కళ్యాణ్‌ను నియమించిన సందర్భాన్ని పురస్కరించుకొని 7వ తేది నెల్లూరు నగరంలోని ఆయన అభిమానులు సందడి చేశారు. బాణాసంచా కాల్చడంతోపాటు, వీధులలోని అనాధ నిరుపేదలకు ఆహార పొట్లాలు, స్వీట్స్ పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో పవన్‌కళ్యాణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు పి.టోని, పార్టీ స్టూడెంట్స్ ఫోర్స్ జిల్లా కన్వీనర్ అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సాఫ్ట్‌బాల్ పోటీల్లో విజేతలు

నెల్లూరు ఎసిస్టేడియంలో ఈనెల 5వ తేది నుంచి 9వ తేది వరకు జరిగిన 54వ జాతీయ సాఫ్ట్‌బాల్ జాతీయ పోటీల్లో ఆంధ్ర రాష్ట్రానికి చెందిన బాలుర జట్టు, పంజాబ్ బాలికల జట్టు ప్రథమ స్థానంలో నిలిచాయి. బాలుర జట్టుల్లో ద్వితీయ, తృతీయ స్థానాలు మణిపూర్, మహారాష్ట్ర, బాలికల్లో ఆంధ్ర ప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల జట్లు కైవసం చేసుకొన్నాయి. విజేతలకు సమాచార మంత్రి ఆనం రామనారాయణరెడి బహుమతులు పంచారు.

సండేమార్కెట్‌లో ఇక ఒకే ధర!

నెల్లూరు సండేమార్కెట్‌లోని వ్యాపారులకు, వినియోగదారులకు మధ్య వస్తున్న సమస్యను లోతుగా పరిశీలించి పరిష్కారమార్గంగా ఒకే ధరను అమలు చేస్తామంటున్నారు. దీని వల్ల బేరసారాలు ఆడాల్సిన ఇబ్బంది వుండదు. ఒకసారి తీసుకొన్న వస్తువులకు డబ్బు వాపసు ఇవ్వం; అవసరమైతే సైజులు, రకాలు మార్చుకోవచ్చు. సండేమార్కెట్‌లో ఇటీవల గొడవలు పెద్దవి కావడానికి తాను కారకుడినికానని ఆ మార్కెట్ గౌరవాధ్యక్షుడు జె.కిషోర్‌బాబు స్పష్టం చేశారు.

కాకాణి రమణారెడ్డి మరణం

అభ్యుదయ రైతు, జమీన్‌రైతు కుటుంబానికి ఆత్మబంధువు కాకాణి రమణారెడ్డి 18తేది బెంగుళూరులో మరణించారు. ఆయన వయస్సు 89 సంవత్సరాలు. కాకాణి రమణారెడ్డి గారిది విశిష్ట వ్యక్తిత్వం. మల్లెపూవు వంటి దవళ వస్త్రాలు, ముఖం మీద చెరగని నవ్వు ఆయనకు సహజ ఆభరణాలు. ఏ సమయంలో చూసినా చొక్కా మీద చిన్న మడత కూడా కనిపించేది కాదు. ఆయన దినచర్య అత్యంత కఠినమైన క్రమశిక్షణతో నడిచేది. తానుండే పరిసరాలను కూడా తన వలెనే పరిశుభ్రంగా వుంచుకోవడంలో ఆయన చూపే శ్రద్ధ ఒకసారి ఆశ్చర్యం గొలిపేది. నవాబుపేటలోని బంగ్లాతో టలో ఆయన నిర్మించిన ఇల్లు ఆయన పరిశుభ్రతకు దర్పణంగా కనిపించేది. అప్పట్లో అది మోడరన్ హౌస్ క్రిందలెక్క

నలభై ఏళ్ల క్రితమే నెల్లూరు జిల్లాలో స్ప్రింక్లర్స్ వంటి అధునాతన వ్యవసాయ ప్రయోగాలు చేశాడు రమణారెడ్డి గారు. ఆత్మకూరు సమీపంలోని దూబగుంట గ్రామంలో ఆయన నెలకొల్పిన వ్యవసాయ క్షేత్రం దేశవ్యాప్త గుర్తింపు పొందింది. అయితే కాలానికంటే ముందు అడుగులు వేయడం వల్ల కాబోలు, ఆ వ్యవసాయ క్షేత్రం ఒక ప్రయోగశాలగా నడిచిందే తప్ప, ఆర్థిక స్థోమత సంతరించుకోలేదు.

గత కొన్నేళ్లుగా నెల్లూరు వదలి బెంగుళూరులో స్థిరపడ్డాడు రమణారెడ్డి గారు. అయితే నెల్లూరుతో మాత్రం సంబంధాలు వదులుకోలేదు. జమీన్‌రైతుతో ఆయన అనుబంధం ప్రగాఢమైనది. అది తన స్వంత పత్రికగా భావించే, అభిమానించేవారు. చివరి దశలో ఆయన జ్యోతిష్య శాస్త్రం మీద విశేషమైన పరిశోధన చేశారు. ముంబాయి నగరంలో జాయింట్ పోలీస్ కమీషనర్‌గా వున్న బాబిరెడ్డి ఆయన కుమారులలో ఒకరు. నెల్లూరు జిల్లాలో వట్టువదలని విక్రమార్కుడి వలె రొయ్యల పెంపకాన్ని కొనసాగిస్తున్న ఏకైక కంపెనీ షరతు ఫుడ్స్ నిర్వాహకుడు నరహరిరెడ్డి కూడా ఆయన కుటుంబీకుడు. వారి కుటుంబానికి మా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాము.

బంగారం స్పెషల్ ఆఫర్
BIS 916 హాల్‌మార్క్ బంగారు ఆభరణములపై
సవరకు రూ.400/- తగ్గింపు.
గ్రాముకు రూ.50/- తగ్గింపు.
డైమండ్స్‌పై 10% తగ్గింపు.
గోల్డ్ ప్యాలస్
పాతబస్ టీవరం ఎదురుగా,
జిల్లా పరిషత్ ఆఫీసు సెంటర్,
అరుణాచలపురం, నెల్లూరు.
ఫోన్: 2331133, 2327611

అమ్మ ఫర్నిచర్స్
"A House of Life style furnitures"
All Credit Cards Accepted

SHANKAR Automobiles
Valvoline
ఆటోమొబైల్ రంగంలో నేడు
Your's Sankar : 98490 48384
Opp : Town Hall, Nellore.

కొమ్మిని చేజార్చుకొన్నారు

లక్ష్యయ్యనాయుడు కాంగ్రెస్‌లో చేరకుండా రామనారాయణరెడ్డి, బొల్లినేని కృష్ణయ్య అడ్డుకున్నారు.

ఆత్మకూరు ఎమ్మెల్యే కొమ్మి లక్ష్యయ్యనాయుడు తెలుగుదేశం పార్టీలో చేరడానికి నిర్ణయించుకొన్నట్లు తెలుస్తున్నది. రేపు 14తేది ఆయన అధికారికంగా తెలుగు తీర్థం సేవిస్తారట. ఈ రోజు (12తేది) పుల్లసీళ్లపల్లిలో తన అనుచరులతో ఒక సమావేశం ఏర్పాటు చేసి, అందరి అంగీకారం పొందడానికి ప్రయత్నం చేస్తున్నాడు.

ఆత్మకూరు నియోజకవర్గంలో కొమ్మి లక్ష్యయ్యనాయుడు ఒక ప్రబల శక్తి అన్నది నిర్వివాదాంశం. గత ఎన్నికల సమయంలో తెలుగుదేశం టిక్కెట్ దొరకక, స్వతంత్రుడిగా పోటీ చేసి, అపూర్వమైన ప్రజాభిమానంతో గెలుపొందాడు. అప్పటి నుంచి ఆయన కాంగ్రెస్‌లో చేరడానికి ప్రయత్నం చేస్తూనే వున్నాడు. ఒకదశలో ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆయన్ను అసోసియేట్ సభ్యుడిగా చేర్చుకొంటున్నట్లు ప్రకటన్ చేశాడు కూడా. నెల్లూరు లోక్‌సభ నియోజకవర్గం జనరల్‌గా మారిన తర్వాత, ఇక్కడ నుంచి పోటీ చేయాలని నిర్ణయించుకొన్న నేదురుమల్లి జనార్దనరెడ్డి గారు లక్ష్యయ్యను పార్టీలోకి తీసుకోవడానికి గట్టి ప్రయత్నమే చేశాడు. ఆయన్ను ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబెడితే ఆ నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు మెజార్టీ వస్తుందన్న అంచనాయే ఆయన ప్రయత్నానికి కారణం. అయితే కొమ్మి కాంగ్రెస్ చేరికను జిల్లా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అడ్డుకొన్నాడు. ఆత్మకూరు నియోజకవర్గం తన అదుపాజ్ఞలలో వుండాలన్నది రామనారాయణరెడ్డి కోరిక. కొమ్మిని చేర్చుకోవడానికి లేదని ముఖ్యమంత్రి మీద తీవ్రమైన ఒత్తిడి తెచ్చారు. జిల్లా రాజకీయాలలో రామనారాయణ మాటకు విలువ ఇచ్చే ముఖ్యమంత్రి, ఈ విషయంలోనూ కాదనలేకపోయాడు.

రామనారాయణ అంత పట్టుబట్టడానికి కారణం – మాజీ ఎమ్మెల్యే బొల్లినేని కృష్ణయ్య పలుకుబడి అన్నది బహిరంగ రహస్యం. కృష్ణయ్యకు స్వతహాగా



రాజకీయ ఆసక్తి లేదు. కానీ కొమ్మి రాజకీయ ప్రాభవాన్ని అడ్డుకొట్టడమే ఆయన ఏకైక రాజకీయ అజెండా. వారిద్దరి మధ్య సంబంధాలు అంత సామరస్యంగా వుంటాయి. ఉప్పులో నిప్పును తలపింప చేస్తాయి. గత ఎన్నికల సమయంలో కొమ్మికి ఏ పార్టీలోనూ టిక్కెట్ దొరకకుండా చేశాడు. కాంగ్రెస్‌లో నేదురుమల్లి జనార్దనరెడ్డి, వైఎస్ రాజశేఖరరెడ్డి, తెలుగుదేశంలో చంద్రబాబు నాయుడు, బిజెపిలో వెంకయ్య నాయుడు, చివరకు ప్రజారాజ్యంలో చిరంజీవి కూడా కృష్ణయ్య మాటకు ఎక్కువలేని విలువ ఇస్తారు. అన్ని పార్టీల నేతలతో సన్నిహితంగా మెలగడం ఆయన విశిష్టత. ఈసారి కూడా కొమ్మికి అదే దుర్గతి పట్టించడానికి ప్రయత్నం చేశాడు. ఆనం రామనారాయణరెడ్డి ద్వారా కాంగ్రెస్ ప్రవేశానికి కాలు అడ్డు పెట్టాడు. అయితే చంద్రబాబు దగ్గర మాత్రం ఈసారి ఆయన మాట చలామణి కాలేదు. ఒక్క సీటు కూడా జార విడుచుకోలేని పరిస్థితిలో వున్నాడు చంద్రబాబు. ఆత్మకూరులో తెలుగుదేశానికి అంతకంటే మంచి అభ్యర్థి ఆయనకు దొరకడు. అందువల్ల, బొల్లినేని కృష్ణయ్యను పిలిపించి, కొమ్మిని చేర్చుకోకుండా వుండాలంటే, నువ్వు అభ్యర్థిగా నిలబడాలని షరతు పెట్టాడట. గత ఎన్నికలలో ఓటమి చవిచూసిన కృష్ణయ్య అందుకు సిద్ధపడలేదు. నువ్వు అభ్యర్థి కానప్పుడు, నాకు కొమ్మితో అవసరం వుంది, అభ్యంతరం చెప్పవద్దని ఖచ్చితంగా చెప్పి, కొమ్మికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు.

మరొకప్రక్క నెల్లూరు ఎమ్పీ స్థానానికి తెలుగుదేశం అభ్యర్థిగా నిలబడాలని ఆలోచనలో వున్న వంటేరు వేణుగోపాలరెడ్డి కూడా కొమ్మిని ప్రోత్సహించాడు. ఎన్నికల ఖర్చుకు సహాయం చేస్తానని హామీ కూడా ఇచ్చాడట.

మొత్తం మీద కొమ్మిని చేజార్చుకోవడం కాంగ్రెస్‌కు పెద్ద నష్టంగానే పరిగణించాలి.



నెల్లూరు డీఆర్ ఉత్తమ హోటల్ ఛైర్మన్ తొడవలూరు ధనుంజయరెడ్డి కుమారుడు దీపక్‌రామ్‌రెడ్డి, నాగలేఖ్మల వివాహం 3తేది తిరుపతిలోని డాక్టర్ రామనాయుడు కళ్యాణ మండపంలో జరిగింది.



నెల్లూరు గాంధీనగర్ సాయిబాబా మందిరం ఛైర్మన్ మన్నెం అమర్‌నాథ్‌రెడ్డి కుమార్తె విష్ణుశ్వేత, దిలీప్‌కుమార్‌రెడ్డిల వివాహం 5తేది కస్తూరిదేవి హైస్కూల్ గ్రౌండ్‌లో జరిగింది.

మేయర్ తొలగింపు వాయిదా

సుప్రీంకోర్టు మేయర్ వేసిన కేసు అనుమతించి ప్రభుత్వానికి నోటీసు జారీ చేసినా, స్టే మంజూరు చేసినా ఆ పదవికి ప్రాణం మిగులుతుంది. కొట్టేస్తే మరుసటి రోజుకల్లా పులిమి శైలజ మాజీ మేయర్‌గా మిగలకతప్పదు.


నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ పులిమి శైలజను పదవి నుంచి తొలగించే ప్రక్రియ వాయిదా పడింది. హైకోర్టు తీర్పు ప్రకారం ఆమె నుంచి డిసెంబర్ 8తేది లోపల వివరణ తీసుకొని, తొలగింపు విషయంలో నిర్ణయం తీసుకొనే అధికారం ప్రభుత్వానికి వుంది. ఉత్తర్వు కోసం ముఖ్యమంత్రి పేషీలోనే మకాం పెట్టాడు. కానీ, చివరి నిముషంలో మునిసిపల్‌శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి పుష్పా సుబ్రహ్మణ్యం సెలవు వెళ్లడం వల్ల, ఫైల్ పెండింగ్‌లో పడిపోయింది. ఆమె 15తేది కానీ తిరిగి డ్యూటీలో చేరదట. ఆ రోజే సుప్రీంకోర్టులో కేసు



దీనిపై మేయర్ సుప్రీంకోర్టులో కేసు వేసినప్పటికీ, దాన్ని అనుమతించే విషయమై 15తేది వాయిదా వేసినందువల్ల, ప్రభుత్వ చర్యకు సుప్రీంకోర్టు అభ్యంతరం లేదు. అందువల్ల 8తేది సాయంత్రానికి మేయర్ తొలగింపు జరిగిపోతుందని అందరూ భావించారు. ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి ఆ వాయిదా వుంది. న్యాయమూర్తులు మేయర్ వేసిన కేసును అనుమతించి ప్రభుత్వానికి నోటీసు జారీ చేసినా, స్టే మంజూరు చేసినా ఆమె పదవికి ప్రాణం మిగులుతుంది. ఒకవేళ సుప్రీంకోర్టు ఆమె కేసును అనుమతి దశలోనే కొట్టి వేస్తే మాత్రం, ఆ ప్రక్క రోజుకల్లా మాజీ మేయర్‌గా మిగలక తప్పదు.

నేనడిగిన టిక్కెట్ ఇవ్వకుంటే మేమిద్దరం పోటీ చేయం!

రేపటి ఎన్నికలలో తనకు సర్వేపల్లి ఎమ్మెల్యే టిక్కెట్ లేదా నెల్లూరు లోక్‌సభ టిక్కెట్ ఇవ్వకుంటే, మా అన్నదమ్ములిద్దరమూ అసలు పోటీ నుంచే విరమించుకొంటామని చెప్పున్నాడు జిల్లా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి. 8తేది నూళ్లూరుపేటలో జరిగిన ఒక సమావేశంలో అక్కడున్న వారితో యధాలాపంగా మాట్లాడుతూ ఈ మాట చెప్పాడట మంత్రి. జిల్లా కాంగ్రెస్ రాజకీయాలు తను గీచిన గిరిలోనే నడవాలని ఆశపడుతున్నాడు రామనారాయణరెడ్డి. రేపటి ఎన్నికలలో జిల్లాలోని మొత్తం పది స్థానాలకు అభ్యర్థులను తానే నిర్ణయిస్తానన్న ధీమాతో వున్నారు. అయితే విచిత్రంగా ఆయనకు పోటీ చేయడానికి స్థానం దొరకడం లేదు. నియోజకవర్గాల పునర్విభజనలో రాపూరు అదృశ్యమై పోవడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడింది. పాత రాపూరులోని పొదలకూరు, మనుబోలు మండలాలు రెండూ సర్వేపల్లిలో కలిసాయి కాబట్టి, ఆ సీటు తనకు ఇవ్వాలని అడుగుతున్నాడు. అయితే అక్కడి ఎమ్మెల్యే ఆదాల ప్రభాకరరెడ్డి అందుకు అభ్యంతరం చెప్పున్నాడు. తన సీటు ఆనం వారెట్లా అడుగుతారన్నది ఆయన వాదన. వారికంటే తాను ఎందులో



పెద్ద పథకం వేసిన రామనారాయణ

తీసిపోయానన్నది ప్రశ్న. ఈ వివాదాన్ని ప్రస్తావించి, తను కోరిన సీటు ఇవ్వకుంటే అసలు పోటీ చేయనని చెప్పాడు రామనారాయణరెడ్డి.

జిల్లా రాజకీయాలను తీవ్రంగా ప్రభావితం చేసే మాట ఇది.. సర్వేపల్లిలో ఆదాల ప్రభాకరరెడ్డి వున్నట్లే, నెల్లూరు లోక్‌సభ స్థానానికి నేదురుమల్లి జనార్దనరెడ్డి వున్నారు. కాంగ్రెస్ పార్టీలో అత్యంత సీనియర్ నేత ఆయన. ముప్పయ్యేళ్లుగా జిల్లాలో ఆయన మాట వేద వాక్కుగా నడుస్తున్నది. గత ఆరేడు ఎన్నికలలో ఆయన సిఫార్సు చీటీ ఇచ్చిన వారికే కాంగ్రెస్ టిక్కెట్లు లభించాయి. ఇప్పటికీ రాష్ట్ర కాంగ్రెస్‌లో ఆయన సీనియారిటీ, పెద్దరికం తిరుగులేనివి. ముఖ్యమంత్రి కూడా ఆయన పట్ల ప్రత్యేక గౌరవంతో మసలుతున్నారు. ఈ నేపథ్యంలో నెల్లూరు లోక్‌సభ స్థానం తనకు కావాలని రామనారాయణరెడ్డి అడగడంలోని ఆంతర్యం, జిల్లా కాంగ్రెస్‌లో జనార్దనరెడ్డి పెత్తనానికి, పెద్దరికానికి భరత వాక్యం పలకాలన్నదే. ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి తమ మాట కాదనదనే నమ్మకంతోనే ఈ మాట అంటున్నాడు రామనారాయణరెడ్డి. చివరకు ఏమి జరుగుతుందో వెండితెర మీద చూద్దాం.

పేద పదవతరగతి విద్యార్థులకు తిప్పలు!

రాష్ట్రప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరి, ఉపాధ్యాయ సంఘాల డిమాండ్ల కారణంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పదవతరగతి విద్యార్థులు పూర్తిగా నష్టపోయే ప్రమాదం పొంచివుంది. అన్నిటికంటే మిన్నగా ట్రిపుల్ ఐటీల్లో ప్రవేశం కోల్పోయేట్లు చేస్తుంది. గత నెలలో ఉపాధ్యాయ సంఘాలు పదోన్నతులు, బదలీలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా సమ్మెకు దిగిన విషయం తెలిసిందే. ప్రభుత్వం కూడా బదలీలు, పదోన్నతుల ప్రక్రియను చేపట్టేందుకు సన్నాహాలు కూడా చేస్తున్నది. ఈ సన్నాహాలు ప్రారంభించిన తర్వాత మొత్తం కార్యక్రమం పూర్తయ్యే నాటికి రెండు నెలలు పడుతుంది.

ఈ రెండునెలల కాలంలో విద్యార్థులకు పాఠ్యాంశాలు పూర్తికాకుండా పోతాయి. పాఠ్యాంశాలు పూర్తి కాకుండానే విద్యార్థులు పదవతరగతి పరీక్షలకు హాజరైతే సమాధానాలు ఏం రాస్తారో అందరికి తెలిసిందే. రానున్న

రాష్ట్ర ప్రభుత్వం ఒక చేత్తో టెన్త్ పరీక్షల షెడ్యూల్, మరో చేత్తో టీచర్ల బదలీల షెడ్యూల్ ప్రకటించడంతో విద్యార్థుల పరిస్థితి ముందు నుయ్యి, వెనుకగొయ్యిలా తయారయ్యింది. బదలీల మూలంగా గ్రామీణ ప్రాంత విద్యార్థుల భవితవ్యం మార్చే ట్రిపుల్ ఐటీల్లో ప్రవేశం దొరకడం ఈ యేడు దుర్లభమే.

విద్యాసంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ట్రిపుల్ ఐటీల్లో సీట్లు తగ్గే అవకాశం లేకపోలేదు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే గ్రామీణ ప్రాంత విద్యార్థులు అత్యధిక మార్కులు పొందినట్లయితే మండలానికి ఇద్దరు విద్యార్థుల వంతున ట్రిపుల్ ఐటీల్లో ఆరు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ ఇంజినీరింగ్ ప్రవేశం దొరుకుతుంది.

రాష్ట్రంలోని మూడు ట్రిపుల్ ఐటీల్లో 15శాతం సీట్లను ప్రభుత్వ పాఠశాలల్లో అత్యధిక మార్కులు పొందిన వారితో భర్తీ చేస్తారు. ప్రస్తుత వాతావరణంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించే అవకాశాలు కనిపించడం లేదు. ఉపాధ్యాయ సంఘాలు, ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాల కారణంగా ట్రిపుల్ ఐటీల్లో అత్యధిక సీట్లను కార్పొరేట్ పాఠశాలలు, ప్రయివేటు పాఠశాలల విద్యార్థులు తన్నుకుపోతారు. ట్రిపుల్ ఐటీల్లో సీట్లను మార్కుల ప్రాతిపదికన కాకుండా ప్రవేశపరీక్ష నిర్వహించినా పెద్ద ప్రయోజనం వుండబోదు. ఎందుకంటే ప్రవేశ పరీక్షనైతం సిలబస్‌లోని మౌలికాంశాలు మీదే వుంటుంది.

సిలబస్ సక్రమంగా పూర్తిచేయలేని పరిస్థితి వున్నప్పుడు మౌలికాంశాల మీద పట్టు కల్పించడం సాధ్యం కాని అంశం అని కొంతమంది ఉపాధ్యాయులే వ్యాఖ్యానిస్తున్నారు. పాఠశాల విద్యాశాఖ చరిత్రలో ఎన్నడూలేని విధంగా ఈ నెలలో బదలీలు ఇప్పటికి జరగలేదు. వై.ఎస్ ప్రభుత్వం స్థాపించనున్న రికార్డుగా బదలీల కార్యక్రమాన్ని పేర్కొనవచ్చు. ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయం వెనుక ఎన్నికల సమయం సమీపించడమే అన్న అభిప్రాయం కలుగుతుంది. రాజకీయమే పరమావధిగా అయినప్పుడు రూల్స్ గీల్స్ జాన్తానై. రానున్న ఎన్నికలను దృష్టిలో వుంచుకొని ప్రభుత్వం ఇటువంటి నిర్ణయం తీసుకొంటున్నది.

పదవతరగతి చదివే విద్యార్థులకు ఓట్లుండవు. ఉపాధ్యాయుల ఓట్లను పరిగణలోకి తీసుకొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఓటు లేని పసిమొగ్గలు వాడినా ఓట్లున్న టీచర్లు ఎన్నికల్లో తమకు అనుకూలంగా వ్యవహరిస్తారన్న వుద్దేశ్యంతోనే బదలీల ప్రక్రియకు శ్రీకారం చుట్టనుంది ప్రభుత్వం. ఉపాధ్యాయ సంఘాల డిమాండ్లు, ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయం కారణంగా విద్యార్థులు పూర్తిగా నష్టపోతారన్న విషయం అధికారులు, ఉపాధ్యాయులకు తెలుసు. అయినా కూడా ప్రభుత్వ వ్యూహంలో ఉపాధ్యాయ సంఘాలు నిలువునా చీలి ప్రభుత్వ రికార్డుస్థాపనలో తాము సైతం సమిధలయ్యారు.

రాబోయే ఎన్నికలలో విజయం సాధించి అధికారంలో వుండబోయేది తామే కాబట్టి అన్ని కోరికలు ఏప్రిల్ తర్వాత తీరుస్తాం అంటూ ఇంతకు ముందు ప్రకటనలు గుప్పించిన ముఖ్యమంత్రి ప్రస్తుత విద్యాసంవత్సరం మధ్యలో ఉపాధ్యాయ బదలీల ప్రక్రియను అంగీకరించడం వివాదాస్పదంగా మారింది.

ఉపాధ్యాయ సంఘాలు అడిగిందేమిటి?

ఉపాధ్యాయసంఘాలు ప్రధానంగా అడిగింది అప్రెంటీస్ సర్వీస్ రద్దు, రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు. అయితే వీటిని కాదని ఉపాధ్యాయ సంఘాలన్నీ జంతర్‌మంతర్ చేసి కేవలం బదలీలకే ఎందుకు పరిమితం చేశారన్నది ఎవరికి అర్థం కాని ప్రశ్న. అప్రెంటీస్ సర్వీస్ రద్దు చేస్తే కేవలం 20శాతం మందికే ప్రయోజనం చేకూరుతుంది. ఈప్రక్రియ చేపడితే ప్రభుత్వంపై ఆర్థికభారం కూడా పడుతుంది. బదలీలైతే ఖర్చులేకుండా సూక్ష్మంలో మోక్షం. పైగా అన్ని చేసినట్లుగా ప్రచారం ఆర్భాటం చేయవచ్చు.

డిమాండ్లను సాధించింది యూనియన్లు కాదు. ఇచ్చింది, ఇవ్వనున్నది, చేస్తున్నది అంతా రాష్ట్ర ముఖ్యమంత్రే. కాకలు తీరిన ఉపాధ్యాయ ఉద్యమయోధులు సైతం ముఖ్యమంత్రి మాయలో పడి గిర్రున తిరుగుతుండడం విచిత్రం.

కొరవ 14వ పేజీలో



ప్రభుత్వ స్కూళ్లలో ఇక చదువు సాగినట్లే.

ప్రభుత్వ వైఫల్యమే!

ఉపాధ్యాయులకు బదలీలు, పదోన్నతులు ప్రతి సంవత్సరం వేసవి సెలవుల్లో చేపట్టాల్సి వుంటుంది. గత రెండు సంవత్సరాల నుంచి ప్రభుత్వంపై వత్తిడి తెస్తున్నా స్పందించలేదు.



విద్యా సంవత్సరం మధ్యలో బదలీలు, ప్రమోషన్లు చేపడితే విద్యార్థులు సైతం నష్టపోతారు. ఇందులో ప్రభుత్వ వైఫల్యం పూర్తిగా వుంది. అంతే తప్ప ఉపాధ్యాయ సంఘాల స్వార్థం లేదు.

బాబురెడ్డి, యుటిఎఫ్.

ప్రభుత్వానిదే బాధ్యత

పదవతరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలు పూర్తిగాక పోవడానికి, విద్యార్థులకు జరిగే నష్టాలకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలి. విద్యార్థులు నష్టపోకూడదన్న సంకల్పంతో



వేసవి సెలవుల్లోనే ఉపాధ్యాయుల బదలీలు, ప్రమోషన్లు చేపట్టాలని అనేకదఫాలు ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ప్రభుత్వం నిర్లక్ష్యంగా వహించడం వల్ల సమస్య ఇక్కడి దాకా వచ్చింది.

వైకుంఠరావు, ఎపిటిఎఫ్.

సంస్మరణ

ఎందరికో చేయూతగా నిలచి, వారి కుటుంబాలలో వెలుగులు నింపిన మార్గదర్శకులు





శ్రీ జక్కా రాధాకృష్ణారెడ్డి (రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, APSRTC Hyderabad)

శ్రీమతి జక్కా సుజాతమ్మ

ఆ పుణ్య దంపతులను స్మరించుకుంటూ.....

తల్లి : జక్కా కామేశ్వరమ్మ

సోదరులు

జక్కా కోదండరామిరెడ్డి - సులోచనమ్మ
జక్కా శ్రీనివాసులురెడ్డి - సౌదామిని
జక్కా శివనారాయణరెడ్డి - లక్ష్మీప్రసన్న

కుమార్తెలు - అల్లుళ్లు

కల్పన - ఏనుగ మురళీమోహన్‌రెడ్డి
అనురాధ - కారెంపూడి చంద్రశేఖర్‌రెడ్డి

మనుమలు - మనుమరాండ్రు

ఏనుగ పూజిత, ఏనుగ రోహన్‌రెడ్డి, కారెంపూడి రవితేజ, కారెంపూడి సుజాత

పనిచేయని బిఎస్ఎన్ఎల్ సెల్‌ఫోన్లు

సీతారాంపురందానుల ఇక్కట్లు

సీతారాంపురంలోని బిఎస్ఎన్ఎల్ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా సెల్ ఫోన్‌లు అందుబాటులోకి వచ్చి రోజు రోజుకు కొత్త కంపెనీలు వస్తుంటే బిఎస్ఎన్ఎల్ మాత్రం వినియోగదారులకు తగినసేవలు విస్తరింపజేయడంలో విమర్శలు ఎదుర్కొంటున్నది. సీతారాంపురంలో సెల్‌ఫోన్ టవర్ ఏర్పాటు చేసినా సెల్‌ఫోన్‌లు పని చేయకపోవడంతో వినియోగదారులు పలు అవస్థలు పడుతున్నారు. సక్రమంగా వినిపించకపోవడం, తరచూ సిగ్నల్స్ కట్ అవుతుండడంతో ఫోన్‌లో మాట్లాడాలంటేనే చిరాకు వేస్తున్నదని గ్రామస్తులు విసుక్కొంటున్నారు. ల్యాండ్‌లైన్ ఫోన్‌లు, కాయిన్‌బాక్స్‌ల పరిస్థితి ఇదే విధంగా వుంది. పలుమార్లు సెల్‌ఫోన్ సమస్యలను, ల్యాండ్‌ఫోన్‌లు పని చేయని విషయాన్ని బిఎస్ఎన్ఎల్ అధికారులకు తెలిపినా ఎవ్వరూ పట్టించుకోవడం లేదని వారు వాపోతున్నారు.

ధ్వంసమౌతున్న రోడ్లు

ఐరన్ ఓర్ లారీల రాకపోకలతో జిల్లాలో పలువురు మృత్యువాత పడిన విషయం తెలిసిందే. రహదారులు ఈ లారీల రాకపోకల వల్ల ధ్వంసం అవుతున్నాయి. ఆత్మకూరు మండలంలోని బోయలచిరువెళ్ల గ్రామం గుండా ఐరన్ ఓర్‌లారీలు తిరుగుతుండడంతో ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బిక్కు బిక్కుమంటూ తిరుగుతున్నారు. గతంలో కొంతకాలం ఈ లారీలు తిరగకుండా వున్నాయి. తిరిగి వీటి రాకపోకలు ప్రారంభంకావడంతో ఆర్‌అండ్‌బి రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. రోడ్డు క్రింద వేసి వున్న త్రాగునీటి పైపులైన్ పూర్తిగా పగిలిపోయింది. 1999లో సింగిల్ రోడ్డుగా వున్నప్పుడు అడుగుభాగంలో పైపులైన్ ఏర్పాటు చేశారు. తర్వాత కాలంలో దీనిని డబుల్‌రోడ్డుగా మార్చారు. అనలే అంతంత మాత్రంగా వున్న ఈరోడ్డు ఐరన్‌ఓర్‌లారీల రాకపోకలతో పూర్తిగా దెబ్బతినడమేకాక, పైపులైను ధ్వంసం కావడంతో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఇంత జరిగినా ఆర్‌అండ్‌బి అధికారులు పట్టించుకోవడం లేదని తక్షణం రోడ్డు మరమ్మత్తులు చేసి, మంచినీటి పైపులైన్‌ను పునరుద్ధించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఎఇ తలబిరుసు తనం

తలబిరుసుతనంతో ప్రవర్తిస్తూ వినియోగదారులపై చిందులు తొక్కుతూ నానా రభస సృష్టిస్తున్నాడు తోటపల్లి గూడూరు విద్యుత్ సబ్‌స్టేషన్ ఎఇ కృష్ణ మూర్తి. ఇప్పటివరకు ఇక్కడ పని చేసిన ఎఇలందరూ ప్రజలతో సన్నిహితంగా మెలుగుతూ వారికి వచ్చిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ మంచి పేరు తెచ్చుకోగా ఈ ఎఇ మాత్రం నారూటి సపరేటు అన్నట్లుగా ప్రవర్తిస్తున్నాడు. ఎవరన్నా తమ సమస్యలు చెప్పుకొనేందుకు సబ్‌స్టేషన్‌కు వస్తే వారి మాట వినే తీరిక, ఓపిక లేకుండా చిరాకు పడడంతోపాటు విద్యుత్ బిల్లులు చెల్లించలేదంటూ గ్రామాలపై పడి ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నాడని ప్రజలు వాపోతున్నారు. సిబ్బందిపై కూడా ఇదే తీరులో పెడసరంగా మాట్లాడుతూ, అదేమని ప్రశ్నిస్తే కార్మిక సంఘనేతనంటూ దబాయిస్తున్నాట్ట.

తొరవ 14వ పేజీలో



అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నెల్లూరు రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్‌లో రక్తదానం చేస్తున్న పవన్ కళ్యాణ్ అభిమానులు.

సమావేశాల్లో మూగనోము

తోటపల్లిగూడూరు ప్రజాప్రతినిధుల తీరిది

సాధారణంగా ప్రతాలు, పూజల సమయంలో మౌనవ్రతం పాటిస్తుంటారు చాలామంది. అయితే ప్రజాసమస్యలపై స్పందించాల్సిన ప్రజాప్రతినిధులు ఈ విధానాన్ని కొనసాగిస్తుంటే ఇక ప్రజలకు ఏరకమైన మేలు జరుగుతుందో అర్థంకాని స్థితి తోటపల్లిగూడూరు మండలంలో నెలకొని వుంది. పలువురు ఎంపిటిసిలు, సర్పంచ్‌లు ఎన్నికై సగం పదవీకాలం పూర్తయినా పరిషత్ సమావేశాలలో ఇప్పటివరకు నోరువిప్పి ఒక్క ముక్క మాట్లాడిన పాపాన పోలేదంటే ఎంతగా వారు మౌనవ్రతం పాటిస్తున్నారో అవగతమవుతుంది. ఎంపిపిగా ఎన్నికైన ఈదూరుకు చెందిన టంగుటూరు శ్రీనివాసులరెడ్డి తొలినాళ్లలో తత్తరపడినా తర్వాత సర్దుకొని సజావుగా సమావేశాలను నిర్వహిస్తున్నాడు. ఉపాధ్యక్షుడు వరకవి పూడివాసి కోరుకొండ ప్రతాప్‌కుమార్ పరిస్థితి ఆరంభ శూరత్వం అయింది. మొదట్లో దడబడలు సృష్టించిన ఈయన ఆతర్వాత సమావేశాలకే రావడం మానుకొన్నాడు. సొత్ ఆములూరుకు చెందిన ఇరగరాజు నిర్మల, పోట్లపూడికి చెందిన వావూరు విజయలక్ష్మి, పేడూరుకు చెందిన నాగేంద్రబాబు, తోటపల్లిగూడూరుకు చెందిన తిరువీధి ఆదిశేషయ్య, వరిగొండకు చెందిన చలంచర్ల రమణమ్మ, అన్నం రాజేశ్వరమ్మ, కోడూరుకు చెందిన ముక్కంటి వీర రాఘవయ్యలు సమావేశాలకు రంచనుగా హాజరు కావడం తప్ప ఇన్నాళ్ల పదవీ కాలంలో నోరు తెరచి మాట్లాడింది లేదు. ఇక సర్పంచ్‌ల పరిస్థితి ఇదే తీరు. మొత్తం 22 మంది సర్పంచ్‌లలో మండపం సుబ్బారావు, కోడూరు పాళానికి చెందిన నిర్మల్ పురస్కార్ అవార్డుగ్రహీత తలమంచి రామయ్య కోడూరు సర్పంచ్ ఊటుకూరు శ్రీనివాసులు మాత్రమే చురుకైన పాత్ర పోషించడం మినహా మిగతావారు దిష్టిబొమ్మల్లాగా, ఉత్సవ విగ్రహాల్లా మారారు.

కష్టాల్లో మైకా కార్మికులు

భద్రత విషయం పట్టని యాజమాన్యాలు

గనుల్లో దిగి పనిచేస్తున్న కార్మికుల బ్రతుకులు దుర్భరంగా వున్నాయి. కార్మికుల రక్షణకు గనుల యజమానులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో వీరి బ్రతుకులు గాలిలో దీపంలా మారాయి. సైదాపురం మండలంలో ఈ మైకా గనులు అధిక సంఖ్యలో వున్నాయి. బడాబాబుల చేతుల్లో గనులు వుండడంతో కార్మికుల సంక్షేమం పట్టించుకొనేవారే కరువయ్యారు. తగిన పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు గని యజమానులు ఇచ్చే లంచాల సొమ్ముకు అలవాటుపడి చూసీచూడనట్లు వ్యవహరిస్తుండడంతో దినదినగండంగా వుంది గని కార్మికుల పరిస్థితి. గనుల్లో మహిళలు పని చేయడం నిషిద్ధమైనా ఈ ప్రాంతంలో అధికంగా మహిళలు గనుల్లో పనికి వెళ్తున్నారంటే ఎంతగా ప్రభుత్వ నిబంధనలకు పాతర వేశారో సుస్పష్టమవుతుంది. నిబంధనల ప్రకారం గని కార్మికులను గుర్తించేందుకు వీలుగా రిజిష్టర్, గనిలో లోపలదిగే కార్మికుల పేర్లు, టైమింగ్ తదితర వివరాలను నమోదు చేయాల్సివున్నా ఏ ఒక్కరూ దీనిని అమలు చేయడం లేదు. కార్మికుల సంక్షేమం కోసం పని చేయాల్సిన అధికారులు అది తమ బాధ్యత కాదన్నట్లు వ్యవహరిస్తుండడంతో గని కార్మికుల బ్రతుకులు ప్రమాదపు అంచున వున్నాయి. కార్మికుల జీవనాన్ని గుర్తించైనా అధికారులు తగిన శ్రద్ధ వహించి ఆదుకోవాల్సి వుంది.

మరుగుదొడ్లు కట్టారు నీటి సౌకర్యం మరిచారు

విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించాలన్న లక్ష్యంతో జిల్లా వ్యాప్తంగా పలు పాఠశాలల్లో నిర్మించిన మరుగుదొడ్లు నిరుపయోగంగా మారుతున్నాయి. నీటి సౌకర్యం లేకపోవడంతో పలు ప్రాంతాలలో ఇవి విద్యార్థులకు ఏమాత్రం ఉపయోగపడడం లేదు. బాలాయపల్లి మండల పరిధిలోని వెంగమాంబపురం ప్రాథమిక పాఠశాలలోని మరుగుదొడ్ల పరిస్థితి అంతే.

తొరవ 14వ పేజీలో





ప్రజారాజ్యం పార్టీ తరపున కొత్త ఓటర్ల నమోదు కార్యక్రమంలో భాగంగా చైతన్య రథానికి జెండా ఊపి ప్రారంభిస్తున్న పార్టీ సామాన్య కార్యకర్త చినబాబు. ప్రక్కన కార్యక్రమ రూపకర్త కొట్టే వెంకటేశ్వర్లు, గురవయ్య నాయుడు, శ్రీధరకృష్ణారెడ్డి, బ్రహ్మాంగుప్త తదితరులు.

మర్రిపాడు పిహెచ్‌సికి జబ్బు చేసింది!

పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం నిర్మించిన మర్రిపాడు ప్రాథమిక వైద్యకేంద్రం దిక్కుమొక్కులేని అనాథలా మారింది. వైద్య చికిత్సలు అందించడానికి డాక్టర్లు అందుబాటులో వుండరు, సిబ్బంది కన్పించరు. అనారోగ్యంతో ఈ పిహెచ్‌సికి వస్తే వారి దావు వారిదే. విశాలమైన స్థలం, కావలసినన్ని గదులు, మంచి వాతారణం గడుమ ఈ వైద్యకేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వైద్యం కోసం డాక్టర్లను, సిబ్బందిని నియమించారు. అయితే ఒక్క డాక్టరూ రోగులకు అందుబాటులో వుండరు. ఆస్పత్రికి రావలసిన డాక్టర్లు మొహము చూపడానికి ఇష్టపడనట్లు ఎప్పుడో ఒక్కసారి వచ్చి మాయమవుతుంటారు. సిబ్బంది పరిస్థితి అంతే. రోగులు ప్రాణాపాయ స్థితిలో ఇక్కడకు వస్తే వైద్యం అందించే వారు లేక నానా పాట్లు పడాల్సి వస్తున్నది. విధులకు హాజరుకావాల్సిన డాక్టర్లు లేకపోయినా ఏ ఒక్క అధికారి తనిఖీ చేయకపోవడంతో వారు ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారు. వైద్యశాలలో మాత్రం స్టోర్‌రూం నుంచి లేబొరేటరి దాకా అన్ని రూములు, వాటికి బోర్డులు కన్పిస్తాయి కాని డాక్టర్లు వుండరు. ఒక స్టాఫ్‌నర్సు ఒక్కరికి వచ్చే రోగంలకు దిక్కు ఏ అనారోగ్యంతో వచ్చినా ఆ నర్సు రెండు తెల్లరిళ్లలు, నూది మందు ఇచ్చి పంపుతుందని, ప్రమాదకర్మోతిలో తమ కుటుంబాలను పిహెచ్‌సికి తీసుకొనివస్తే సకాలంలో వైద్యం అందక ప్రాణాపాయం ఏర్పడుతుందేమోనన్న భయం నెలకొంటున్నదని చుట్టు ప్రక్కల ప్రాంతాల వారు వాపోతున్నారు. ఆస్పత్రిలో ఎక్కడచూసినా అపరిశుభ్ర వాతావరణం, నీళ్లురాని కొళాయిలు దర్శనమిస్తుంటాయి. 108 వాహనాలలో పల్లెల నుంచి వచ్చే రోగులు మాకు మర్రిపాడు వద్దు ఆత్మకూరు వైద్యశాలకు తీసుకొనివెళ్లాలని సిబ్బందిని కోరుతున్నారంటే ఎంతగా మర్రిపాడు పిహెచ్‌సి నిరుపయోగంగా మారిందో అర్థం చేసుకోవచ్చు.

డాక్టర్లు, సిబ్బంది అందుబాటులో లేరు!

శ్రీకాళహస్తి మీదుగా బియ్యం స్మగ్లింగ్!

ధాన్యాన్ని అక్రమరవాణా చేస్తున్న స్మగ్లర్‌లు కొత్త ఎత్తులు వేస్తున్నారు. సూఫర్ ఫైన్ రకం ధాన్యం రవాణాపై ప్రభుత్వం ఆంక్షలు విధిం చడంతో అధికారులు తనిఖీలు ముమ్మ రం చేశారు. తడ మండలంలోని ఉమ్మడి చెక్‌పోస్టు వద్ద వివిధ శాఖల అధికారులు తనిఖీలు చేస్తూ అక్రమ రవాణాను అడ్డుకొని, వాహనాలను సీజ్ చేస్తుండడంతో బియ్యం అక్రమ వ్యాపారులు రూటు మార్చారు. అధికా రుల ఎత్తులకు పైఎత్తులు వేస్తూ బియ్యాన్ని తమిళనాడుకు తరలిస్తు న్నారు. ఇందుకోసం వారు గ్రామీణ రోడ్లను ఎంచుకొన్నారు. తడ వరకు జాతీయ రహదారిపై వచ్చే బియ్యం లారీలు అక్కడ నుంచి శ్రీకాళహస్తి రోడ్డుకు మళ్లుతున్నాయి. నాలుగు కిలో మీటర్ల దూరం పోయి చిత్తూరుజిల్లా బత్తలవల్లం గ్రామం వద్ద వ్యవసాయ మార్కెట్ కమిటీ తనిఖీ కేంద్రం వద్ద నున్న మత్తేరిమిట్ట గ్రామం మీదుగా రవాణా అవుతున్నాయి. ఈ రోడ్డుపైనే ఐదారు కిలోమీటర్లు పోయిన తర్వాత తమిళనాడు రాష్ట్రం నాయుడు కుప్పం గ్రామంలోకి చేరుకొని అక్కడ నుంచి ఆరంబాకం జాతీయరహదారి మీదుగా గమ్యస్థానానికి అక్రమ బియ్యం సర ఫరా జరుగుతున్నది. రోజూ 10 నుంచి 15 లారీలు మత్తేరిమిట్ట గ్రామం నుంచి బియ్యం లోడ్‌తో వెళ్తన్నట్లు గ్రామస్తులు చెబుతున్నారు. అధికారులు ఈ మార్గంలో కాపుకాసినట్లయితే దీనిని అరికట్టవచ్చు.

మత్తేరిమిట్ట... నాయుడుకుప్పం టు చెన్నై

రాజకీయాన్ని దేవుడికి పులిమారు!

భక్తి భావంతో నిర్మిస్తున్న ఆలయం లోనికి రాజకీయాలు ప్రవేశించడంతో ఇరువర్గాల మధ్య చిచ్చురేగిన సంఘ టన తడ మండలంలోని కారూరు గ్రామంలో చోటుచేసుకొంది. గ్రామంలో సుబ్రమణ్యేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి పూనుకొన్నారు. పనులు వేగంగా జరుగుతున్న తరుణంలో రాజకీయ రంగు పులుముకొని దేశం, కాంగ్రెస్ వర్గాల మధ్య ఆధిపత్య పోరుకు దారి తీసింది. ఆలయ నిర్మాణ పనులను నిలిపివేయాలని ఒక వర్గం, జరపాల్సిం దేనని మరోవర్గం పట్టుబట్టడంతో గ్రామంలో ఉద్రిక్త వాతారణం ఏర్ప డింది. మందిర నిర్మాణం రెండు వర్గాల మధ్య గొడవలకు దారితీసే పరిస్థితి ఏర్పడడంతో పోలీసులకు తలనొప్పిగా పరిణమించింది. ఇరువర్గాలను కూర్చో బెట్టి రాజీ చేసిన పోలీసులు రాత పూర్వక హామీ తీసుకొన్నా ఉద్రిక్తత మాత్రం సడలిపోలేదు. ఎప్పుడు ఏం జరుగుతుందోనని అటు గ్రామస్తులు, ఇటు పోలీసులు అప్రమత్తంగా వ్యవహ రిస్తున్నారు. గత పంచాయితీ ఎన్నికల లోనూ ఈ గ్రామంలో ఘర్షణలు జరి గిన సంగతి తెలిసిందే. దీనిని దృష్టిలో వుంచుకొని పోలీసులు పికెట్‌ను ఏర్పాటు చేశారు.

ఒళ్లు గుల్ల చేస్తున్న రోడ్డు!

ఏఎస్‌పేట మండలం చిరమన నుంచి పెరమన మీదుగా సంగం వెళ్లే రోడ్డు దారుణంగా దెబ్బతిని వుంది. నిత్యం ఈ రోడ్డుపై ప్రయాణించే వారి ఒళ్లు గుల్లవుతున్నది. పంచాయితీరాజ్‌కు సంబంధించిన ఈ రోడ్డు గుంటలు పడి రాకపోకలకు ఇబ్బందికరంగా మారినా అధికారులు పట్టించుకోకపోవడంతో ఈ రోడ్డుపై రాకపోకలు సాగించేవారు తీవ్ర ఇక్కట్లకు లోనవుతున్నారు. చిర మన గ్రామం నుంచి మదారాబాద్ మీదుగా సంగం మండలంలోని పెర మన మధ్యలో 9.5 కిలోమీటర్ల వరకు పంచాయితీరాజ్ రోడ్డు వుంది. మూడు గ్రామాల ప్రజలు ఈ మార్గం గుండానే ప్రయాణం సాగిస్తుంటారు. దెబ్బతిని వున్న ఈ రోడ్డును అధికారులు పూర్తి స్థాయిలో మరమ్మత్తులు చేయించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రతి ఏడాది అరకొర నిధులు మంజూరు చేసి తూతూమంత్రంగా రోడ్డు మర మ్మత్తులు చేసి కాంట్రాక్టర్లు జేబులు నింపుకోవడం తప్ప పూర్తిస్థాయిలో పనులు చేయించిందీ లేదన్నది ప్రజల వాదన. అలాగే మదారాబాద్ చెరువు వద్ద వున్న కల్వర్టు, రోడ్డు పూర్తిగా ధ్వంసమై వుంది. రోడ్డు మధ్యలో పెద్ద

పట్టించుకోని పంచాయితీరాజ్‌శాఖ

పెద్ద గుంటలు పడి వున్నాయి. రాత్రి వేళల్లో వాహనచోదకులు ఈ గుంటల్లో పడి ప్రమాదాలకు గురౌతున్నారు. ఆర్టీసి బస్సులు సైతం ఈ కల్వర్టు దాటేందుకు అవస్థలు పడాల్సివస్తున్నదని ఇప్పటికైనా సంబంధిత అధికారులు తగిన చర్యలు చేపట్టి రోడ్డు మరమ్మత్తులు చేయించా లని కోరుకొంటున్నారు.

విద్యుత్ ప్రాజెక్టులతో దేముళ్లకు కష్టాలు!

కృష్ణపట్నంలో నిర్మించబోతున్న 4వేల మెగావాట్ల విద్యుత్ ప్రాజెక్టు కోసం సేకరించిన భూములలో ప్రసిద్ధి గాంచిన మనుమసిద్ధేశ్వరాలయం, వేణు గోపాలస్వామి దేవాలయాలకు సంబం ధించి 517 ఎకరాలు వున్నాయి. వీటికి ఇంత వరకు పరిహారం అందజేయక పోవడంతో దేముళ్లకు చిక్కొచ్చిపడింది. గత ఆరు నెలలుగా దేవాలయ భూముల్లో ఎలాంటి పంటలు వేసుకొనే వీలు లేకపోవడంతో ఆలయాల్లో ధూప దీప నైవేద్యాలకు ఇబ్బంది ఏర్పడింది. కౌలుదారులు ఈ భూముల్లో పంటలు పండించుకొంటూ కౌలు చెల్లించడంతో వచ్చే ఆదాయంతో దేవాలయాలలో అభివృద్ధి కార్యక్రమాలతోపాటు నిత్య పూజలకు ఆటంకం లేకుండా జరిగి పోతుండింది. అధికారులు రైతుల పట్టాభూములను సేకరించి వాటికి పరిహారం అందజేసి, ఆలయ భూము లకు ఇంతవరకు ఇవ్వకపోవడంతో ఈ సమస్య ఏర్పడింది. విద్యుత్ ప్రాజెక్టుల సంగతి దేముడెరుగు వున్న దేవుళ్లకు దీపం వెలిగించలేక నైవేద్యం పెట్టలేని దుస్థితి ఏర్పడడం పట్ల గ్రామస్తులు ఆగ్రహిస్తున్నారు. తక్షణం ఆలయ భూములకు నష్టపరిహారం ఇచ్చేంత వరకు ప్రాజెక్టు పనులు చేయరాదని ఖరాఖండిగా చెప్పడంతోపాటు పనులు ఆపివేసే వరకు ఉద్యమిస్తున్నారు.

ధూపదీపాలకు నోచుకోని దుస్థితి

ఉప్పలపాడులో విజృంభించిన అతిసార

అనంతసాగరం మండలం ఉప్పల పాడు గ్రామంలో తిరిగి అతిసార విజృంభించింది. ఇటీవలే గ్రామంలో పందమంది వరకు అతిసార బారినపడి ఇప్పుడిప్పుడే తెప్పరిల్లుతున్న సమ యంలో మరోసారి ఈ వ్యాధి తీవ్రం కావడం ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నది. గ్రామంలో అడుగడు గునా పేడదిబ్బలు, మురుగునీరు చేరి వుండడంతో మళ్లీ పలువురు గ్రామ స్తులు అతిసారవ్యాధికి గురయ్యారు. 70 మంది వరకు రెండు మూడు రోజులకే అతిసార సోకినట్లు డాక్టర్లు నిర్ధారించారు. గ్రామంలో ఈ వ్యాధి సోకడానికి కలుషితనీరే ప్రధాన కారణ మని తెలుస్తోంది. మంచినీటి పథకా నికి సంబంధించిన పంపింగ్ స్కీం, చెరువు ప్రక్కనే వుండడంతో, వర్షాకా లంలో చెరువు నిండి దానిలోని నీళ్లన్ని బావిలోకి వచ్చి నీరు కలుషితం కావ డంతో ఈ పరిస్థితి నెలకొంటున్నదని, డ్రైనేజి వ్యవస్థ అస్తవ్యస్తంగా వున్నా పాలకులుగాని, అధికారులు గాని తగిన చర్యలు చేపట్టకపోవడంతో తరచూ అతిసార బారినపడి ప్రాణాలు మీదకు తెచ్చుకోవాల్సి వస్తున్నదని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా డ్రైనేజి వ్యవస్థను చక్కదిద్ది, నీరు కలుషితం కాకుండా తగిన చర్యలు చేపట్టాలని వారు కోరుకొంటున్నారు.

జన్మదిన శుభాకాంక్షలు



మా ప్రియతమ నాయకుడు

శ్రీ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు

తెలియజేస్తూ వచ్చే సంవత్సరం ఎమ్మెల్యేగా జన్మదినోత్సవము

జరుపుకోవాలని కోరుకొంటూ...

మోడెం కోటారెడ్డి — మోడెం సురేష్‌కుమార్‌రెడ్డి

మోడెం రమేష్‌కుమార్‌రెడ్డి — మోడెం ప్రద్యుమ్నకుమార్‌రెడ్డి

పడుగుపాడు, నెల్లూరు.



భరోసాలేని ఆటో ప్రయాణం

పథకం ప్రకారం దోచుకొంటున్న డ్రైవర్లు

నెల్లూరులో ఆటోలెక్కిన మహిళలు, విద్యార్థినులు, ముసలీముతక క్షేమంగా గమ్యస్థానాలు చేరుతారన్న నమ్మకం లేకుండా పోయింది. వరుసగా జరుగుతున్న విద్రోహ సంఘటనలు ఈ ప్రశ్నను రేకెత్తిస్తున్నాయి. 7వ తేదీ వరికుంటపాడుకు చెందిన తిరుపతయ్య ముత్తుకూరు బస్టాండ్‌లో ఆటో ఎక్కాడు. అపోలో హాస్పిటల్ సెంటర్‌లో దిగాలనుకొన్నాడు. అక్కడ అతని మిత్రుడు లేకపోవడంతో టౌన్‌లోకి తిరిగి తీసుకెళ్లమన్నాడు. ఈ సమయంలో ఆటోలో తిరుపతయ్యతో పాటు ముగ్గురున్నారు. వీరంతా ఆటో డ్రైవర్ మిత్రులే. దించాల్సిన చోట దించకుండా తిరుపతయ్యను కుళ్ల బొడిచి అతని వద్దనున్న 50వేల రూపాయల విలువచేసే బంగారు, నగదు దోచుకొని సుందరయ్యకాలనీ వద్ద చెట్లలో వేసి వెళ్లారు. ఓ కారు డ్రైవర్ అటుగా వెళ్తూ ఈ విషయం 108 అత్యవసర వాహనానికి ఫోన్‌చేసి చెప్పడంతో తిరుపతయ్యను వారు చికిత్స నిమిత్తం పెద్దాసుపత్రిలో చేర్చారు. గతంలో డైకస్‌రోడ్డుకు చెందిన విద్యార్థిని నగరంలోని కళాశాలకు రావాలని ఆటో ఎక్కగా ఇరుగాళమ్మ గుడివైపు తీసుకెళ్లి దోచుకో ప్రయత్నించగా ఆమె

కొరవ 14వ పేజీలో



పౌరసరఫరాల శాఖ నిద్రపోతుందా?

జిల్లాలో ఏమి జరుగుతున్నది? అక్రమంగా ధాన్యంలోడ్లతో లారీలు తమిళనాడుకు తరలివెళ్తుంటే మీరంతా ఏమి చేస్తున్నారు? నిద్రపోతున్నారా? అంటూ పౌరసరఫరాల అధికారులపై ఆ శాఖ కమీషనర్ సంజయ్‌జాజు విరుచుకపడ్డారు. బియ్యం అక్రమ రవాణా తదితర అంశాలపై ఆయన జిల్లా అధికారులతో కూలంకషంగా వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. అధికారుల పనితీరుపై సమావేశం ప్రారంభం నుంచే అసంతృప్తిని, అసహనాన్ని వ్యక్తం చేస్తూ వచ్చిన సంజయ్‌జాజు ఒక దశలో తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. మీకు ఎన్నో సౌకర్యాలు కలుగజేసినా మీ పని తీరు మారడం లేదు. చొరవ చూపడం లేదంటూ మండిపడ్డారు. తడ చెక్‌పోస్టు నుంచి రోజూ లారీలలో బియ్యం యదేచ్ఛగా తమిళనాడుకు తరలిపోతుంటే మీరంతా నిద్రపోతున్నారా అని తీవ్రంగా ప్రశ్నించడంతో అధికారులకు చెమటలు పట్టాయి. పెట్రోలింగ్‌కు మొబైల్ వాహనం వాడుతున్నారా? అని అడిగిన ఆయన పౌరసరఫరాల విభాగం నిద్రావస్థలో వుంటే అక్రమ తరలింపును ఇక ఎవరు అరికడతారని ప్రశ్నించారు. ఇకనైనా విధి నిర్వహణ సక్రమంగా చేయకపోతే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

జిల్లావార్తలు
వాగ్దేవి, నెల్లూరు - 524 001.
ప్రకటనలకు
98489 66163
98489 66165
వ్యాసాలకు
98489 66190

నెల్లూరులో లా అండ్ ఆర్డర్ లేదు!

ఎస్పీ మల్లారెడ్డి దూకుడు

నెల్లూరులో 'లా అండ్ ఆర్డర్' అనేది తనకు కనపడడం లేదని ఎస్పీ మల్లారెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 5వ తేదీ రాత్రి నగర శివార్లలోని ఓ ఇంజనీరింగ్ కాలేజీలో నెలకొన్న ఘర్షణలో ఎలక్ట్రానిక్ మీడియా కెమెరామెన్లపై దాడి జరగడాన్ని జర్నలిస్టుల సంఘ నాయకులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. కాలేజి ప్రాంగణంలో విద్యార్థులు, కాలేజిలో పనిచేసే వ్యక్తులు, విద్యార్థిసంఘాల మధ్య గొడవ క్యాసెట్‌ను చూసి ఎస్పీలో ఆవేశం తన్నుకవచ్చింది. వీరా.... విద్యార్థిసంఘాల నాయకులంటూ బూతులు తిట్టారు. కాలేజిలో చదువుకొనే విద్యార్థులే రౌడీలమాదిరిగా రెచ్చిపోవడమేమిటన్నారు. అసలు నెల్లూరులో లా అండ్ ఆర్డర్ లేదు. ఇటీవల జడ్పీ ఆఫీసు దగ్గర అయ్యవార్లు, పోలీసులతో కలబడ్డారు. ఇది వాళ్లు చేయాల్సిన పనేనా? మీడియా పోలీసులు, ఉపాధ్యాయులను కొట్లతో తన్నే ఫోటోలను ప్రముఖంగా ప్రచురించింది. వాళ్లు మా చొక్కాల గుండీలు లాగేసింది ఒక్కరూ వ్రాయలేదని మీడియాపై ఎస్పీ విరుచుక పడ్డారు. ఈ పరిణామానికి విస్తుపోయిన జర్నలిస్టులు, మీడియా ప్రతినిధులు మారు మాట్లాడకుండా కుర్చీల్లోనుంచి లేవబోగా ఎస్పీ సర్దుకొన్నారు. నెల్లూరులో చిన్న విషయం జరిగినా రోడ్డుపై రాస్తారోకోలు చేస్తున్నారని, కోట్లాది రూపాయలు పెట్టి నిర్మించిన హాస్పిటళ్లు, సంస్థలపై దాడి చేస్తున్నారు. వారికి అనుకూలంగా వార్తలు సబబా అంటూ మీడియాను ప్రశ్నించగా, ఓ విలేకరి పత్రికల్లో వార్తలు వ్రాయడం వరకే తమ పనని హెడ్డింగులు దస్కులలో పెడతారని ఎస్పీకి సుదీర్ఘ వివరణ ఇచ్చారు.



నెల్లూరు నగరంలో ఆరు పోలీసు స్టేషన్లలో పనిచేసే ఎస్‌ఐలలో ఒక్కరైనా చట్టప్రకారం పనిచేస్తున్నారా? చట్టం బాగా తెలిసిన సిఐ వీరాంజనేయరెడ్డి, డిఎస్పీ వీరారెడ్డి చెప్పినట్లు నడుస్తున్నారా? స్టేషన్లలో స్వంత పంచాయతీలు చేస్తూ అధికార పార్టీ నాయకులు చెప్పినట్లు డూడూ బసవన్నలుగా ప్రవర్తిస్తున్న ఎస్‌ఐలను. ఇతర సిబ్బందిని ముందు లా అండ్ ఆర్డర్ ప్రకారం నడిచేట్లచేసి, తర్వాత నగరంలో మిగతా వారు దీన్ని పాటించేలా ఎస్పీ చేస్తే బాగుంటుందేమో!

పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని ధర్నా

అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు బాగా తగ్గిపోయినా ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలు తగినంతమేర తగ్గించకపోవడం అన్యాయమంటూ తెలుగుదేశం, సిపిఎం, సిపిఐ పార్టీలు నెల్లూరు నగరంలో ప్రదర్శన నిర్వహించాయి. ఆత్మకూరు బస్టాండ్ వద్ద మొదలైన ఈ ప్రదర్శన నర్తకి సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహం వరకు సాగింది. దీనిలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి టి.పి.భానురాజు, సిపిఐ జిల్లా కార్యదర్శి పములజుల దశరధరామయ్య, పెద్ద సంఖ్యలో మూడు పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.

షార్ పోటీల్లో విజేతలు

అంతరిక్షవారోత్సవాల సందర్భంగా షార్‌లో నిర్వహించిన జిఎస్‌ఎల్‌వి ప్రతిభా పోటీల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు పాల్గొన్నారు. వైజాగ్‌కు చెందిన రవితేజ, తిరు

కొరవ 14వ పేజీలో

బయటపడ్డ అవినీతి!

చేసేది సీనియర్ అసిస్టెంట్ వుద్యోగమైనా సాంఘిక సంక్షేమ శాఖలో చక్రం తిప్పుతుండిన అవినీతి చక్రవర్తి వెంకటేశ్వర్లును ఎట్టకేలకు ఆ శాఖ వున్నతాధికారులు సస్పెండ్ చేశారు. సాంఘిక సంక్షేమ శాఖలో పనిచేయను వచ్చిన వున్నతాధికారులకు వెంకటేశ్వర్లు చెప్పిందే వేదం. ఈ శాఖ అధికారులకు వార్డన్ల నుంచి రావాల్సిన నెల మామూళ్లు ఆయనే వసూలు చేసేవాడు. దీనిలో కొంత మొత్తాన్ని తన వాటాగా నొక్కేసేవాడు. తొండ ముదిరి ఊసరవెల్లి అయినట్లు

సాంఘిక సంక్షేమ శాఖలో సీనియర్ అసిస్టెంట్ స్వాహా 10లక్షలే.

ఈ సీనియర్ అసిస్టెంట్ కాంట్రాక్టర్ అవతారమెత్తాడు. సాంఘిక సంక్షేమ శాఖలో ఏమైనా పనులు అవసరమైతే ఇతనే నిర్వహించి లాభాలు గడించేవాడు. ఇతని వ్యవహార సరళిపై ఇప్పటికే లెక్కలేనన్ని ఆరోపణలు వున్నతాధికార్ల దృష్టికి వెళ్లినా ఇన్నాళ్లు మౌనం వహించారు. ఇటీవల అనుమానంతో ప్రాథమిక విచారణ జరిపించడంతో పది లక్షల మేర తాను పనిచేసే శాఖలో స్వాహా చేసినట్లు బయటపడడంతో సస్పెన్షన్ ఉత్తర్వులిచ్చారు. వీటిని ఆపుకోను వెంకటేశ్వర్లు జిల్లా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి,

కొరవ 14వ పేజీలో

జాతీయంగా గుబ్బ పీట్టిన నెల్లూరు



సాఫ్ట్‌బాల్ పోటీల ప్రారంభోత్సవం సందర్భంగా మార్చ్‌ఫాస్ట్ చేస్తున్న క్రీడాకారిణులు.

ఎన్నో జాతీయ క్రీడలకు వేదికైన చక్కని ఆతిథ్యానికి చిరునామాగా పేరు తెచ్చుకొన్న నెల్లూరుకు నగరంలో జరిగిన సాఫ్ట్‌బాల్ పోటీలు చెడ్డపేరు తెచ్చిపెట్టాయి. 54వ జాతీయ స్కూల్ గేమ్స్ సాఫ్ట్‌బాల్ పోటీలు డిసెంబర్ 5 నుంచి 9వ తేది వరకు ఎసి సుబ్బారెడ్డి స్టేడియంలో జరిగాయి. వివిధ రాష్ట్రాల నుంచి 12 టీములు ఈ పోటీల్లో పాల్గొనగా పోటీలను నిర్వహిస్తున్న నిర్వాహకుల సమన్వయలోపం వల్ల పలువురు క్రీడాకారులు అగచాట్లుబడ్డారు. ఆంధ్ర, పంజాబ్ రాష్ట్రాలకు చెందిన క్రీడాకారుల పరిస్థితి దయనీయం. తాలిరోజే ఆంధ్ర జట్టులోని క్రీడాకారుల సెల్ ఫోన్లు, నగదు దొంగతనానికి గురైంది. ఈ విషయాన్ని నిర్వాహకులకు చెప్పినా వారు తగిన చర్యలు చేపట్టకపోవడంతో పంజాబ్ ఆటగాళ్ల పరిస్థితి మరీ దారుణం. వారికి పొదలకూరు రోడ్డులో గల హైస్కూల్‌లో వసతి కల్పించారు. వీళ్లు స్టేడియంకు వచ్చిన సందర్భంలో దొంగలు చొరబడి గదిలోని క్రీడాకారుల వస్తువులు, ట్రాక్ సూట్‌లు, నగదుతోపాటు అన్నింటిని తస్కరించడంతో

సాఫ్ట్‌బాల్ పోటీల నిర్వహణలో లోటుపాట్లు

జేబులో చిల్లిగవ్వలేక, దాహం వేస్తుంటే వాటర్ ప్యాకెట్ కొనేందుకు దమ్ములులేక బేల చూపులతో క్రీడాకారులు వుండిన స్థితి చూసే వారికి బాధ కల్గించింది. ఆంధ్ర అంటే అందులోను నెల్లూరంటే ఎంతో గొప్పగా అనుకొన్నామని ఇంత

కొరవ 14వ పేజీలో

సిటీబస్సుల సిబ్బంది వెకిలిచేష్టలు



సిటీబస్సుల్లో పనిచేసే కండక్టర్ల వ్యవహారశైలి మితిమించుతుండడంతో నగరంలోని మహిళా ప్రయాణీకులు హడలి పోతున్నారు. వీరి బూతు మాటలు, చేసే వెకిలి చేష్టలు ప్రయాణీకులను ముఖ్యంగా యువతులకు కంపరం పుట్టిస్తున్నాయి. అలవోకగా బూతులను మాట్లాడే సిటీబస్సు సిబ్బంది దెబ్బకు బస్సులలో ఎక్కాలంటేనే ఆడవాళ్లు భయపడుతున్నారంటే వీరెంత విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. ఎన్‌జిఓ కాలనీ మీదుగా వెళ్లే బస్సులు, కొత్తూరు - అంబాపురం, బుజబుజనెల్లూరు రూట్లలో తిరుగాడే బస్సులలో ఈ వికృత చేష్టలు ఎక్కువగా వుంటున్నట్లు మహిళా ప్రయాణీకులు వాపోతున్నారు. చిల్లర ఇవ్వాల్సి వుండి అడిగితే ఎగ్గొట్టడమే కాక, అదేమని ప్రశ్నిస్తే ద్వందార్థపు మాటలతో వెకిలిగా మాట్లాడటం, రేపు ఇదే టైమ్‌కు వస్తావు కదా అప్పుడు తీసుకోమంటారు. మరుసటి రోజు వేరే కండక్టర్ వుంటాడు., అతను నిన్న ఇచ్చిన అతని వద్దే చిల్లర తీసుకోమని చెప్పడం, గట్టిగా నిలదీస్తే పోవమ్మా మీ చిల్లరతో మేమేమీ మిద్దెలు కట్టం అంటూ మనసు గాయపడేలా మాట్లాడుతున్నారని మహిళలు కన్నీళ్ల పర్యంతం అవుతున్నారు. దీనికితోడు పెద్ద శబ్దంతో పాటలు పెట్టి వుండే బస్సు సిబ్బంది సౌండ్ తగ్గించండి మేము బస్సు ఆప

తొరవ 14వ పేజీలో

మహిళా ప్రయాణీకుల పట్ల అమిర్యాదగా వ్యవహరిస్తున్నారు

ఓటర్ల జాబితాలన్నీ తప్పుల తడికలే!

చాలా కలక్టరు, ఎస్పీల పేర్లు కూడా వున్నాయి.


నెల్లూరులో ఓటర్ల జాబితా తయారీకి, సవరణకు ఒక పద్ధతిపాడు పాటించక పోవడం వల్ల చివరి సవరణ సమయంలోనూ పలు లోటుపాట్లు కనవడుతున్నాయి. ఈ లోటుపాట్ల మూలంగా అర్హులు ఓటు హక్కు కోల్పోతున్నారు. డిశంబర్ 3వ తేదీ ప్రచురించిన జాబితాలోనూ క్రమపద్ధతిలో ఓటర్ల పేర్లు లేవు. ఇంటి నెంబర్లు, వార్డుల ప్రాతిపదికన జాబితాలో పేర్లు లేవు. తాజా జాబితాలో ఎవరైనా తన పేరు వున్నది లేనిది తెలుసుకోవాలంటే ఒకటిన్నర గంటపాటు రెండువేల ఓటర్లున్న రెండు జాబితాలను జాగ్రత్తగా పరిశీలించాలి. ఏమాత్రం ఏమరుపాటుగా వ్యవహరించినా పేరు కనపడదు. ఈ లెక్కన ఎందరు తమ ఓటు వుందో లేదో తెలుసుకోగలరు? గతంలో ఎన్నికల కమీషన్ ఫోటోలతో సహా జారీచేసిన కార్డులు, ఈ మధ్య జారీచేసిన రేషన్ కార్డుల డోరు నెంబర్లు దేనికి కొరగాకుండా పోయాయి. బ్రహ్మాండంగా ఓటర్ల జాబితా వుందని డిఆర్వో జయరామయ్య ప్రకటించారు. కానీ నెల్లూరు సెయింట్ జోసఫ్ స్కూల్‌లో ప్రదర్శిస్తున్న నగర నియోజకవర్గానికి సంబంధించిన 101, 102, 103, 104 పోలింగ్ కేంద్రాల ఓటర్ల జాబితాలో పెద్ద లోపాలే కనపడుతున్నాయి. 101 బూత్ నెంబరు పోలింగ్ కేంద్రం జాబితాలో ప్రస్తుత కలెక్టర్ రాంగోపాల్ పేరుతోపాటు చిత్తూరు జిల్లాకు బదలీ అయిన రవిచంద్ర గారి పేరుంది. పాత ఎస్పీ లక్ష్మీరెడ్డి ఓటు ఈ కేంద్రంలో ప్రదర్శిస్తున్న ఓటర్ల జాబితాలో వుంది. పాత కలెక్టర్ సతీమణి పద్మావతి రవిచంద్ర పేరు 103 పోలింగ్ కేంద్రంలో వుంది. ఫోటోలు లేకపోవడం వల్ల జాగ్రత్తగా చూస్తేనేగానీ ఈ పేర్లు తెలుసుకోలేని స్థితి. ఏడాదిగా ఎస్పీగా పనిచేస్తున్న మల్లారెడ్డి పేరు వుందో లేదో ఆయన జాబితా చూసుకోక తప్పదు. జాబితాలో పేర్లులేని వారు మళ్లీ దరఖాస్తు చేసుకోను ఫారం నెం.6లు ఓటర్ల జాబితాల ప్రదర్శన కేంద్రంలో 8వ తేదీ వరకు ఇవ్వడం లేదు. వీటిని ఎప్పుడిస్తారో? ఈ దరఖాస్తులు పేర్నొనక పోవడం వల్ల తిరస్కరించాల్సి వస్తుంది. నోటిఫికేషన్‌లో మొత్తం జిల్లాలో 1,479 ఖాళీలున్నట్లు చూపారు. ఇంటర్నెట్‌లో మాత్రం 1262 ఖాళీలున్నట్లుంది. ఈ రెండింటిలో దాదాపు 262 ఖాళీలు తేడా కనిపిస్తుంది. పై రెండింటిలో దేనిని నమ్మాలో అర్థంకాని పరిస్థితి ఏర్పడింది.

డిఎస్సీ నోటిఫికేషన్‌లో రిజర్వేషన్, కేటగిరిలకు సంబంధించిన పూర్తి వివరాలు లేవు. అదేవిధంగా సబ్జెక్టుల

తొరవ 14వ పేజీలో


డిఎస్సీ నోటిఫికేషన్‌లో అయోమయం

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన డిఎస్సీ-08 నోటిఫికేషన్ విరుద్ధంగా అభ్యర్థులను అయోమయానికి గురిచేసింది. ఇందులో పూర్తి వివరాలు



AHU0000042
రాం గోపాల్ కొల్లి
దాలి నాయుడు కొల్లి
24-1-1207
47 లింగము పు

కొత్త కలెక్టర్‌కు ఓటిచ్చారు.



1373
ఓటరు పేరు పద్మావతి రవిచంద్ర
భర్త పేరు ముద్దాడ రవిచంద్ర
ఇంటి నెంబరు JCB-1
వయస్సు 32 లింగము స్త్రీ

పాత కలెక్టర్ సతీమణి ఓటు ఎందుకు తొలగించలేదు.

యూనివర్శిటీ స్థాయి

క్రికెట్ పోటీల్లో గందరగోళం



ఒకవైపు ఎసిస్టేడియంలో జరిగిన జాతీయ సాఫ్ట్‌బాల్ క్రీడల్లో సమన్వయం కొరవడి ఆటగాళ్లు అవస్థలు పడిన విషయం తెలిసిందే. మరోవైపు విఆర్ కాలేజి ఆధ్వర్యంలో జరిగిన ఎస్వీయూనివర్సిటీ అంతర్ కళాశాలల క్రికెట్ పోటీలలోనూ నిర్వాహకుల వ్యవహారశైలితో పోటీలలో పాల్గొన్న విద్యార్థులు ఆగ్రహించారు. ఆనం వెంకటరెడ్డి మెమోరియల్ రోలింగ్ కప్ క్రికెట్ పోటీలలో ముందు చెప్పినట్లు కాకుండా తమకు ఇష్టమైన, నచ్చిన క్రీడా జట్లను గెలిపించాలన్న లక్ష్యంతో నియమనిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని నగరంలోని జగన్స్ కళాశాల క్రీడాకారులు ఆరోపించారు. కృష్ణ చైతన్య కళాశాల జట్టుతో తలపడుతున్న తరుణంలో సడెన్‌డెత్ ప్రకటించడం వల్ల తాము ఓటమి పాలు కావాల్సి వచ్చిందని ఆగ్రహించిన జగన్స్ కాలేజి జట్టు మైదానంలో బైఠాయించి ధర్నాకు దిగారు. దీనిపై వైస్‌ఛాన్సలర్ విశ్వేశ్వరరావుకు తమ గోడు విన్నించారు. విఆర్ కళాశాల పిడి రవీంద్రబాబు మాత్రం తాము నియమనిబంధనల ప్రకారమే వ్యవహరించాం తప్ప కావాలని చేసింది ఏదీలేదని అంటున్నారు. మొత్తం మీద క్రీడాపోటీలలోనూ ప్రైవేట్ విద్యాసంస్థలు తమ పట్టు నిలుపుకొనేందుకు తాపత్రయపడడం క్రీడా స్ఫూర్తిని దెబ్బతీస్తున్నది.



ఏ దేశమేగినా ఎంతెత్తు కెదిగినా
జన్మభూమిని, 'జమీన్‌రైతు'ను
మరవక పోవడం
నెల్లూరీయుల సాంప్రదాయం

పాఠకులకు ప్రత్యేక కానుక

డెబ్భయ్ తొమ్మిదేళ్లుగా 'జమీన్‌రైతు'ను తమ అభిమాన పత్రికగా
ఆదరిస్తున్న పాఠకులకు ఈ కొత్త సంవత్సరంలో ప్రత్యేక కానుకగా
"సెల్లో" హాట్ పాట్ అందిస్తున్నాము.
1-12-2008 నుండి 31-3-2009 కాలంలో
చందా చెల్లించిన వారందరికీ ఈ కానుక అందుతుంది!

సంవత్సర చందా రూ.200/- జీవిత చందా రూ.1000/-

చందా చెల్లించిన వెంటనే రశీదుతో పాటు కానుక అడిగి తీసుకోండి. ఇతర ప్రాంతాల నుంచి ఎం.ఓ. లేదా డి.డి. (చెక్కులు స్వీకరించబడవు) ద్వారా చందా పంపేవారు స్కీమ్ కాలపరిమితి ముగిసేలోగా మా కార్యాలయానికి వచ్చి కానుక స్వీకరించాలి. కానుకను పోస్టులో పంపడం సాధ్యం కాదు.

జిమ్మిక్కు

వెంకటరమణ హోటల్ మిద్దెపైన, పొగతోట, నెల్లూరు - 524 001. ఫోన్: 0861-2327354

సాహసోపేత వార్తా చిత్రిక - జమీన్‌రైతు వారపత్రిక

వారఫలాలు

తేది 13-12-2008 నుంచి 19-12-2008 వరకు వృశ్చిక, ధనస్సుల్లో రవి; ధనస్సులో బుధుడు; మకరంలో గురు, శుక్ర, రాహువులు; వృశ్చికంలో కుజుడు; సింహంలో శని; కర్కాటకంలో కేతువు; మిథున, కర్క, సింహాల్లో చంద్రుడు సంచరిస్తారు.

పంచాంగం

15వ తేది పొట్టి శ్రీరాములు వర్ధంతి.
18వ ఎన్టీరామారావు వర్ధంతి.
17వ తేది కన్యాలగ్నంలో రా.12.00. గం.ల నుండి 2.00.గం.ల వరకు శుభముహూర్తమున్నది.

డిసెంబరు తిథులు
మార్గశిర బహుళ

13	శని	పాడ్యమి	రా.6.12 గం.ల.వ
14	ఆది	విదియ	మ.2.31 గం.ల.వ
15	సోమ	తదియ	ఉ.11.12 గం.ల.వ
16	మంగళ	చవితి	ఉ.8.24 గం.ల.వ
		పంచమి	తె.6.13 గం.ల.వ
17	బుధ	షష్ఠి	తె.4.44 గం.ల.వ
18	గురు	సప్తమి	తె.4.01 గం.ల.వ
19	శుక్ర	అష్టమి	తె.4.03 గం.ల.వ

పి.ఎం.గోపాలాచారి,
16/1020, పొగతోట, నెల్లూరు - 1.
E-mail:maripmgg@yahoo.com



మేషం
(అశ్విని, భరణి, కృత్తిక 1 పాదం)

తొందరపాటు నిర్ణయాల వల్ల ఇబ్బందులనెదుర్కొంటారు. లావాదేవీల విషయాల్లో జాగ్రత్త. కుటుంబసభ్యులతో సర్దుబాటు స్వభావం పెంచుకోవాలి. సంతానం అభిరుచులకు ప్రాధాన్యం ఇస్తారు. ఆరోగ్య విషయంలో జాగ్రత్త. అలర్జీ, పొత్తి కడుపునకు సంబంధించి ఇబ్బందులుండవచ్చు. ఖర్చుల విషయంలో అదుపు అవసరం. రాజకీయులకు నూతనోత్తేజం అబ్బుతుంది. వ్యాపారులకు రాబడిలో ఇబ్బంది సూచితం. పనివారితో జాగ్రత్త.



వృషభం
(కృత్తిక 2,3,4 పా., రోహిణి, మృగశిర 1,2 పా.)

ధనాదాయ విషయంలో లోటుండదు. అప్పులు తీర్చడం జరుగుతుంది. కుటుంబంలో సుఖసంతోషాలు తాండవిస్తాయి. సంతానం బాధ్యతలనెరిగి ప్రవర్తిస్తుంది. సోదరులమూలంగా లాభావకాశాలు. దుష్టులకు దూరంగా వుంటారు. నూతన ప్రయత్నాలు సఫలమవుతాయి. వ్యాపారులకు చక్కని కాలం. పోటీల నెదుర్కొంటారు. ఉద్యోగులు పనుల నిర్వహణలో తలమునకలవుతారు. గృహిణులకు సుఖకరమైన కాలం.



మిథునం
(మృగశిర 3,4 పా., ఆర్ద్ర పునర్వసు 1,2,3 పా.)

మాతృసంబంధీకుల తోడ్పాటు, సాయం చక్కగా అందుతుంది. మానసిక ఆందోళన తగ్గుతుంది. కళత్ర సంబంధాలు చక్కగా వుంటుంది. ఆగిపోయిన పనులు ధృడనిశ్చయంతో పూర్తి చేస్తారు. సంతానం పురోగతికి ఊతమిస్తారు. ఆకస్మిక ప్రయాణావకాశాలు. విదేశీయుల సాయమందుతుంది. వ్యాపారులు నూతన పథకాలు ప్రవేశపెడతారు. పనివారి తోడ్పాటు చక్కగా వుంటుంది. ఉద్యోగులకు పనిభారం తగ్గుతుంది.



కర్కాటకం
(పునర్వసు 4 పాదం, పుష్యమి, ఆశ్లేషలు)

కుటుంబంలో సుఖసంతోషాలు నెలకొంటాయి. ఆరోగ్య విషయంలో ఊరట వుంటుంది. మానసిక ఆందోళనలు తొలగుతాయి. భార్యాభర్తల నడుమ అభిప్రాయభేధాలు తొలగుతాయి. పిల్లల మూర్ఖత కష్టాన్ని కల్గిస్తుంది. కన్నెపిల్లలకు మేలైన కాలం. ప్రభుత్వ పనులు సాఫీగా సాగుతాయి. కళాకారులకు, వృత్తిపరులకు మేలైనకాలం. వ్యాపారులకు ఇప్పటివరకు వున్న ఇబ్బందులు తొలగుతాయి.



సింహం
(మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం)

ఆగిన పనుల్ని దృఢనిశ్చయంతో పూర్తి చేస్తారు. కుటుంబ సభ్యులతో సర్దుబాటు చేసుకుంటూ వెళ్లాలి. సంతానం అవసరాలు తీరుస్తారు. నూతన ప్రయత్నాలు ఫలవంతమవుతాయి. రాజకీయులు ఎట్టిపరిస్థితుల్లో ఇతరుల్ని విమర్శించకుండడం మంచిది. కన్నెపిల్లలు జాగ్రత్తగా నడుచుకోవాలి. వ్యాపారులకు మంచి లాభావకాశాలు. పనివారితో జాగ్రత్త. ఉద్యోగులకు పనిభారం ఎక్కువ. కళాకారులకు అవకాశాలు తక్కువ.



కన్య
(ఉత్తర 2,3,4 పా., హస్త, చిత్త 1,2 పా.)

ధనాదాయం అన్ని మార్గాలగుండా లభిస్తుంది. దృఢచిత్తం అబ్బుతుంది. స్థిరనిర్ణయాలు తీసుకొంటారు. సోదరులసాయం అందుతుంది. ఖర్చులు అదుపు తప్పుతాయి. పుణ్యక్షేత్రాలు దర్శిస్తారు. ఇరుగుపొరుగు వారు సాయమందిస్తారు. వ్యాపారం సాఫీగా సాగుతుంది. ఉద్యోగులకు పైవారితో ఉంటూవచ్చిన అభిప్రాయబేధాలు తొలగి నిశ్చింత ఏర్పడవచ్చు. కళాకారులకు నూతన అవకాశాలు బాగా లభిస్తాయి.



తుల
(చిత్త 3,4పా., స్వాతి, విశాఖ 1,2,3 పా.)

కుటుంబసభ్యులు, బంధుమిత్రుల సాయం బాగా లభిస్తుంది. ప్రేమాదరాలు చూపేవారు అధికంగా వుంటారు. కళత్ర సంబంధాలు చక్కగా వుంటాయి. మాతృసంబంధీకుల శుభకార్యాల్లో పాల్గొంటారు. సోదరులు తోడ్పడుతారు. ధైర్యంగా అన్ని పనుల్లో పాల్గొంటారు. సమాజంలో గౌరవప్రతిష్టలు పెరుగుతాయి. కన్నెపిల్లలకు అనారోగ్య సూచన. వ్యాపారులు ప్రోత్సాహకరంగా కనిపిస్తారు. వృత్తిపరులకు మేలు.



వృశ్చికం
(విశాఖ 4పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

కుటుంబసభ్యుల నడుమ సుఖసంతోషాలు తాండవిస్తాయి. వస్త్రాభరణాలు కొంటారు. ఎదురుచూసిన సహాయ సహకారాలు లభిస్తాయి. భార్యాభర్తల నడుమ పరస్పర అవగాహన, ప్రేమానురాగాలు అధికమవుతాయి. సంతానమూలంగా ఆనందావకాశాలు. తలనొప్పి, కంటి సంబంధిత వ్యాధులు బాధిస్తాయి. మానసిక ఆందోళనలు పెంచుకోవద్దు. ఇల్లు, స్థలం కొనే యోచనలు ఫలిస్తాయి. వ్యాపారులకు మేలైన కాలం.



ధనుస్సు
(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1పాదం)

కళత్ర సంబంధాలు చక్కగా వుంటాయి. కుటుంబసభ్యుల నడుమ మీ మాట చెల్లుబడి అవుతుంది. సంతాన సంబంధిత చికాకులు తొలగుతాయి. నూతన ఉత్సాహపూరిత ఆలోచనలు మదిలోకి వస్తాయి. కీర్తిప్రతిష్టలు పెరుగుతాయి. సోదరులతో కలసి కొన్ని ముఖ్యమైన పనులు నిర్వహిస్తారు. కన్నెపిల్లలు ఆరోగ్య విషయంలో కొంతమార్పు వుంటుంది. భక్తిశ్రద్ధలతో దైవకార్యాల్లో పాల్గొంటారు.



మకరం
(ఉత్తరాషాఢ, 2,3,4 పా., శ్రవణం, ధనిష్ఠ 1,2 పా.)

ఆరోగ్య విషయంలో అతిజాగ్రత్త అవసరం. కుటుంబసభ్యులతో అనవసరపు వాగ్వివాదాలకు దిగవద్దు. చిన్న విషయాల్ని పెద్దవి చేసుకోవద్దు. సంతానంతో గొడవలు సర్దుబాటు అవుతాయి. ధనాదాయం చక్కగా వుంటుంది. ఆస్తిలావాదేవీల్లో తొందరపాటు నిర్ణయాలు వద్దు. వ్యాపారంలో పోటీలు తగ్గుతాయి. సహోద్యోగుల నుండి మేలు. కళాకారులకు మేలైన వారం. వృత్తిపరులకు ఆదాయం బాగా వుంటుంది.



కుంభం
(ధనిష్ఠ 3,4 పా., శతభిష, పూర్వాభాద్ర 1,2,3 పా.)

కళత్ర సంబంధాలు చక్కగా ఉండవు. భిన్నాభిప్రాయ ప్రకటనలతో సతమతమవుతారు. వృధాఖర్చులు అధికం. అదుపులో వుంచుకోవాలి. ఇతరుల విషయాల్లో తలదూర్చవద్దు. నిదానంగా ఆగిపోయిన పనుల్ని పూర్తిచేస్తారు. విందులు వినోదాల్లో పాల్గొంటారు. సమాజంలో గౌరవమర్యాదలు పెరుగుతాయి. బంధువులకు ధనాదాయమందిస్తారు. రాజకీయులకు మేలైనకాలం. ముందంజ వేస్తారు. వృత్తిపరులు, కళాకారులకు లాభకరమైనకాలం.



మీనం
(పూర్వాభాద్ర 4 పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

ధనాదాయం బాగా వుంటుంది. కుటుంబంలో పరస్పర అవగాహన పెరిగి కలతలు తొలగి ప్రశాంత వాతావరణం చోటు చేసుకొంటుంది. అయినా కోపావేశాలు చోటుచేసుకొంటాయి. వృధా ఖర్చులకు అవకాశం కలదు. సోదరులు శ్రమను కల్గిస్తారు. నూతనోద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రభుత్వ పనులు చక్కబడతాయి. వ్యాపారులు నూతన పెట్టుబడులకు ప్రయత్నించవచ్చు. ఉద్యోగులకు మంచి కాలం. గృహిణులకు కొద్దిగా కలత.

వాయువ్యం బ్లాకు పీరుషుల అనారోగ్యం వేటు!

ఆలూరు ఉషాకిరణ్ కర్నూలు

* ఉత్తరం, పశ్చిమ రోడ్లున్నాయి. వారి ఆరోగ్యము, మానసికస్థితి బాగో లేవు.

వాయువ్యం బ్లాకులో పశ్చిమం చాలా శక్తివంతమైనది. పశ్చిమ నైరుతి, ఉత్తర వాయువ్యం కేంద్ర బిందువుతో కలిసి మానసిక ఒత్తిడులు సృష్టిస్తుంది. పశ్చిమ వాయువ్యం ఎంత శక్తివంతమైనా, పశ్చిమ నైరుతి ప్రభావం పురుషుల ఆరోగ్యాన్ని నిర్వీర్యం చేస్తుంది.

పగడాల కాంతమ్మ నెల్లూరు

* మాది పశ్చిమ యిల్లు. అయిదేళ్ల సమస్యలు లేవు. ఈ మధ్యే వారికి పెరాలసిస్ సోకింది.

ప్లాను, ఫ్యూఫోటో పరిశీలించా! జాతకం ప్రకారం ఆయనకు గురుదశ ముగిసి 'రాహుస్థితి' శత్రుస్థానమయింది. అందువల్ల నైరుతి సెప్టిక్ ట్యాంకు' దోషం ప్రారంభమైంది. వెంటనే దాన్ని నిర్మూలించండి.

అరకోణం దీపక్‌శ్యామ్ చెన్నై

* మా యింటికి పశ్చిమం, ఉత్తరాల మధ్య వీధి వస్తున్నది. 30 అడుగుల రోడ్డులో పది అడుగులు తగులుతున్నది.

పశ్చిమ వాయువ్యం వీధి దూపు ఇంటికి తగులుతోంది. దూపు ఉచ్ఛం వాస్తులో దాన్ని 'శోయోగుణం' అంటారు. అంటే మందిదనే అర్థం.

ఇరివెంట వైదేహి కర్నూలు

* వాడి వయసు 12. వారికి కూడా తిరుగు సమాధానం చెబుతున్నాడు. ప్లాను, జాతకం పంపిస్తున్నాను.

తూర్పు ఈశాన్యం బాత్‌రూం, తూర్పు గోడపై రేకుల షెడ్డు తీసివేయండి. ఇవి యజమాని, మగపిల్లలపై ప్రభావం చూపిస్తాయి. గోమేధికం 1-5 కారెట్ కుడి చిటికెన వ్రేలికి ధరింపజేయండి. మార్పు కనిపిస్తుంది.

వాస్తు సందేహాలు-సమాధానాలు
ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి
ఫోన్ : 2322345
సెల్: 94901 25878
4వ వీధి, గాయత్రినగర్
ఎ.కె.నగర్ పోస్టు, నెల్లూరు - 4.

పి.దీపాకిరణ్‌రెడ్డి హైదరాబాద్

* ఇల్లంతా 'చిడిముడి'. ఆయన మాత్ సహకరించడం లేదు. ప్లాను పంపిస్తున్నాను.

పశ్చిమ వాయువ్యం సెప్టిక్ ట్యాంకు తీసివేసి, తూర్పు వైపు 'ఉచ్ఛం'లో నిర్మించండి. అతనికి 'పీలం' మధ్యమ 2.5 కారెట్ ధరింప జేయండి.

పి.సుశీలానాయుడు చిత్తూరు

* అమ్మాయి కాపురం నిలిచేలా లేదు. వాళ్ల యిల్లు మనం సరిచేయలేము కదా? ఏమిటి మార్గం?

'రాజరాజేశ్వరి వ్రతపూజ' 40 రోజులు నిష్టగా చేసి, 'అనాజిత శక్తి యంత్రం' దేవుడి గదిలో పెట్టించండి. పరిస్థితులు చక్కబడతాయి.

మైదుగోళం లీలావతి అనంతపురం

* 'యంత్రం' ప్రతిష్టించినా ఫలితాలు దక్కలేదు. ప్లాను కూడా పంపిస్తున్నాను.

తూర్పు మెట్లు ఈశాన్యంలో తొలగించి, ఆగ్నేయంలో నిర్మించండి. 'యంత్రం' ఇంటి బయట, ద్వారానికి తగిలించకూడదు. యంత్ర స్థానం దేవుడి గదిలోనే! అంగట్లో యంత్రాలు ఎలా ఫలితాలనిస్తాయనుకున్నారు?!

వర్లాకిమిడి రవితేజ శ్రీకాకుళం

* నాన్న, అమ్మ వరండాలో, మేము నైరుతి గదిలో నిద్రిస్తున్నాము. భార్యకు ఆరోగ్యం బాగాలేదు.

యజమానులైన వారికి నైరుతి గది, మీకు వాయువ్యం గది ఆరోగ్యాన్నిస్తాయి. తల్లిదండ్రుల పడక వరండాలో ఎలా ఏర్పాటు చేస్తారు మీరు?

జి.సురేంద్ర తడ

* ఇంటి ప్రహరీకి బయట సెప్టిక్ ట్యాంకు నిర్మాణం చేయవచ్చా?

ఆవిధంగా చేయకూడదు. ఇంటి యజమానికి అనారోగ్యం. ఆర్థిక దుర్భిక్షం.

కవిత

"అంతర్మధనం"

వలసలు - పెరిగిపోతున్నాయి
తాత్కాలిక - ఉపశమనం కోసం
ఆదాయం కోసం - లేక వేరే యితర
ప్రయోజనాలకోసం - నమ్ముకున్న పార్టీని
నట్టేట ముంచి - వలస పక్షుల్లా
వేరే పార్టీల్లో - చేరడం - రాజకీయుల్లో
ఈనాడు - రివాజైపోయింది
కొందరు తాయిలాలు - ఎరజూపి
పార్టీలోకి లాగేస్తుంటే - మరికొందరు
ఆకర్షణతోటి - లాగేస్తున్నారు
అవసరం అనుకుంటే - పాలిచ్చి పెంచిన
తల్లినయినా - తాకట్టుపెట్టే - బడాచోరులు
నీతి, ధర్మం, న్యాయం విస్మరించి, పాలిచ్చిన
తల్లి పొదుగునే కోసి - వ్యాపారం చేసే
దగాకోరులు - దుర్మార్గులు - రాజకీయాల్లో
ఉన్నారంటే - ఏమాత్రం అతిశయోక్తికాదు
ఈ జబ్బు యిటీవల సినీ సితారలకు కూడా
సోకింది అంటే ప్రలోభాలతో
కమ్యూనిజాన్ని, సోషలిజాన్ని, ప్రజారాజ్యాన్ని
తెలుగుదేశాన్ని, సువిశాలాంధ్రప్రదేశ్‌ను
అధఃపాతాళానికి అణగార్చడానికి
ఏ పార్టీ అయినా - ఒకటే - అన్న భావన
మాతృభక్తి - దేశాభిమానం - అణువణువున
అంతర్మధనం చేస్తున్న ప్రతిపౌరుడి
ఆత్మఘోషలో - ప్రతిధ్వనిస్తూనే వుంటుంది.

-బి.కృష్ణమాచారి, M.A., నెల్లూరు.

కార్పొరేషన్ ప్రతిపక్ష నాయకురాలి వార్డులోనూ సమస్యలే!

మునిసిపాలిటీ కార్పొరేషన్‌గా ఎదిగాక నెల్లూరు నగరం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశించిన ప్రజలకు చివరకు నిరాశే మిగిలింది. కార్పొరేషన్‌గా అవతరించిన తర్వాత ఎన్నికలు జరిగి మూడు సంవత్సరాలు గడిచిపోయాయి. అయినా కూడా కార్పొరేటర్లు వారి డివిజన్‌లలో అభివృద్ధి పనులు ఆశించిన మేర చేపట్టలేకపోయారు. మునిసిపల్ కార్పొరేషన్ పాలకవర్గంలో ఏర్పడిన విబేధాలు కూడా నగర ప్రజల పాలిట శాపంగా పరిణమించాయి. విబేధాలకు తోడు కార్పొరేషన్ అధికారులు సక్రమంగా విధులు నిర్వహించడం లేదు.


డివిజన్‌లలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఏమిటి? త్రాగునీరు ప్రతిరోజు సరఫరా అవుతుందా? లేదా? డ్రైనేజి కాల్వల్లో పూడిక తీస్తున్నారా? లేదా? వీధిలైట్లు రాత్రి సమయంలో సరిగ్గా వెలుగుతున్నాయా? అని పర్యవేక్షించేవారు కరువయ్యారు. ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడుతున్నా మనకెందుకులే అన్న ఉదాసీన వైఖరితో కార్పొరేషన్ సిబ్బంది వ్యవహరిస్తున్నారు. నగరంలోని 15వ డివిజన్‌లో రోడ్లు చాలా అధ్వాన్నంగా తయారైవున్నాయి. కొద్దిపాటి వర్షం కురిసినా రోడ్లు నడిచేందుకు వీలుకాని విధంగా కనిపిస్తుంటాయి.

తెలుగుదేశం పార్టీకి చెందిన తాళ్లపాక అనురాధ ఈ డివిజన్ నుంచి కార్పొరేటర్‌గా ఎన్నికైనారు. ఈ డివిజన్ పరిధిలో హరనాథపురం కొంతభాగం, చింతారెడ్డిపాళెం వెళ్లే రోడ్డు, ఆదిత్య నగర్ కొంత భాగం వస్తాయి. చింతారెడ్డిపాళెం వెళ్లే రోడ్డు ప్రక్కన పలువురు పూరిగుడిసెలు వేసుకొని నివశిస్తున్నారు. వీరందరూ ఇళ్ల స్థలాలు వేరే ప్రాంతంలో కేటాయించాలని అనేకమార్లు కార్పొరేటర్, రెవిన్యూ అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకున్న దిక్కులేరని వాపోయారు. ఈ రోడ్డు మీద నిత్యం వాహనాలు తిరుగుతుంటాయి. వీటి కారణంగా వచ్చే దుమ్ము, ధూళి ఇళ్లలోకి చేరుతుంది.

వర్షాలు కురిసిన సమయంలో కాల్వలో చేరిన నీరు ఇళ్లలోకి ప్రవేశిస్తుంటుందని చెప్పారు. ఈ రోడ్డుప్రక్కన దాదాపు 50 కుటుంబాల వారు నివశిస్తున్నారు. వీరందరు కూడా ఇక్కడ చాలా దుర్భరమైన జీవితం గడుపుతున్నారు. ఈ దారిన వెళ్లే వాహనాలు ఎక్కడ అదుపు తప్పి ఇళ్లలోకి దొడ్డుకు వస్తాయోనని బిక్కు బిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. ఈ క్రమంలో ఇక్కడ ప్రజలు వెల్లడించిన అభిప్రాయాలను దిగువనిస్తున్నాం.



ఈ రోడ్డు ఎంత సుందరముదనప్పమో.



ఇందిరమ్మ ఇళ్లకు వీళ్లు అర్హులు కారా?

ఇళ్ల స్థలాలు కేటాయించాలి

రోడ్డుకు, కాల్వకు మధ్యలో ఎన్నో ఏళ్ల నుంచి గుడిసెలు వేసుకొని జీవిస్తున్నాం. ఇతర డివిజన్‌లలో ఇళ్లు లేని వారికి స్థలాలు కేటాయించారు. మాకు మాత్రం ఎక్కడా స్థలాలు ఇవ్వలేదు. కొద్దిపాటి వర్షం వచ్చినా కూడా



కాల్వల్లోని నీరు ఇళ్లలోకి ప్రవేశిస్తుంది. ఇక్కడ నివశించే వారంతా చాలా దుర్భరమైన జీవితం గడుపుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇళ్ల స్థలాలు కేటాయించాలి.

మూర్తి, స్థానికుడు.

రోడ్లు నిర్మించాలి!

15వ డివిజన్‌లో రోడ్లు చాలా అధ్వాన్నంగా వున్నాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్లు మరింత దెబ్బతిని నడిచేందుకు ఇబ్బందికరంగా వున్నాయి. డ్రైనేజి కాల్వల్లో కూడా



నెలల తరబడి కార్పొరేషన్ సిబ్బంది పూడిక తీయనందున మురికినీరు నిల్వ వుంటుంది. మా డివిజన్‌లో రోడ్లు నిర్మించడంతోపాటు రోడ్డు ప్రక్కన నివశిస్తున్న వారికి ఇళ్ల స్థలాలు కేటాయించాలి.

వడివేలు, స్థానికుడు.

స్వయం సహాయక గ్రూపుల ఇన్సూరెన్స్ స్వాహా!

స్వయం సహాయక సంఘాలలోని మహిళల కోసం ప్రవేశపెట్టిన బీమా పథకం ప్రక్కదారి పట్టింది. స్వయం సహాయక సంఘాల సభ్యులు చెల్లించిన బీమా ప్రీమియం ఇన్సూరెన్స్ కంపెనీలకు చెల్లించకుండా కొంత మంది ఇందిర క్రాంతి పథం సిబ్బంది స్వాహా చేసేస్తున్నారు. సకాలంలో ఇన్సూరెన్స్ కంపెనీలకు ప్రీమియం చెల్లించకపోవడం వల్ల మరణించిన వారికి నష్టపరిహారం అందకుండా పోతుంది. ఇటువంటి సంఘటనలు ఎక్కువగా పట్టణ ప్రాంతాలలో చోటు చేసుకొంటున్నాయి.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రవేశపెట్టిన ఇందిర జీవిత బీమా, జన ప్రయోజన పథకాలు సిబ్బంది నిర్లక్ష్యం, అవినీతి, అక్రమాల కారణంగా నీరుగారి పోతున్నాయి. 2004 సంవత్సరంలో స్వయంసహాయక సంఘాల సభ్యుల నుంచి గ్రామీణ ప్రాంతాలలో 125 రూపాయలు, పట్టణ ప్రాంతాలలో 90 రూపాయలు బీమా కోసం ఇందిర క్రాంతి పథం కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, ఆర్గనైజర్లు వసూలు చేయడం జరిగింది. ఇందుకు సంబంధించి, రశీదుగాని, ప్రీమియం చెల్లించినట్లు బాండుగానీ పొదుపు గ్రూపు మహిళలకు సిబ్బంది అందజేయలేదు.

ఇన్సూరెన్స్ కోసం ప్రీమియం చెల్లించిన మహిళలు బాండు గురించి సిబ్బందిని ప్రశ్నిస్తే బాండ్లు రాలేదని, ప్రీమియం చెల్లించి సంవత్సరం పూర్తయిందని, తిరిగి ఈ సంవత్సరం ప్రీమియం చెల్లించమని అడుగుతున్నారు. ఒకసారి చెల్లించిన నగదుకు అతీగతీ లేకపోవడం వల్ల మరలా ప్రీమియం చెల్లించలేమంటున్నారు మహిళలు. నెల్లూరు నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన మహిళలు అర్బన్ ఇందిర క్రాంతి పథం సిబ్బంది పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

బీమా కోసం ప్రీమియం కట్టించుకున్న కమ్యూనిటీ ఆర్గనైజరు ఆతర్వాత పత్తాలేకుండా పోతున్నారు. అర్బన్ ఇందిర క్రాంతి పథం సిబ్బంది ఒకరిపై మరొకరు చెప్పుకొంటూ సమస్య నుంచి తప్పించుకొంటున్నారు. గత సంవత్సరం నగరంలోని వెంకటేశ్వరపురంకు చెందిన 20 పొదుపు గ్రూపులకు చెందిన మహిళలు 200 మంది 100 రూపాయల వంతున బీమా ప్రీమియం చెల్లించారు. వీరిలో ఒకరికి కూడా బాండుగాని, రశీదుగాని చేరలేదు. సభ్యులు చెల్లించిన ప్రీమియం ఇన్స్యూరెన్స్ కంపెనీలకు కూడా చేరలేదని తెలిసింది. ప్రీమియం చెల్లించిన మహిళలు కొంతమంది మరణిస్తే వారికి 30వేల రూపాయలు బీమా వర్తిస్తుంది. నిర్దిత సమయంలో సంబంధిత ఇన్సూరెన్స్ కంపెనీలకు ప్రీమియం అందితేనే లబ్దిదారులకు పరిహారం అందుతుంది. మరణించిన మహిళా కుటుంబ సభ్యులు బీమా నగదు కోసం నగరంలోని టెక్కేమిట్ట ప్రాంతంలో వున్న ఇందిర క్రాంతి పథం కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఇన్సూరెన్స్ కంపెనీల నుంచి బాండ్లు రాలేదని ఒకసారి, ప్రీమియం గడువు తీరిపోయిందని మరోసారి చెబుతూ బాధితులను మభ్యపెడుతున్నారు. ఇందిర క్రాంతి పథం సిబ్బంది. ప్రీమియం కోసం చెల్లించిన నగదు సిబ్బందే స్వాహా చేసివుంటారని, ఇన్సూరెన్స్ కంపెనీలకు చెల్లించి వుంటే బాండ్లు ఎందుకురావని ప్రశ్నిస్తున్నారు పొదుపు మహిళలు.

స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఆర్థికంగా చేయూత నివ్వాలన్న సంకల్పంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీమా పథకం లక్ష్యం నెరవేరకుండా పోతుంది. సభ్యుల నుంచి వసూలు చేసిన ప్రీమియం సిబ్బంది స్వాహా చేయడం కారణంగా ఇందిర క్రాంతి పథం సంకల్పం దెబ్బతినే ప్రమాదం ఏర్పడింది. ఇటువంటి సంఘటనలపై ఇందిర క్రాంతి పథం అర్బన్ ప్రాజెక్టు డైరెక్టర్ పూర్తిస్థాయి విచారణ జరిపి ఇందుకు కారకులైన సిబ్బందిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం వుంది.



నెల్లూరు టెక్కేమిట్టలోని స్వయం సహాయక గ్రూపుల కార్యాలయం.

ప్రదర్శన తప్పదు!



తొలిచిత్రం భయం మినహా తెలుగులో హీరోయిన్ సదా నటించిన ఏ చిత్రం విజయపంథం కాలేదు. దీంతో ఆమె కన్నడ చిత్రరంగానికి వలస వెళ్లింది. అక్కడ కొన్ని హిట్లు లభించినా శంకర్ కోరాదని తమిళ చిత్రం అపరిచితుడులో నటించింది. ఈ చిత్రం ఘన విజయం సాధించినా ఆమెకు తమిళంలో వూహించినట్లుగా అవకాశాలు రాలేదు. దీంతో ఆమె తన దృష్టిని బాలీవుడ్‌పై పెట్టింది. హిందీ చిత్రాల్లో వివరీతంగా అందాల ప్రదర్శన చేయకతప్పదు. దీనికి సిద్ధవడే కల్చరీ కల్చరీ చిత్రంలో నటిస్తున్నాను. ఈ చిత్రం నేను బాలీవుడ్‌లో నిలబడేలా చేస్తుందంటుంది సదా.

బిపాసీకు చేదు అనుభవం



బెంగాలీ భామ, ఆసియాలో అందగత్తె బిపాసబసుకు కాశ్మీర్‌లో చేదు అనుభవం ఎదురయ్యింది. లమ్‌హే చిత్రం షూటింగ్‌లో భాగంగా శ్రీనగర్‌లో బిపాస కురచ దుస్తులతో నటించనారంభించిందట. దీన్నిచూసి స్థానిక యువతులు ఆమెను బండబూతులు తిట్టారట. మహిళల పరువు పోగొడుతున్నావని ఆడిపోసుకొన్నారట. దీన్ని భరించలేని బిపాస ముంబాయి తిరిగి వచ్చేసింది. షూటింగ్‌లో ఎందుకు పాల్గొన లేదన్న విలేకరులతో మాత్రం తనకు అక్కడ సెక్యూరిటీ సరిగ్గా లేకపోవడం వల్ల తిరిగి వచ్చానని చేదు అనుభవాన్ని కప్పిపుచ్చుకొనేలా మాట్లాడింది. ఈ అనుభవమైనా బిపాసలో మార్పు తెస్తుందని ఆశిద్దామా?

సంచలనాల కంగనా



ఏ విధంగానైనా తాము నిరంతరం వార్తల్లో వుండాలనుకొనే హీరోయిన్లు వుంటారు. ఈ బాపతు హీరోయిన్‌గా బాలీవుడ్ భామ కంగనా రౌనత్ చెప్పుకోవచ్చు. ఆమె తన చిత్ర రంగ ప్రవేశం నుంచి ఏదో ఒక సంచలనం సృష్టిస్తూనే వుంది. తన తొలిచిత్రంలోనే ఘాటైన ఎక్స్‌పోజింగ్ చేసి వార్తల్లో కెక్కింది. ఆ తరువాత ఆమె ఏదో ఒక కారణం చూపుతూ తన దర్శక, నిర్మాతలపై ఆరోపణలు చేసింది. ఇటీవల ఆమె ఇంట్లోకి ఒక చిత్ర దర్శకుడు చొరబడి ఆమెను శారీరకంగా, మానసికంగా హింసించాడని ఆరోపించింది. అయినా కొన్ని రోజుల తర్వాత అటువంటి సంఘటన జరగలేదని అసలు నిజం బయటకొచ్చింది. మానసిక ఒత్తిడితోనే కంగనా ఈ విధంగా చేస్తుందని ఆమె సన్నిహితులు వ్యాఖ్యానిస్తున్నారు.

అల్లూరు రహీం

అందాలతో అలరిస్తాను



దాలతార నయనతార దాలా అందాల తర్వాత దుబాయ్‌లో స్థిరపడ్డ తన కుటుంబసభ్యుల వద్దకు వెళ్లింది. నయనతార సోదరుడు దుబాయ్‌లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. ఆయన చెల్లి బర్త్‌డేను ఆ దేశంలో పేరుగాంచిన అట్లాంటిస్ హోటల్‌లో ఈసారి చేశాడు. నయనకు ఆమె మేనకోడలంటే భలే ఇష్టమట. ఇక్కడ తనను కలసిన మళయాళ పత్రికల విలేకరులతో నయన మాట్లాడింది. ఎక్స్‌పోజింగ్ తప్పు కాదు. నా అందాలతో ఇతరులను అలరించడం అదృష్టంగా భావిస్తున్నాను. పాత్ర డిమాండ్ చేయడం వల్లే బిల్లా చిత్రంలో బికినీలో కనిపించానని, భవిష్యత్తులోనూ ఇలా కనపడడానికి వెనుకాడనంటుంది భామ.

తెరపై ఇలియానా చెల్లి



దేవదాసు చిత్రం ద్వారా తెలుగు తెరపై ఒక వెలుగు వెలిగిన హీరోయిన్ ఇలియానా, ఆ తర్వాత నటించిన చిత్రాలు బాగా ఆడాయి. తన కెరీర్ బాగా వున్నప్పుడే తన చెల్లిని కూడా సినిమాల్లోకి పరిచయం చేయాలని చూస్తుంది ఇలియానా. హీరోయిన్లు తమ చెల్లెళ్లను పరిచయం చేయడం ఇదేం కొత్తకాదు. అలనాటి హీరోయిన్లు షావుకారు జానకి, కృష్ణకుమారిలు సోదరీమణులు. రాధిక, నిరోషా; రాధ, అంబిక; భానుప్రియ, శాంతిప్రియ ఇలా చాలా మంది హీరోయిన్లు తమ చెల్లెళ్లను చిత్రపరిశ్రమకు పరిచయం చేశారు. తెలుగులో మల్లీశ్వరి చిత్రంలో నటించిన కత్రినాకైఫ్ హిందీ చిత్రాల్లో తన చెల్లిని హీరోయిన్ చేయను అవకాశాల కోసం వెతుకుతుంది.



కుదేలైన కుబేరులు!

ఈ మధ్య విజయవంతమైన హాస్యచిత్రాలు యమగోల, బొమ్మన బ్రదర్స్ చందన సిస్టర్స్ తీసిన దర్శకుడు శ్రీనివాస్‌రెడ్డి స్కూల్ నుంచి వచ్చిన మరో చిత్రమే కుబేరులు. హాస్యం ప్రధానాంశంగా ఈ చిత్రాన్ని కూడా తీసారాయన. అయితే ఈ చిత్రానికి ఎంచుకొన్న కథలో సత్తా లేదు. దీనివల్ల ఈ చిత్రంలో సన్నివేశాల సాగతీత కనపడుతుంది. ఇదీ కుబేరులను కుదేలయ్యేలా చేసింది. హాస్యచిత్రమంటే మంచి డైలాగులు వదాలి. ఈ చిత్ర మాటల రచయిత దాసరి బ్రహ్మం చెప్పుకోతగ్గ డైలాగులు వ్రాయలేకపోయారు. దర్శకుడు హీరోయిన్ భానుతోపాటు వ్యాంప్‌లు భువనేశ్వరి, కౌశ, తస్లీమాషేక్‌ల చేత నాలుగు పాటల్లో అందాల ప్రదర్శన చేయించాడు. పాత సినిమాల్లో వ్యాంప్ జ్యోతిలక్ష్మి వయస్సు కనపడనీయకుండా పాత హిట్ పాట 'గుడిఎనక నా సామి' రీమిక్స్‌ను రక్తి కట్టించాడు. కల్పనా... కనులే కల్పనా చరణంతో సాగే పాటలో హీరోయిన్ భానా నృత్య భంగిమలు, అందాల ప్రదర్శనకు ప్రేక్షకులు చిత్తవుతారు. వీటికితోడు హీరో శివాజీ, ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, మరో హీరో ఆలీ ప్రతిపక్షనాయకుడు చంద్రబాబు నాయుడిని అనుకరించే సన్నివేశాలు పెట్టాడు. ఈ సన్నివేశాలను సెక్రటేరియట్‌లోని తన పేషీలో ప్రత్యేకంగా ప్రదర్శించగా ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి కూడా చూసి నవ్వుకోవడం చిత్రం చివరన చూపుతారు. హీరో, హీరోయిన్ల కన్నా తెలంగాణా శకుంతల - ఎం.ఎస్. నారాయణ, జీవా - హేమ, అపూర్వ, ఎవిఎస్ - కిన్నెర, కొండవలస - రజిత కాంబినేషన్‌లోని కామెడీనే పేలిందనాలి. ఒకే కాంబినేషన్‌లో పదే పదే వచ్చే సీన్లు ప్రేక్షకులను కాస్త చిరాకెత్తిస్తాయి. తుస్సు... బుస్సు... పుస్సు స్వామిగా ఎల్బీశ్రీరాం స్వాముల అసలు స్వరూపం బయట పెట్టగా, పోలీస్‌శాఖలో పనిచేసే ఎస్‌ఐలలో పనికిమాలిన వాళ్లుంటారని రఘుబాబు పాత్ర చాటి చెబుతుంది. కామెడీ విలన్‌గా డాక్టర్ శివప్రసాద్ నటన సీరియస్‌గా సాగుతూ నవ్వు తెప్పిస్తుంది. చిత్ర కథారచయితలు శివ - సురేష్ కథను కాస్త మెరుగ్గా వ్రాసివుంటే కుబేరులు ఫలితం మరోలా వుండేది. ఇంతకు ముందు తాను దర్శకత్వం వహించిన చిత్రాలను స్క్రీన్‌ప్లే ప్రతిభతో లాగించేసిన దర్శకుడు శ్రీనివాస్‌రెడ్డి కుబేరులు చిత్రంలో స్క్రీన్‌ప్లే నడపడంలో కాస్త తికమక పడ్డాడని చెప్పకతప్పదు.

ఇక చిత్రకథలోనికి వెళ్తే ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అభిమాని శివరామ్(శివాజీ), దేవరపల్లి సర్పంచ్‌గా పోటీచేస్తాడు. అతన్ని వెన్నంటి వుండే బంధు మిత్రుడు చిట్టి(అలీ) సలహాల వల్ల 15 ఓట్ల తేడాతో ఓడిపోతాడు. ఎన్నికల సందర్భంగా గ్రామంలో అందరి దగ్గర అప్పులు చేస్తారు. వీటిని తీర్చను శివరామ్, చిట్టిలు నగరానికి వస్తారు. ఇంతలో నగరంలో నిజాం కాలం నాటి 500 కోట్ల రూపాయలు విలువ చేసే నగలు ఎగ్జిబిషన్ పెట్టను తీసుకొస్తారు. వీటిని ముంబాయి గ్యాంగ్‌స్టర్ సలీమ్(డాక్టర్ శివప్రసాద్) సోదరుడు పట్టుకెళ్లి వివేకానంద కాలనీలో పూడ్చేస్తాడు. తన ఎన్‌కౌంటర్‌కు ముందు ఈ విషయాన్ని దారిలో నడిచి వెళ్తున్న డాక్టర్ కల్పన(భానా) సెల్‌ఫోన్ దొంగిలించి, సలీమ్‌కు ఫోన్ చేసి చెబుతాడు. ఆ ఫోన్‌లోనే తాను నగలు దాచిన ప్రదేశం చిత్రాలను పొందుపరచానంటాడు. శివరామ్, చిట్టిల స్నేహితుడు రాంబాబు(కృష్ణభగవాన్) కాపరముండే ప్రాంతంలోనే నగల పెట్టె దాచి వుంటుంది. ఈ విషయం ఎవరికీ తెలియదు. తనకొచ్చిన ఫోన్ ఆధారంగా డాక్టర్ కల్పన, తమ్ముడిని డాన్ సలీమ్ కిడ్నాప్ చేస్తాడు. వివేకానంద కాలనీలో సెల్‌ను వెతికిస్తే తమ్ముడ్ని వదలుతానంటాడు. దీంతో కథంతా కాలనీలో కేంద్రీకృతమవుతుంది. 500 కోట్ల సంపదను చేజిక్కించుకోను శివరామ్, చిట్టి, రాంబాబు, స్వామిజీ(ఎల్బీశ్రీరాం) దగ్గరకు ప్రశ్నకు పోతారు. ఆయన 50వేలు తీసుకొని చెట్టువుట్టలు చూపించి వుదాయిస్తాడు. కాలనీలోని డాక్టర్ ఉమాపతి(ఎం.ఎస్.నారాయణ) క్లినిక్‌లో పనిచేసే డాక్టర్ కల్పన గ్యాంగ్‌స్టర్‌ను కలవడం ముగ్గురు మిత్రులు చూస్తారు. అనుమానంతో ఆమెను ప్రశ్నించేసరికి అసలు విషయం చెబుతుంది. దీంతో అందరూ కలసి సెల్‌ను వెతకాలన్న నిశ్చయానికి వస్తారు. కాలనీలో వడ్డీ వ్యాపారి స్వర్ణక్క(తెలంగాణా శకుంతల) ఇంట్లో ఈ సెల్ వుంటుంది. ఇది ఆమె గాయపడి హాస్పిటల్ చేరగా అది డాక్టర్ కల్పన చేతికి చిక్కుతుంది. సెల్‌లోని చిత్రాల ఆధారంగా ముగ్గురు మిత్రులు సంపద చేజిక్కించుకొంటారు. చివరి సన్నివేశంలో విలన్, హీరోలు, పోలీసుల మధ్య చేజింగ్ జరుగుతుంది. అపురూప సంపదను ప్రభుత్వపరం చేయడంతో శివరామ్, చిట్టి, రాంబాబులకు ఐదు కోట్ల రూపాయలు రివార్డు వస్తుంది. డాక్టర్ కల్పన, శివరామ్‌ను, ముంతబిర్యాని కొట్టు ముత్యాలు (కౌశ), చిట్టిని పెళ్లి చేసుకొంటారు. స్వగ్రామం దేవరపల్లిలో వీరందరికీ ఘనస్వాగతం పలకడంతో చిత్రం ముగుస్తుంది. శివాజీ, అలీ, కృష్ణభగవాన్, డాక్టర్ శివప్రసాద్, తెలంగాణా శకుంతల, రఘుబాబు, ఎల్బీశ్రీరాంలకు ఇటువంటి పాత్రలన్నీ కొట్టిన పిండి. వ్యాంప్ కౌశ ఈ సినిమాలో సెకండ్ హీరోయిన్ అంటే ప్రమోషనే.

జైన్‌గోల్డ్‌లో ఫెస్టివల్ కలెక్షన్స్!

నెల్లూరు ఆచారివీధిలోని జైన్‌గోల్డ్ షోరూంలో క్రిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగలను పురస్కరించుకొని ఫెస్టివల్ కలెక్షన్స్ పేరుతో కొంగ్రొత్త మోడల్స్ బంగారు, వజ్రాభరణాలను కస్టమర్లకు అందించేందుకు ఏర్పాట్లు చేశారు.

నగరంలో వేలు బంగారం నగళ్లు, బంగారు వ్యాపారులున్నారు. ఎవరికివారు నగలను అందిస్తూ లాభార్జన చేస్తున్నా ఆచారివీధిలోగల జైన్‌గోల్డ్ షోరూం మాత్రం ఒక ప్రత్యేకతను కలిగి వుంటున్నది. మిగతా బంగారు షాపులకు భిన్నంగా కస్టమర్లకు ఎప్పటికప్పుడు నూతన మోడల్స్‌ను అందివ్వడంతోపాటు ఆయా కాలమాన పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యేక ఆభరణాలను తయారు చేసి అందివ్వడంలో ముందుటున్నది. పెళ్లిళ్లు, ఫంక్షన్లు, పండుగల సందర్భాలను పురస్కరించుకొని సాధారణంగా దొరికే బంగారు, వజ్రాభరణాల మోడల్సే కాకుండా ప్రత్యేకంగా రూపొందించి వాటికి వెడ్డింగ్ కలెక్షన్స్, ఫెస్టివల్ కలెక్షన్స్ పేరుతో గత కొన్ని సంవత్సరాలుగా అందుబాటులో వుంచడం తెలిసిందే. క్రిస్టియన్ మతస్తులు ఎంతో ఆనందోత్సాహాలతో జరుపుకొనే క్రిస్మస్ పండుగ, ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఒక్కరు కుల, మతాలకు అతీతంగా జరుపుకొనే నూతన సంవత్సర వేడుకలు, హిందూవులందరూ ఎంతో సంబరంగా చేసుకొనే సంక్రాంతి పండుగలు ఇక వరుసగా ఒకదాని తర్వాత ఒకటి వచ్చేస్తున్నాయి. ఈ పండుగలన్నింటిని దృష్టిలో పెట్టుకొని జైన్‌గోల్డ్ షోరూం నిర్వాహకులు ఫెస్టివల్ కలెక్షన్స్ పేరుతో తిరిగి కొంగొత్త మోడల్ బంగారు, వజ్రాభరణాలను కస్టమర్లకు విరివిగా అందించేందుకు ఏర్పాట్లు చేశారు. దీనిలో భాగంగా మహిళలు, పురుషులకు, చిన్నపిల్లలకు అందరికి విభిన్నరకాల ఆభరణాలను తయారుచేసి షాపులో సిద్ధంగా వుంచుతున్నారు. కమ్మలు, నెక్లస్‌లు, గాజులు, హారాలు, పాపటి బిళ్లలు, వడ్డాణాలు ఇలా సమస్త ఆభరణాలన్నింటిని నేటి ఫ్యాషన్ ట్రెండ్‌కు తగినట్లుగా రూపొందించి ఇవ్వడం ఫెస్టివల్ కలెక్షన్స్ ప్రత్యేకత. బంగారు గాజుల్లో అయితే ఎన్నోరకాలు అందుబాటులో వున్నాయి. ఇంప్రూవ్డ్ గాజులు, ప్లాటినం పాలిష్, రీడియం పాలిష్, లేజర్ కటింగ్ తదితరరకాల గాజులు వేలాదిరకాలు జైన్‌గోల్డ్‌లో కొలువై వున్నాయి. ఇటలీ, సింగపూర్‌ల నుంచి కొత్త రకాలను తెప్పించి కస్టమర్లను వలురకాల మోడల్స్‌ను అందుబాటులోకి తేవడంతోపాటు, తమ వద్ద డిజైనింగ్‌లో పేరుగడించిన నిపుణులచే లేటెస్టు రకాల నగలను తయారు చేయిస్తున్నారు. గాజులతోపాటు పాతకొత్తల మేలి కలయికగా వడ్డాణాలు, హారాలు, జుంకీలు, ఉంగరాలు, కమ్మలు లెక్కకుమించిన మోడల్స్‌లో దొరుకుతున్నాయి. అలాగే పురుషులకు సంబంధించి బ్రేస్‌లెట్లు, చైన్లు, ఉంగరాలు, బంగారు వాచీలు, వజ్రాలు పొదిగిన వాచీలు అన్నీ దొరుకుతున్నాయి. 916 హాల్‌మార్క్ ఆభరణాలను అందివ్వడం జైన్‌గోల్డ్ ప్రత్యేకతలలో ఒకటిగా చెప్పవచ్చు. వివిధ ప్రాంతాలకు చెందిన సంస్కృతి, సాంప్రదాయాలను గౌరవిస్తూ వివిధ రకాల ఆభరణాలను అందిస్తున్న జైన్‌గోల్డ్ షోరూముకు వెళ్లినట్లయితే ఫెస్టివల్ కలెక్షన్స్‌తో రూపొందించిన బంగారు, వజ్రాభరణాలు కొనుగోలు చేయవచ్చు.







ప్రజల చేతుల్లో పాశుపతాస్త్రం...సమాచార హక్కు చట్టం!


ప్రభుత్వం కల్పించిన సమాచార హక్కు చట్టాన్ని తెలివి, సమయస్ఫూర్తితో వాడినట్లయితే మెరుగైన ఫలితాలు వస్తాయంటున్నారు రాష్ట్ర కమిషనర్ దిలీప్‌రెడ్డి.

ప్రజలు ప్రభుత్వంలో జరిగే లోటుపాట్లను తెలుసుకొనేందుకు, వివిధ విభాగాలపై అవగాహన కలిగి వుండేందుకు సమాచార హక్కు చట్టాన్ని ఏర్పరచినట్లు సమాచార హక్కు చట్టం కమిషనర్ దిలీప్‌రెడ్డి తెలిపారు. 9వ తేది నెల్లూరు టౌన్‌హాల్లో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. అవినీతి చీకటిని పారద్రోలేందుకు సమాచారహక్కు చట్టం ఒక పాశుపతాస్త్రం, మరో నాగాస్త్రం. అయితే వీటిని సమర్థవంతంగా వినియోగిస్తేనే ఫలితాలు వుంటాయి. ప్రభుత్వం అందించే ఫలాలు, పథకాలు నాయకుల జేబుల్లోకి వెళ్తున్నాయి. కేవలం 10, 15 పైసలు మాత్రమే ప్రజలకు ఉపయోగపడుతున్నాయి. స్వాతంత్ర్యం వచ్చి ఏళ్లు గడుస్తున్నా పాలకుల స్వార్థం ప్రజలకు నష్టాన్ని కల్గిస్తున్నది. ప్రజాస్వామ్య విలువలను నాయకులు కాలరాస్తున్నారు. ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయి. వీటన్నింటికి కారణం అవినీతి. అది వటవృక్షంలా పెరగడం వల్ల ప్రజల జీవన పరిణామాలు మెరుగుపడడం లేదు. ప్రతిఒక్కరూ చైతన్యవంతులై పాలనా యంత్రాంగంలో జరిగే తప్పొప్పులను, నిధుల వినియోగం తదితర అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలి. చట్టాలు దైనందిన జీవితానికి ఉపయోగపడినప్పుడే వాటికి సార్థకత. ప్రజలు చెల్లించే ప్రత్యక్ష, పరోక్ష పన్నులతోనే ప్రభుత్వానికి నిధులు సమకూరుతున్నాయన్న సంగతిని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. ఢిల్లీలో గ్రామీణ ప్రాంత మహిళలు చేపట్టిన ఆందోళన ఫలితంగానే 2001లో సమాచార హక్కు చట్టం ఏర్పడింది. మన రాష్ట్రంలో 2005లో వాడుకలోకి వచ్చింది. పాలనాపరంగా, అధికార యంత్రాంగంలో జరిగే అన్నింటిపైనా ప్రశ్నించే హక్కును అలవరచుకోవాలి. ఎక్కడైనా ఈ చట్టం అమలులో ఆలస్యం జరిగినా, నిర్లక్ష్యం ప్రదర్శించినా అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకొంటాం. ఈ చట్టానికి తెలివి, సమయస్ఫూర్తి వాడినట్లయితే మెరుగైన ఫలితాలు అందుతాయి. దరఖాస్తు చేసిన 30 రోజులలోగా వివరాలను ఆయా విభాగాలు అందజేయాలి. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రజలు తగిన విధంగా వ్యవహరించి సమాజంలో తమవంతు బాధ్యతలను నిర్వర్తించాలంటున్నారు దిలీప్‌రెడ్డి.



రాష్ట్ర కమిషనర్ దిలీప్‌రెడ్డి స్పష్టీకరణ.

కూటికోసం కోటిపాట్లు!



జానెడు పొట్ట నింపుకొనేందుకు ఒక్కొక్కరు ఒక్కోవని చేస్తుంటారు. తమకు తెలిసిన ఒక్కో విద్యను ప్రదర్శిస్తుంటారు. ఎవరు ఏ పని చేసినా, ఏ ప్రదర్శన ఇచ్చినా అంతా ప్రతకడానికే అనేది సుస్పష్టం. అందుకే కూటి కోసం కోటి విద్యలు అంటారు. నగరాల్లో, గ్రామాల్లో దూరప్రాంతాల నుంచి వచ్చిన కుటుంబాలు గారడీ విద్యపైనే ఆధారపడి కుటుంబాలను పోషించుకొంటున్నాయి. రద్దీగా వుండే ప్రాంతాలలో చిన్న తాడుపై శరీరాన్ని బ్యాలెన్స్ చేసుకొంటూ వివిధ రకాల గారడీలు చేసే చిన్నారులు కన్పిస్తుంటారు. చదువుకోవాల్సిన వయసులో పసిమొగ్గలు ఇలా వీధులలో కుటుంబ పోషణకు గారడీలు చేసుకొంటూ బ్రతకడం దయనీయం. మరికొందరు శరీరానికి రంగులు పూసుకొని రోజంతా వ్యాపార సముదాయాల వద్ద, ప్రధాన కూడళ్లలో నిలబడి భిక్షాటన చేస్తుంటారు. ముఖ్యంగా జాతిపిత, ప్రపంచానికి అహింసామార్గాన్ని బోధించిన మహాత్మాగాంధి వేషధారణతో పలువురు దర్శనమిస్తుంటారు. మండుటిండలో, తీరున కురిసే వానలో సైతం తమ కడుపు నింపుకొనేందుకు, నాలుగువేళ్లు నోట్లోకి పోయేందుకు గంటల తరబడి నడివీధుల్లో నిలబడుతుండడాన్ని అందరూ చూసే వుంటారు. శరీరానికి వెండి రంగులో మెరిసే పూత వేసుకొని, గోచిపెట్టుకొని అచ్చం గాంధీతాతలా తయారైవారు రోడ్ల వెంబడి, ప్రధానసెంటర్లలో నిలబడినపుడు బాపూజీపై వున్న గౌరవభావంతో వారిని ఆదుకొనేందుకు అంతో ఇంతో ధనరూపేణా సహాయం చేసినా అది వారికి ఉపయోగపడేది ఒక్కపూట తిండి తినడానికి సరిపోతుందంటే వారి దయనీయస్థితి కళ్లకు కట్టినట్లు కన్పుడుతుంది. ఎలాగైనా కడుపు నింపుకొనేందుకు చిన్న వయసుగలవారు, పెద్దలు గాంధీవేషం వేసి రోజంతా కదలకుండా నిలబడినందువల్ల వారికి దక్కే డబ్బు సంగతి ప్రక్కనబెడితే; వారి ఆరోగ్యం ఎంతగా క్షీణిస్తుందోనని చర్మవైద్యులు ఆందోళన చెందుతున్నారు. గాంధీ వేషం వేసుకొనేందుకు శరీరానికి తలనుంచి కాళ్ల వరకు రసాయనాలతో కూడిన రంగును పూసుకోవడం వల్ల చర్మానికి చాలా హాని జరుగుతుందని, కంటిచూపు కోల్పోయే ప్రమాదం వుందని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. పేదలను, బాలకార్మికులను ఆదుకొనేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను, బాలకార్మిక పాఠశాలలు నిర్వహిస్తున్నా కుటుంబ పోషణకు చిన్నారులు సమిధలు కావడం ప్రభుత్వ పథకాల వైఫల్యానికి నిదర్శనం. నిత్యం మనకు కన్పిస్తున్నారంటే సంక్షేమ పథకాలు ఎలా అమలౌతున్నాయో అర్థం చేసుకోవచ్చు.

పవర్ పట్టా

మొదటి పేజీ కొరవ

జరుగుతాయి. నామినేషన్ చివరిరోజు వరకు తీవ్రఉత్కంఠ. ఎవరికి టిక్కెట్ వస్తుందో, ఎవరికి రాదో అర్థం కాని అయోమయం. ఆఖరి నిముషంలో బి-ఫారం పట్టుకొని విమానాశ్రయాలకు పరుగులు పెడుతుంటారు.

అయితే గతంలో వలె ఇప్పుడు రాష్ట్ర కాంగ్రెస్‌లో చెప్పుకోదగిన వర్గాలు లేవు. ఢిల్లీ నాయకులను ప్రభావితం చేయగలిగిన వర్గనేతలు దాదాపుగా అదృశ్యమైపోయారు. గతంలో వైఎస్, కోట్ల విజయభాస్కరరెడ్డి, డాక్టర్ మర్రి చెన్నారెడ్డి, నేదురుమల్లి జనార్ధనరెడ్డి, పివి నరసింహారావు ఇట్లా తలలు పండిన కాంగ్రెస్ అతిరథులంతా తమ అనుచరుల టిక్కెట్ల కోసం పట్టు బట్టేవారు. ఎన్నికలలో విజయావకాశాలు, అర్హతల ప్రాతిపదిక మీద కాకుండా, వర్గ నేతల సిఫార్సుల మేరకే టిక్కెట్ల పంపకం జరిగేది. దానివల్ల గత రెండు మూడు ఎన్నికల నుంచి కాంట్రాక్టర్లు, సారాయి అమ్మేవారు, రియల్ ఎస్టేట్ వ్యాపారాలు, సినీ నిర్మాతలు అధిక భాగం టిక్కెట్లు తన్నుక పోతున్నారు. రాష్ట్ర నేతలకు కొంత, ఢిల్లీ నేతలకు మరికొంత డబ్బు సంచులు అందజేయడం, టిక్కెట్ తెచ్చుకోవడం ఆనవాయితీగా మారింది. డిమాండ్‌ను బట్టి కొన్ని నియోజకవర్గాలలో టిక్కెట్‌కు కోటి రూపాయల వరకు చెల్లించిన సాదృశ్యాలున్నాయి. ఎమ్పీ టిక్కెట్ అయితే రేటు మరికొంచెం పెరుగుతుంది.

అయితే ఇప్పుడు ఢిల్లీలో టిక్కెట్ల కోసం అధిష్టానాన్ని బలవంతపెట్టి, భయపెట్టకల్గిన సీనియర్ నేతలు ఎవరూ లేరు. నేదురుమల్లి జనార్ధనరెడ్డి కూడా వైఎస్‌తో రాజీపడి పోవడం వల్ల, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ వర్గ రహితంగా మారింది. తెలంగాణాలో జి.వెంకటస్వామి, వి.హనుమంతరావు, ఎం.సత్యనారాయణరావు వంటి సీనియర్లు కొందరు మిగిలి వున్నప్పటికీ, వారికి ఢిల్లీలో స్థానం లేకుండా పోయింది. ఒకప్పుడు జి.వెంకటస్వామి ఇందిరమ్మ, రాజీవ్‌గాంధీల వద్దకు నేరుగా వెళ్లి కలిసేవాడు. ఆయనకు ఆ ఇంట్లో అంత స్వతంత్ర. కానీ ఇప్పుడు సోనియాగాంధీ ఆయనకు అడిగినా అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదు. వచ్చినప్పుడల్లా రాజశేఖరరెడ్డి మీద చాడీలు చెప్పడం, తెలంగాణా కోసం పట్టుబట్టడం సోనియాగాంధీకి నచ్చడం లేదు. అందువల్ల జి.వెంకటస్వామి వంటి వారిని కలవడానికే ఇష్టపడడం లేదామె. ఆ పరిస్థితులలో వారు టిక్కెట్లను ప్రభావితం చేసే పరిస్థితి ఉత్పన్నమే కాదు కదా?

ప్రకటన

శ్రీ సూళ్ళూరుపేట సీనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో

O.S.No:195/2008

[illegible]

Vs

[illegible] Door No:2-1-126, [illegible]

[illegible] 23-12-2008 [illegible] 10-30 [illegible]

[illegible], B.Sc., BL

[illegible]

అయితే, పార్టీ మీద నియంత్రణకు కీలకమైన అభ్యర్థుల ఎంపికను తమ చేతులలో పెట్టుకోకుండా, రాష్ట్ర నేతలకు బదలీ చేయడం గొప్ప విషయం క్రిందనే లెక్క. ఏడాది క్రితం జరిగిన పంజాబ్ శాసనసభ ఎన్నికలలో, మొన్న జరిగిన ఢిల్లీ ఎన్నికలలో కొద్ది మేర ఈ ప్రయోగం చేశారు సోనియాగాంధీ. అందులో పంజాబ్ వికటించింది; ఢిల్లీ ఫలించింది. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ విషయంలో పూర్తిస్థాయి ప్రయోగానికి సిద్ధపడుతున్నారు. అందుకు కారణం, వైఎస్ మీద సోనియాగాంధీకి వున్న నమ్మకం. గత నాలుగున్నరేళ్లలో తాను చెప్పిన పనల్లా చేసి చూపించాడు వైఎస్. మొన్నటికి మొన్న జరిగిన తెలంగాణా ఉపఎన్నికలలో కూడా తెలంగాణా సీనియర్ల మాట తోసి పుచ్చి, టిఆర్ఎస్‌ను నిర్వీర్యం చేసి చూపిస్తానని హామీ ఇచ్చాడు. ఆ హామీ నూటికి తొంభై పాళ్లు నిజం చేశాడు. ఎఐసిసి నిర్వహణ కోసం డబ్బు దస్కం అందజేయడంలో వైఎస్ చూపిన ఉదారత్వం సోనియాగాంధీని ముగ్ధులను చేసిందని చెప్తారు. తాజాగా జరిగిన ఐదు రాష్ట్రాల శాసనసభ ఎన్నికల ఖర్చు విషయంలో కూడా సింహభాగం తానే భరించాడట రాజశేఖర్‌రెడ్డి. ఆంధ్ర వలె, మహారాష్ట్రలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వున్నా అక్కడి ముఖ్యమంత్రులు రాజశేఖరరెడ్డి ఇచ్చే మొత్తాలలో నాలుగో వంతు కూడా ఇవ్వలేదట. నెల నెలా క్రమం తప్పకుండా కప్పం కట్టడంలో వైఎస్ చిత్తశుద్ధి సోనియాగాంధీని బాగా మైమరపించింది. రాజకీయంగా చెప్పిన ప్రకారం సీట్లు గెల్చుకొని రావడం, ఆర్థికంగా అడిగిన దానికంటే పెద్ద మొత్తాలు ఇవ్వడం – ఇప్పుడు రాజశేఖరరెడ్డికి పవర్ ఆఫ్ అటార్నీ పట్టా ఇవ్వడానికి కారణం.

పార్టీ అధ్యక్షురాలి నుంచి తనకు లభించిన స్వేచ్ఛ వైఎస్‌ను మహదానందంలో ముంచెత్తుతున్నది. మితిమీరిన ఆత్మవిశ్వాసంతో హైదరాబాద్‌కు తిరిగి వచ్చారాయన. ఢిల్లీ వార్తలు తెలుసుకొన్న తెలంగాణా సీనియర్లు, పిసిసి అధ్యక్షుడు డి.శ్రీనివాస్ బిత్తరపోయారు. ముఖ్యమంత్రికి అణిగి మణిగి వుండడం తప్ప తాము చేయదగింది ఏదీ లేదన్న నిజం బాగా అర్థమైంది వారికి.

ప్రజారాజ్యం

మొదటి పేజీ కొరవ

వుండేవి. ప్రజలకు కనిపించే స్థానంలో వారుండేవారు కాదు. తెరవెనుక నుంచి ఎన్టీఆర్‌కు సలహాలు ఇచ్చేవారు. కానీ ప్రజారాజ్యంలో పరిస్థితి అందుకు భిన్నం. చిరంజీవి మినహా తతిమా కుటుంబ సభ్యులంతా నిత్యం వార్తలలో కనిపించడానికి తహతహలాడుతున్నారు. పార్టీ క్రమశిక్షణ పక్కన పెట్టి, నేరుగా జిల్లాలలో తమ అనుచర వర్గాలను ఏర్పరచుకొంటున్నారు. వారికి ఆదేశాలిచ్చి, కార్యక్రమాలు నడపాలని చూస్తున్నారు. దీనితో పార్టీలో ఎవరు ఎవరి మాట వినాలో, ఎవరు ఏ నిర్ణయం తీసుకోవాలో అర్థం కాని అయోమయం నెలకొంటున్నది.

ఎంతో నమ్మకంతో ఇతర పార్టీల నుంచి వలస వచ్చిన జిల్లా స్థాయి నేతలు ఇప్పుడు తప్పు చేశామా అని మథనపడుతున్నారు. వేరే దారేదీ లేక కుమిలి పోతున్నారు.

నెలక్రితం వరకు ప్రజారాజ్యం టిక్కెట్ల కోసం పెద్ద పోటీ నెలకొని వుండింది. ఉభయ గోదావరి జిల్లాలలో అయితే, ఒక్కొక్క స్థానానికి పది పదిహేను మంది పోటీలు పడ్డారు. కానీ ఇప్పుడు ఆ పార్టీలో ఆ ఉధృతి కనిపించడం లేదు. ఇదే తీరులో మరికొంత కాలం నడిస్తే, ఎన్నికల సమయానికి అన్ని స్థానాలకు అభ్యర్థులను నిలబెట్టడం కూడా కష్టమేమో అనిపిస్తున్నది. చాలా స్థానాలలో వారి దగ్గర అభ్యర్థులుగా నిలబడగల్గిన స్థాయి కల్గిన నాయకులు లేరు. దయనీయమైన పరిస్థితి ఇది. ఈ ప్రమాదాన్ని ఇప్పటికైనా గ్రహించి, తగిన జాగ్రత్తలు తీసుకొంటే తప్ప రేపటి ఎన్నికలకు ప్రజారాజ్యం ఒక రాజకీయశక్తిగా తతిమా రెండు పార్టీలకు పోటీ ఇవ్వడం కష్టమన్నది నిష్ఠూరమైన నిజం.

లా అండ్ ఆర్డర్

8వ పేజీ కొరవ

పతికి చెందిన ఆహ్లాద్ మానస్‌లు ప్రథమ, ద్వితీయస్థానాలను సాధించారు. షార్ డైరెక్టర్ ఎం.చంద్రదత్తన్ విజేతలకు బహుమతులను అందించారు. అంతరిక్ష శాస్త్రవేత్తలు కావాలన్న ఆకాంక్షను విజేతలు వ్యక్తపరిచారు. ద్వితీయ బహుమతి సాధించిన ఆహ్లాద్ మానస్ తిరుపతిలో స్థిరపడిన నెల్లూరు డాక్టర్ హితైషి కుమారుడు.

వెకిలి చేష్టలు

9వ పేజీ కొరవ

మని అరచినా మీకు వినిపించడం లేదు అంటే పెద్దవాళ్లని కూడా చూడకుండా ఏం అవ్వా... పాటలు వింటుంటే తాత గుర్తుకు వస్తున్నాడా లేదా సీట్లో కూర్చొని నిదురపోతున్నావా... కలలు కంటున్నావా అంటూ మాట్లాడడంతో పెద్ద వయసుగల మహిళలు ఏమీ చేయలేక నిస్సహాయ స్థితిలో వచ్చే కన్నీటిని ఆపుకొంటూ మనసులో తిట్టుకోవడం తోటి ప్రయాణికులను కలచి వేస్తుంది. ఇంత జరుగుతున్నా బస్సుల యజమానులు గానీ, ట్రాఫిక్ పోలీసులు గానీ పట్టించుకోకపోవడంతో టౌన్ బస్సు సిబ్బంది ప్రవర్తన శృతిమించి పోతుంది.

ఓటర్ల జాబితాలు

9వ పేజీ కొరవ

వారీగా ఖాళీలను చూపించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించింది. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారం చేపట్టిన తర్వాత 2006లో తొలిసారిగా డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. మళ్లీ ఎన్నికల సంవత్సరంలో డిఎస్సీ - 08 నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగింది. అయితే డిఎస్సీ - 08 నోటిఫికేషన్ కోసం ఇంతకాలం ఎదురుచూసిన అభ్యర్థులు ఒక ప్రక్క సంతోషం వ్యక్తం చేస్తూనే మరో ప్రక్క నిరాశ చెందుతున్నారు.

రెండు సంవత్సరాల విరామం తర్వాత ప్రభుత్వం డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. నోటిఫికేషన్ విడుదల చేయడంలో చూపించిన ఉత్సాహం పూర్తి వివరాలు పేర్కొనడంలో మాత్రం చూపలేదు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి కేటగిరిలు, రిజర్వేషన్ల వారీ వివరాలు వెల్లడించాలని అభ్యర్థులు కోరుకొంటున్నారు.

ఆటో ప్రయాణం

8వ పేజీ కొరవ

తప్పించుకొంది. వైకస్‌రోడ్డు సెంటర్‌కు వెళ్లాలని ఆటో ఎక్కిన మహిళలను ఆమంచర్ల రోడ్డుకు తీసుకెళ్లి దోచుకొన్న సంఘటనలున్నాయి. ప్రయాణికుల మాదిరి ఆత్మకూరు బస్టాండ్‌లో ఆటో ఎక్కిన మహిళలు ప్రక్కనున్న కాలేజి విద్యార్థికి మత్తు మందు వాసన చూపించి కిడ్నాప్ చేసిన సంఘటన నగరంలో మూడునెలల క్రితం జరిగింది. ఆటోలు నడుపుతున్న అరాచక వ్యక్తులు స్త్రీ, పురుషులన్న తేడా లేకుండా దోచుకొంటున్నారు. గతంలో ఆటోలకు పోలీసులు నెంబర్లు వేసేవారు. దీనివల్ల నేర సంఘటనలు జరిగినా తెలుసుకోవడం సులభమయ్యేది. ఇప్పుడా వసతిలేదు. పోలీసు ఏదో ఒకటి చేసి ఆటో డ్రైవర్లు, ఆటోల గుర్తింపు ప్రక్రియ చేపట్టకుంటే ఇటువంటి సంఘటనలు మరిన్ని జరిగినా ఆశ్చర్యపోనక్కర లేదు.

గబ్బుపట్టిన నెల్లూరు

8వ పేజీ కొరవ

దిగజారి ప్రవర్తిస్తారని భావించలేదని పరాయి రాష్ట్రానికి చెందిన క్రీడాకారులు చెప్తున్నా పోటీల నిర్వాహకులకు కాసింతైనా సిగ్గు కల్గినట్లు లేదు. మరో వైపు వీరికి పెట్టిన ఆహారం నాసిరకంగా వుండడంతో అది తినలేక రోడ్డు మీదకు పోయి చిన్న చిన్న టిఫిన్ సెంటర్ల వద్ద క్రీడాకారులు ఆకలి తీర్చుకోవడం కన్పించింది.

బయటపడ్డ అవినీతి

8వ పేజీ కొరవ

పలువురు ఎమ్మెల్యేల వద్దకు వెళ్లినా వారు సహకరించక పోవడంతో ఈ ఉత్తర్వులు తీసుకోక తప్పలేదు. వెంకటేశ్వర్లు వంటి అవినీతి ఘనులు సాంఘిక సంక్షేమ శాఖలో లెక్కలేనంత మంది వున్నారు. వీరిపై వున్నతాధికారులు దృష్టిసారిస్తే బాగుంటుంది.

సెల్‌ఫోన్లు

6వ పేజీ కొరవ

ఎడిఇ అనిల్‌కుమార్ మెతక వైఖరిని ఆసరాగా చేసుకొని ఎఇ కృష్ణమూర్తి ప్రవర్తిస్తున్న విధానంపై ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండల పరిషత్ సమావేశాలలో ఎఇ పోకడలపై తీవ్రంగా ధ్వజమెత్తారు ఎంపిటిసిలు, సర్పంచ్‌లంటే ఎంతగా విసిగిపోయారో అర్థం చేసుకోవచ్చు. ఎస్ఇ జోక్యం చేసుకొని ఎఇ వ్యవహారశైలిని చక్కదిద్దాల్సి వుంది.

విద్యార్థులకు తిప్పలు

5వ పేజీ కొరవ

త్రంగా చెప్పుకోవచ్చు. ఒక చేత్తో పరీక్షల షెడ్యూల్ ప్రకటించి, మరో చేత్తో బదలీల షెడ్యూల్‌ను సైతం ప్రకటించడమంటే విద్యార్థుల పరిస్థితి ముందు నుయ్యి, వెనుకగొయ్యి అన్న సామెత గుర్తుకురాక తప్పదు. ఆకపోతే బదలీలైనా ఏకీకృతమా అంటే అదీ లేదు. ప్రభుత్వ, పంచాయితీరాజ్ పాఠశాలలను ఏకీకృతం చేసి బదలీలు, పదోన్నతులు చేపట్టాలన్నది ఏకీకృత సర్వీసు ముఖ్యవుద్దేశ్యం.

ప్రభుత్వ పాఠశాలలకు, పంచాయితీరాజ్ పాఠశాలలకు విడివిడిగా బదలీల షెడ్యూల్‌ను ప్రకటించడం, ఏ మేనేజిమెంటుకు ఆ మేనేజిమెంటు క్రిందనే బదలీలు జరిగేటట్లు షెడ్యూల్‌ను ప్రకటించి ఏకీకృత సర్వీసు విధానానికి ప్రభుత్వం ఇప్పటికి కట్టుబడి వుందని విద్యాశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వ్యాఖ్యానించడం పెద్ద జోకుగా చెప్పక తప్పదు. అసలు ఏకీకృత సర్వీసు ఉద్యమం మొదలైందే పంచాయితీరాజ్ టీచర్లకు మండల విద్యాశాఖాధికారిగా ప్రమోషన్ల కోసం. కానీ ప్రమోషన్లు ఇవ్వకుండా ఏకీకృత సర్వీసులకు కట్టుబడి వున్నాం అంటూ ప్రభుత్వం జారీ చేసిన ప్రకటన ఉపాధ్యాయ సంఘాలకు అర్థమైంది

ప్రతి విద్యార్థికి పదవ తరగతిలో వచ్చిన మార్కుల ఆధారంగానే వున్నత స్థాయి చదువులకు వెళ్లే అవకాశం వుంటుంది. 10వ తరగతి నుంచి పబ్లిక్ పరీక్షలు ప్రారంభమవుతాయి. ఇక్కడ ఏ మాత్రం పాఠ్యాంశాలు పూర్తికాకపోయినా, అవసరమైన ఉపాధ్యాయులు లేకపోయినా అంతిమంగా నష్టపోయేది విద్యార్థే. విద్యార్థుల ప్రయోజనాలు వారి భవిష్యత్‌ను దృష్టిలో వుంచుకొని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి వుండగా ఇందుకు భిన్నంగా ప్రభుత్వం బదలీలకు అంగీకరించడం విద్యార్థుల పాలిట శాపంగా మారింది.

మైకా కార్మికులు

6వ పేజీ కొరవ

వేలాది రూపాయలతో వీటిని కట్టించినా నీటి సౌకర్యం లేనందువల్ల ఉపయోగపడడం లేదు. అధికారులు హడావిడిగా మరుగుదొడ్లను నిర్మించినా నీటి సరఫరా అందించాలన్న ఆలోచన చేయకపోవడంతో ఈ పరిస్థితి దాపురించిందని గ్రామస్తులు ఆగ్రహిస్తున్నారు. నిరుపయోగంగా మారడం వల్ల బాలికలు తీవ్ర అసౌకర్యానికి గురౌతున్నారు. ఇప్పటికైనా జిల్లావిద్యాశాఖ, రాజీవ్ విద్యామిషన్ అధికారులు జిల్లాలోని పాఠశాలల్లో నిరుపయోగంగా వున్న మరుగుదొడ్లకు నీటి సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఎంతైనా వుంది.

బొండు పుస్తకాలు

మొదటి పేజీ కొరవ

లతో సఖ్యంగా వున్నారా, ఎడబాటు చూపుతున్నారా అన్న వివరాలన్నీ సమగ్రంగా వ్రాసి పెట్టారని తెలుస్తున్నది. మొత్తం 294 నియోజకవర్గాల మీద ఒక అవగాహనకు రావడానికి ఈ పుస్తకాల మీద ఆధారపడుతున్నాడు ముఖ్యమంత్రి. వివిధ సర్వే నివేదికలు కూడా వాటిలోనే చేరుస్తున్నారు. మూడింటిలో తమ పేరు ఏ పుస్తకంలో వుందో అనే ఉత్కంఠతకు గురౌతున్నారు ఎమ్మెల్యేలు. మూడవ పుస్తకంలో చేరిన వారికి టిక్కెట్లు దుర్లభమని తెలిసిపోవడంతో, తమ పేరు అక్కడ చేరకుండా చూడమని వెయ్యి దేముళ్లకు మొక్కుతున్నారు.

ప్రగతి రథసారథులకే పీట్టం కట్టిన ఓటర్లు!

ఐదు రాష్ట్రాలలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో మరోసారి ఓటర్లు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఢిల్లీ, మిజోరాం రాష్ట్రాలలో జరిగిన ఎన్నికలలో వచ్చిన ఫలితాలను విశ్లేషిస్తే ఓటర్లు అభివృద్ధికి, పాలనాదక్షతకే పెద్దపీట వేశారన్నది తేటతెల్లం అవుతున్నది. కాంగ్రెస్, బిజెపి ఎవరికి వారు ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఎన్నికలలో ప్రజలను ఆకట్టుకొనేందుకు పలురకాల ప్రచారాలతో ఓట్లు రాబట్టుకొనేందుకు ప్రయత్నించాయి. లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో సెమీఫైనల్స్‌గా ఈ ఎన్నికలను భావించాయి అన్ని పార్టీలు. దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెట్టేలా అమెరికాతో కేంద్రప్రభుత్వం అణు ఒప్పందం చేసుకోవడం, ధరల పెరుగుదల, ద్రవ్యోల్బణం, పెచ్చరిల్లుతున్న ఉగ్రవాదాన్ని ప్రజల్లోకి తీసుకొనిపోయి ప్రజావ్యతిరేక పాలనగా కాంగ్రెస్‌పార్టీ పాలనను చూపి దాని ద్వారా లబ్ధి పొందాలని బిజెపి భావించినా, ఓటర్లు దానిని తిప్పికొట్టారు. స్థానిక అంశాలకే ప్రాధాన్యతనిస్తూ, పరిపాలనాదక్షతకే తిరిగి పట్టంకట్టారు. వరుసగా రెండవసారి మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లో శివరాజ్‌సింగ్ చౌహాన్, రమణ్‌సింగ్‌లు విజయం సాధించారు. ఢిల్లీలో మాత్రం షీలాదీక్షిత్ సుపరిపాలన, నిరాండబరతకు ఓటర్లు ఆకర్షితులై ముచ్చటగా మూడవసారి విజయదుందుభి మ్రోగించేలా చేశారు. మరోవైపు రాజస్థాన్‌లో అధికారంలో వున్న బిజెపి ఓటమి పాలు కావడానికి వసుంధర రాజే రాచరిక అహంకారాన్ని మూటగట్టుకోవడమేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మోడీ మార్క్ రాజకీయాన్ని అనుసరిస్తూ క్రొత్తవాళ్లకు టిక్కెట్లు ఇవ్వడం, సీనియర్లను ప్రక్కన బెట్టడం అనేది బెడిసికొట్టడంతో వసుంధర రాజే ఓటమికి కారణంగా చెప్తున్నారు. పదేళ్ల తర్వాత మిజోరాంలో కాంగ్రెస్ అధికారాన్ని కైవసం చేసుకొంది. ఇక బిజెపిని అధికారంలోకి రానివ్వరని తీరాలు పలికిన భారతీయజనశక్తినేత ఉమాభారతి బొక్కబోర్లా పడగా, బిఎస్పీ గణనీయమైన అభివృద్ధి సాధించిందని చెప్పవచ్చు. ఈ ఎన్నికల ఫలితాలపై వివిధ పార్టీల నేతల అభిప్రాయాలు ఈ విధంగా వున్నాయి.






అభివృద్ధికే పట్టం

ఐదురాష్ట్రాలలో జరిగిన శాసనసభ ఎన్నికలలో వచ్చిన ఫలితాలను చూసినట్లయితే ఓటర్లు అభివృద్ధికే పట్టం కట్టారన్నది స్పష్టం అవుతోంది. అవినీతిని మాత్రం ప్రజలు ఎట్టి పరిస్థితులలోనూ ఒప్పుకోరు. మన రాష్ట్రంలోనూ వచ్చే ఎన్నికలలో అవినీతిమయమైన కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారనడంలో ఎలాంటి సందేహం లేదు.



సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి,
తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు.

మిశ్రమ ఫలితాలు



ఢిల్లీ, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మిజోరాం రాష్ట్రాలకు జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో వచ్చిన ఫలితాలు మిశ్రమ ఫలితాలు. ఆయా రాష్ట్రాలలో విజయం సాధించడానికి అనేక కారణాలున్నాయి. అయితే ఉగ్రవాదం పేరుతో రాజకీయం చేయాలనుకొని ఓటర్లను ఆకర్షించి ఓట్లు దండుకోవాలనుకొనే బిజెపికి మాత్రం ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు. ముఖ్యంగా ఈ ఎన్నికలలో గమనించాల్సిన అంశం బిఎస్పీ గణనీయమైన శక్తిగా రూపాంతరం చెందడం. రాజస్థాన్ తదితర ప్రాంతాలలోనూ వామపక్షాలు, ముఖ్యంగా సిపిఎం బలం పుంజుకొంది.

టి.పి.భానురాజు, సిపిఎం జిల్లా కార్యదర్శి

కాంగ్రెస్‌వైపే ప్రజలు

ఐదురాష్ట్రాలలో జరిగిన ఎన్నికల ఫలితాలను గమనించినట్లయితే ప్రజలంతా కాంగ్రెస్ వైపే వున్నారన్నది స్పష్టం అవుతున్నది. ఎవరెన్ని అపత్య ప్రచారాలు చేసినా ప్రజలు నమ్మరు అనేందుకు ఇదొక ఉదాహరణ. బిజెపి



ఉగ్రవాదాన్ని అస్త్రంగా మలచుకోవాలని ముఖ్యంగా ముంబై ఉగ్రవాదుల దాడిని తనకు అనుకూలంగా మార్చుకోవాలని చూసినా ప్రజలు తిప్పికొట్టారు. ఢిల్లీ, రాజస్థాన్, మిజోరాంలో ఎన్నికల ఫలితాలే ఇందుకు నిదర్శనం.

ఎల్లసిరి గోపాలరెడ్డి,
దిసిసి అధ్యక్షుడు.

పోరుబాటలో అంగన్‌వాడీ వర్కర్లు!

రాష్ట్రప్రభుత్వం అంగన్‌వాడి వర్కర్లను రోడ్డున పడేసేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టింది. ఒక ప్రక్క గ్రామీణ ప్రాంతాలలో అంగన్‌వాడి వర్కర్ల చేత అన్నిరకాల సర్వేలు చేయించుకుంటూనే మరోప్రక్క ప్రభుత్వ ఉద్యోగులకు లేని నిబంధనలను విధిస్తుంది. ఇప్పటి వరకు రేషన్‌కార్డుల సర్వే, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించడం, గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ చేయడంతోపాటు కుటుంబ విద్య విషయక సర్వే, ప్రభుత్వ కార్యక్రమాల ప్రచారం కోసం అంగన్‌వాడి వర్కర్లను ప్రభత్వం వినియోగించుకుంటున్నది.

ఇటీవల రాష్ట్రప్రభుత్వం అంగన్‌వాడి వర్కర్లు గ్రామ పంచాయితీల ఆధ్వర్యంలో వనిచేసే విధంగా జిఓ ఎంఎస్ నెంబర్ 42ను జారీ చేయడం జరిగింది. ఈ జిఓలో సూచించిన నిబంధనల ప్రకారం వరుసగా 5 రోజులు, 3పర్యాయాలు విధులకు గైర్హాజరైతే 10 రోజుల నోటీసుతో సంబంధిత ప్రాజెక్టు అధికారిణి (సిడిపిఓ), అంగన్‌వాడి వర్కర్ గైర్హాజరైనారని గ్రామపంచాయితీకి కూడా ఎవరైనా ఫిర్యాదు చేయవచ్చునని జిఓలో పేర్కొంది. ఒక్కసారి గ్రామ పంచాయితీలకు అవకాశం ఇచ్చాక రాజకీయజోక్యం చోటు చేసుకొని కక్షసాధింపులు, వేధింపులు పెరుగుతాయన్నది అంగన్‌వాడి వర్కర్ల ఆందోళన.

ఇప్పటికే చాలీచాలని గౌరవ వేతనంతో పనిచేస్తుంటే తాజాగా



గ్రామ పంచాయితీల పర్యవేక్షణలో విధులు నిర్వహించాలని ప్రభుత్వం జిఓను విడుదల చేయడంపై అంగన్‌వాడి వర్కర్లు ఇటీవల జిల్లా కలెక్టర్, మండల తహశీల్దార్ కార్యాలయాల ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి జిఓను వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వానికి వినతి పత్రాలు కూడా పంపారు. ప్రస్తుతం సిడిపిఓ, సూపర్‌వైజర్లు అంగన్‌వాడి వర్కర్ల చేత రకరకాల పనులు చేయించుకొంటున్నారు.

ప్రతి నెల ప్రాజెక్టు సమావేశం, సెక్టార్ సమావేశాలు అధికారికంగా నిర్వహిస్తుంటారు. ఈ సమావేశాలలోనే విధులు ఎలా నిర్వహించాలి? రిజిష్టర్లు ఎలా రాయాలి అన్న దానిపై సిడిపిఓ, సూపర్‌వైజర్లు తగిన సూచనలు, సలహాలు ఇవ్వాల్సి వుంటుంది. సమావేశాలలో అంగన్‌వాడి వర్కర్లు ఇచ్చిన రిపోర్టులను సూపర్‌వైజర్లు సంబంధిత రికార్డులలో నమోదు చేసుకోవాలి. అలా కాకుండా సెక్టార్ పరిధిలో అనధికారికంగా సమావేశం ఏర్పాటు చేసి సూపర్‌వైజర్లు చేయాల్సిన పనిని అంగన్‌వాడి వర్కర్ల చేత చేయించుకొంటున్నారు. ఇటువంటి సమావేశాల కారణంగా మరింత ఆర్థికభారం భరించక తప్పడం లేదని వాపోతున్నారు అంగన్‌వాడి వర్కర్లు. ఈ క్రమంలో ప్రభుత్వ ఉత్తర్వులు, విధి నిర్వహణలో ఎదుర్కొంటున్న సమస్యలపై పలువురు అంగన్‌వాడి వర్కర్లు వెల్లడించిన అభిప్రాయాలను దిగువనిస్తున్నాం.

జి.ఓ.42ను రద్దుచేయాలి!



అంగన్‌వాడి వర్కర్లపై గ్రామ పంచాయితీలకు పెత్తనం కట్టబెడుతూ ప్రభుత్వం విడుదల చేసిన జిఓ 42ను వెంటనే రద్దు చేయాలి. ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే ప్రభుత్వ ఉద్యోగుల కిచ్చే విధంగా అన్ని సౌకర్యాలు కల్పించి సర్వీసు రూల్సును వర్తింప చేసే విధంగా చర్యలు చేపట్టాలి. అలాగే ఐసిడిఎస్‌తో సంబంధం లేని కార్యక్రమాలను మాకు అప్పగించకుండా ఉత్తర్వులు ఇవ్వాలి.

హైమావతి

మాపై కక్ష సాధింపా?



అంగన్‌వాడి కేంద్రాలను సక్రమంగా నిర్వహిస్తునే అనేక ప్రభుత్వ కార్యక్రమాలలో భాగస్వాములవుతున్న మాపై ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పూనుకోవడం భావ్యం కాదు. చాలీచాలని గౌరవ వేతనంతో పనిచేస్తున్నా అధికారుల నుంచి సరైన సహకారం అందడం లేదు. అంగన్‌వాడి వర్కర్లు అంటేనే చులకన భావంతో చూస్తున్నారు.

వై.సుజాతమ్మ

వేధింపులు మానాలి



అంగన్‌వాడి వర్కర్లను గ్రామ పంచాయితీలకు అప్పగిస్తే రాజకీయ జోక్యం ఏర్పడి వేధింపులుంటాయి. వార్డు సభ్యుని దగ్గర నుంచి పంచాయితీ కార్యదర్శి వరకు మాపై పెత్తనం చెలాయించడంతోపాటు బెదిరింపులకు పాల్పడే అవకాశం వుంటుంది. అటువంటి వాతావరణంలో విధులు నిర్వహించడం చాలా కష్టంగా వుంటుంది. ప్రభుత్వం ఈ విషయాన్ని పునరాలోచించాలి.

జి.లక్ష్మి

కాంగ్రెస్ బుట్టలో కుల సంఘాలు!

రాష్ట్రంలోని కుల సంఘాలన్నిటిని తమవైపు తిప్పుకోవడానికి కాంగ్రెస్ పెద్దలు పకడ్బందీ రాజకీయ వ్యూహం రచిస్తున్నారు. రాజ్యసభసభ్యుడు, ముఖ్యమంత్రి అంతరంగిక సలహాదారుడు కెవిపి రామచంద్రరావు ఈ వ్యూహం రచనలో తలమునకలుగా వున్నారు. రాష్ట్రంలో కొన్ని కుల సంఘాలకు రాజకీయ ప్రాబల్యం వుంది. ఆయా కులాల వారిని ఎంతో కొంత ప్రభావితం చేయగలిగిన శక్తి వుంది. ముక్కోణపు పోటీ వాతావరణంలో ఒక్కొక్క ఓటుకు ఎంతో విలువ వుంటుందన్నది నిజం. చాలా నియోజక వర్గాలలో గెలుపు ఓటముల మధ్య తేడా ఒకటి రెండు వందల స్థాయిలో వుంటుందన్నది అంచనా. ఈ నేపథ్యంలో ఒక్క ఓటు కూడా వదిలి పెట్టకుండా రాబట్టుకోవడానికి ప్రయత్నం చేయడం ఈ వ్యూహలక్ష్యం.

మాదిగ దండోరా నేత మందకృష్ణ, మాల మహానాడు నిర్వాహకుడు జూపూడి ప్రభాకర్‌రావు, బిసి సంఘాల పెద్ద కృష్ణయ్యలను వశపర్చుకొన్న కెవిపి; కమ్మ, కాపు కుల పెద్దల సహకారానికి ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

ఇప్పటికే మాదిగ దండోరా నేత మందకృష్ణ మాదిగ, మాల మహానాడు నిర్వాహకుడు జూపూడి ప్రభాకరరావు, బిసి సంఘాల పెద్ద కృష్ణయ్యలను కెవిపి వశపరచుకొన్నట్లు వినికిడి. వారు ముగ్గురూ కాంగ్రెస్‌కు అనుకూలంగా మాట్లాడుతున్నారు. వీరితోపాటుగా కమ్మ సంఘాలు కాపునాడులను కూడా తన వశం చేసుకోవాలన్నది కెవిపి ప్రయత్నం. విజయవాడ ఎమ్మీ లగడపాటి రాజగోపాల్, ఎన్‌టిఆర్ కుమార్తె పురంధరేశ్వరిల సహకారంతో కమ్మ కులపెద్దలను కలసి, సహకారం అభ్యర్థిస్తున్నారు. వ్యాపారపరంగా, పారిశ్రామికంగా వారికున్న అవసరాలు ఏవో అడిగి, క్షణాలలో ఉత్తర్వులు ఇప్పిస్తున్నాడు. రేపటి ఎన్నికలలో కమ్మ కులం మొత్తం తెలుగుదేశం వైపు వెళ్తుందన్న ప్రచారం ఒకటి వుంది. దాన్ని సాధ్యమైనంత ఎక్కువగా విచ్ఛిన్నం చేయడానికి కమ్మ కులపెద్దల సహకారం కోరుతున్నాడు కె.వి.పి.

కాపునాడు విషయంలో అదే ఎత్తుగడ పాటిస్తున్నారు. చిరంజీవి ప్రభావం వల్ల కాపు కులం ఓటర్లు మొత్తం ప్రజారాజ్యం వైపు వలస పోతున్నారన్నది అంచనా. గత ఎన్నికలలో కోస్తాజిల్లాలో కాంగ్రెస్ గెలుపుకు కాపుకులం ఓట్లు చాలా వుపకరించాయి. శ్రీకాకుళం నుంచి, చిత్తూరు వరకు కాపు కులం సమస్తం కాంగ్రెస్ పక్క మొగ్గుచూపింది. జనాభాలో 10 నుంచి 15 స్థానం వరకు వున్న ఇంత పెద్ద కులం టోకున కాంగ్రెస్‌ను వదలి వెళ్లితే ఫలితాలు చాలా ప్రమాదకరంగా వుంటాయన్న భీతి కాంగ్రెస్‌వాదులలో వుంది. ఆ ప్రమాదాన్ని నివారించడానికి కాపునాడు నేతలను వశపరచుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు. మంత్రి వర్గంలో వున్న కాపుకుల ప్రతినిధులు మండలిబుద్ధ ప్రసాద్, కన్నా లక్ష్మీనారాయణ, బొత్సా సత్యనారాయణ వంటి వారిని ఇందుకోసం రంగంలోకి దింపుతున్నారు. జిల్లాల వారీగా కాపుకుల ప్రముఖులను గుర్తించి, వారితో వ్యక్తిగతంగా చర్చలు జరిపి, వారి అవసరాలు తీర్చి, ప్రజారాజ్యం ప్రాబల్యానికి వీలైనంత మేర గండి కొట్టాలన్న పథకం రచిస్తున్నారు.

93 లిసి కులాల సంఘం నేతగా తనను తాను చిత్రీకరించుకొని, స్వంత పార్టీ పెట్టుకొన్న కాసాని జ్ఞానేశ్వర్‌కు కూడా వల వేసిరాడు కెవిపి. రేపటి ఎన్నికలలో ఆయన మన పార్టీతో కాంగ్రెస్ ఎన్నికల పొత్తు పెట్టుకొంటుందని ప్రతిపాదన చాడట. కాసాని పోటీచేయడానికి అనుకూలంగా ఒక సీటు కేటాయిస్తామని చెప్పారట.

మొత్తం మీద రాజకీయాలలో కుల ప్రభావాన్ని తమకు అనుకూలంగా మలచుకోవడానికి నిర్దిష్టమైన ప్రణాళిక రచించి, అమలు చేస్తున్నారు కాంగ్రెస్ నేతలు. ఇందులో వారెంతవరకు సఫలీకృతులౌతారో వేచి చూడాలి.

శుభాకాంక్షలు



నీతి నిజాయితీ, ప్రతిభతో నిఖార్సైన అధికారిగా పేరుగాంచి తన ప్రతిభా పాటవాలతో దేశంలోనే అత్యున్నతమైన ఇండియన్ పోలీస్ మెడల్ సాధించిన మా మిత్రుడు

శ్రీ కె.వీరారెడ్డి Msc. గారికి

నెల్లూరు రూరల్ డిఎస్పీ

14/12/08వ తేది సన్మానం చేస్తున్న సందర్భంగా నా హృదయ పూర్వక శుభాకాంక్షలు.





శ్రీ కె. వీరారెడ్డిగారు Msc
నెల్లూరు రూరల్ డిఎస్పీ

కొండారెడ్డి దంతివైద్యశాల,
ఉడతరార్గహారం, నెల్లూరు.

డా॥ బి.కొండారెడ్డి

మజ్లిస్‌తో పొత్తు?

40ఏళ్లుగా ఏ పార్టీతో పొత్తు పెట్టుకోని మజ్లిస్‌కు కొత్త బంగారు లోకం చూపి మచ్చిక చేసుకున్నాడు వైఎస్.

అసెంబ్లీ ఎన్నికలలో మజ్లిస్ పార్టీతో పొత్తు పెట్టుకోవాలని ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నిర్ణయించినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది. నలభై ఏళ్ల మజ్లిస్‌పార్టీ చరిత్రలో ఏ ఇతరపార్టీలతో ఎన్నికల పొత్తు పెట్టుకొన్న సాదృశ్యం లేదు. ఎప్పటికప్పుడు, ఆనాటి అవసరాలకు అనుగుణంగా ఇతరపార్టీలతో లోపాయికారి అవగాహన తప్ప, పొత్తు పెట్టుకోవడం ఒవైసి కుటుంబానికి అలవాటు లేదు. గత ఎన్నికలలో కూడా రాజశేఖర్‌రెడ్డితో రహస్య ఒప్పందం నడిచింది. ముఖ్యమంత్రికి ఎంతో సన్నిహితుడైన దానం నాగేంద్రకు ఆసిఫ్‌నగర్ స్థానానికి టిక్కెట్ ఇవ్వకపోవడానికి ఆ ఒప్పందమే కారణం. ఈ స్థానంలో బలహీనమైన అభ్యర్థిని నిలబడితే, నిజామాబాద్‌లో డిఎస్‌కు అనుకూలంగా వ్యవహరిస్తామని, పాతబస్తీతో పాటు, రంగారెడ్డి జిల్లాలో తమకు పలుకుబడి వున్నచోట్ల కాంగ్రెస్‌కు సహాయం చేస్తామని హామీ ఇచ్చి, వైఎస్, డిఎస్‌ల నుంది సహకారం అందుకొన్నారు. ఆ తర్వాత టిఆర్ఎస్ సభ్యుల రాజీనామాలతో జరిగిన ఉపఎన్నికలలో కూడా కాంగ్రెస్‌కు పూర్తి మద్దతు ప్రకటించారు. అసదుద్దీన్ ఒవైసీ కరీంనగర్‌లో వారం రోజుల పాటు మకాంపెట్టి మరీ టిఆర్ఎస్‌కు వ్యతిరేకంగా ముస్లింలను సమీకరించడానికి ప్రయత్నించారు.

రేపటి ఎన్నికలకు ఈ లోపాయికారి అవగాహనలు, రహస్య ఒప్పందాలు కాకుండా నేరుగా పొత్తు పెట్టుకోవాలని ప్రతిపాదిస్తున్నాడు ముఖ్యమంత్రి. దానివల్ల హైదరాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలలోని ముస్లిం ఓటర్లను ఆకర్షించవచ్చునన్నది ఆయన అభిప్రాయం. పొత్తుకు సిద్ధపడితే, వారికి పాతబస్తీలో ఒక ఎమ్మీ స్థానం, ఆరు అసెంబ్లీ సీట్లు, సిటీ బయట మరొక రెండు సీట్లు ఇస్తానని ప్రతిపాదించాడట. ఈ పొత్తు వల్ల కేంద్రంలో ఏర్పడబోయే సంకీర్ణ ప్రభుత్వంలో మజ్లిస్‌నేత ఒవైసీకి మంత్రి పదవి ఇప్పిస్తానని కూడా చెప్పాడట. కేంద్రంలో మంత్రి అయ్యే అవకాశం లభిస్తుందన్న ఆశతో ఒవైసి సోదరులు పొత్తు పట్ల ఆసక్తి చూపుతున్నారట.

నిర్మల ఏజెన్సీస్ వారి
SAMSUNG MOBILE SHOPPEE





Samsung మొబైల్స్‌పై
★ Cost to Cost sale
★ Scratch Card ద్వారా ఖచ్చితమైన బహుమతి

నిర్మల బిల్డింగ్స్, ట్రంకురోడ్డు, నెల్లూరు-1 ph: 2333344

నిర్మల మార్కెటింగ్ వారి
NEXT Retail showroom



ప్రముఖ కంపెనీలైన LG, Samsung, Sony, Godrej, Whirlpool, Next, Onida, sansui, Videocon, IFB, Electrolux, Kelvinator, Panasonic. అన్ని ఉత్పాదనలపై
★ Cost to Cost sale
★ 0% Finance Scratch Card ద్వారా ఖచ్చితమైన బహుమతి
★ రూ. 7990/- విలువ గల Refrigerator కొనుగోలుపై DVD ఉచితం
★ Godrej Double Door Refrigerator కొనుగోలుపై Mixer grinder ఉచితం
★ 6.2Kg వాషింగ్ మెషీన్ కొనుగోలుపై వాటర్ హీటర్ ఉచితం

నిర్మల మార్కెటింగ్
ట్రంకురోడ్డు, నెల్లూరు-1. ph: 2333366

మా నూతన షోరూమ్స్ ప్రారంభోత్సవానికి విచ్చేసి తమ అమూల్య హస్తాలతో ప్రారంభించిన రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ ఆనం రామనారాయణరెడ్డి గారికి, శ్రీ ఆనం జయకుమార్‌రెడ్డి గారికి మరియు మిత్రులకు, శ్రేయోభిలాషులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు.... మీ నిర్మల నరసింహారెడ్డి.

Edited, Printed and Published by N. Dolendra Prasad, Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.